ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**

**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, మార్చి 30, 2017,

ఇరవై ఎనిమిదవ  సమావేశం,  సంపుటం–3, నంబరు–3,

హేవళంబి నామ సం.చైత్ర శు.3

**THURSDAY, THE 30TH DAY OF MARCH, 2017,**

**TWENTY EIGHTH SESSION, VOLUME - 3, NO.3**

**9TH, CHAITRA 1939 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

వెలగపూడి,

అమరావతి – 522503.

**LEGISLATURE SECRETARIAT,**

**VELAGAPUDI,**

**AMARAVATHI - 522503.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీమతి పమిడి శమంతకమణి<br>శ్రీ బొడ్డు నాగేశ్వర రావు |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | ః | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## గురువారం, మార్చి 30, 2017.

# అధికార నివేదిక

---

<u>విషయ సూచిక</u>

---

**(1)**సభా కార్యక్రమం – ప్రమాణ స్వీకారము

**(2)**ప్రశ్నోత్తరాలు

**(3)**ప్రభుత్వ బిల్లులు

**(4)**సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

1.యువజనాభివృద్ధి, పర్యాటక, సంస్కృతి (టి) శాఖ 2016, డిసెంబరు 6వ తేదీన జి.ఓ.ఎం.ఎస్. నం.25లో జారీ చేసిన 2016, ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సంస్కృతి, వారసత్వపు బోర్డు కమిటీలు, మండళ్ల (విధులు, అధికారాలు) నియమావళి

2.యువజనాభివృద్ధి, పర్యాటక, సంస్కృతి (టి ) శాఖ 2016, డిసెంబరు 6 వ తేదీన జి.ఓ.ఎం.ఎస్. నం.26లో జారీ చేసిన 2016, ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ (నిర్మాణం, విధులు, అధికారాలు) నియమావళి

3. యువజనాభివృద్ధి, పర్యాటక, సంస్కృతి (టి ) శాఖ 2016, డిసెంబరు 6 వ తేదీన జి.ఓ.ఎం.ఎస్. నం.27లో జారీ చేసిన 2016, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమీషన్ (నిర్మాణం, విధులు, అధికారాలు) నియమావళి

4. యువజనాభివృద్ధి, పర్యాటక, సంస్కృతి (టి) శాఖ 2016, డిసెంబరు 6 వ తేదీన జి.ఓ.ఎం.ఎస్. నం.28లో జారీ చేసిన 2016, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి, వారసత్వపు బోర్డు (పని ప్రణాళిక, ఆదాయ వ్యయ పట్టిక) నియమావళి ప్రతులను 2016, ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సంస్కృతి, వారసత్వపు బోర్డు ఆర్డినెన్స్ (2016 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్స్ నం.6) లోని సెక్షను 42 (4) క్రింద ఆవశ్యకమైన విధంగా ప్రతుల సమర్పణ.

**(5)**కమిటీ నివేదిక సమర్పణ

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

# గురువారం, 30వ తేదీ, మార్చి, 2017

----

**( సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది )**

**( మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు )**

* * *

**1.సభా కార్యక్రమం – ప్రమాణ స్వీకారము**

MR CHAIRMAN: Now, we are suspending the Question Hour and oaths will be taken-up by the newly elected Members. After completion of oath Ceremony, I will adjourn the House for 10 minutes and then Question Hour will be taken-up. మొత్తం 14మంది కొత్త సభ్యుల్లో నారా లోకేష్‌గారు ఇప్పుడే ప్రమాణస్వీకారం చేశారు. బచ్చుల అర్జునుడు, కరణం బలరామకృష్ణమూర్తి, విటపు బాలసుబ్రహ్మణ్యం, దీపక్‌రెడ్డి గుణపాటి, వెన్నపూస గోపాలరెడ్డి, ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్, పివిఎస్. మాధవ్, డొక్కా మాణిక్య వరప్రసాద్, కత్తి నరసింహారెడ్డి, గంగుల ప్రభాకర్ రెడ్డి, మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, శ్రీమతి పోతుల సునీతగార్లు ప్రమాణ స్వీకారం చేయాలి. I will take-up oaths according to alphabetical order and complete the oath ceremony. ప్రమాణ స్వీకారం తరువాత సభకు 10 నిమిషాలు విరామం ఇచ్చిన తదుపరి సభా కార్యక్రమాలను కొనసాగిద్దాము. వర్ణమాల ప్రకారం ముందుగా బచ్చుల అర్జునుడుగారు ప్రమాణ స్వీకారం చేయండి.

| క్రమ సంఖ్య | సభ్యుని పేరు | ప్రమాణం |
|---|---|---|
| 1. | శ్రీ బచ్చుల అర్జునుడు | దైవసాక్షిగా ప్రమాణం చేశారు |
| 2. | శ్రీ గూనపాటి దీపక్ రెడ్డి | దైవసాక్షిగా ప్రమాణం చేశారు |
| 3. | శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ | దైవసాక్షిగా ప్రమాణం చేశారు |
| 4. | శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద్ | దైవసాక్షిగా ప్రమాణం చేశారు |
| 5. | శ్రీ పి.వి.ఎస్. మాధవ్ | దైవసాక్షిగాప్రమాణం చేశారు |
| 6. | శ్రీ కత్తి నరసింహారెడ్డి | దైవసాక్షిగా ప్రమాణం చేశారు |
| 7. | శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి | దైవసాక్షిగా ప్రమాణం చేశారు |
| 8. | శ్రీ గంగుల ప్రభాకర్ రెడ్డి | దైవసాక్షిగా ప్రమాణం చేశారు |
| 9. | శ్రీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి | దైవసాక్షిగా ప్రమాణం చేశారు |
| 10. | శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి | దైవసాక్షిగా ప్రమాణం చేశారు |
| 11. | శ్రీ వెన్నపూస గోపాల్ రెడ్డి | దైవసాక్షిగా ప్రమాణం చేశారు |
| 12. | శ్రీమతి పోతుల సునీత | దైవసాక్షిగా ప్రమాణం చేశారు |

(శాసన పరిషత్తు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రతి గౌరవ సభ్యుడు శాసన మండలి ఇన్‌ఛార్జ్ కార్యదర్శి వద్ద పుస్తకంలో సంతకం చేసి, గౌరవ అధ్యక్షుల వద్దకు వెళ్లి అభివాదం చేయగా, వారు 'The Constitution of India' పుస్తకాన్ని మరియు శాసనపరిషత్ నిబంధనల పుస్తకాన్ని బహూకరించారు.)

(గౌరవ సభ్యుల హర్షధ్వానాలు)

మిస్టర్ ఛైర్మన్ : రాజ్యాంగం, నియమావళి వీటిని తు.చ. తప్పకుండా పాటిస్తామనే ఔదార్యం ఇది. (రాజ్యాంగం, నియమాల పుస్తకాలు ఉన్న కవరును గౌరవ సభ్యులకు అందజేశారు.) గౌరవ సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు మాత్రమే ఇంకా రాలేదు. (ఆర్థిక శాఖా మంత్రిని (సభానాయకులను) ఉద్దేశించి) ప్రభుత్వం తరఫు నుంచి ప్రమాణస్వీకారం చేసిన నూతన సభ్యులకు శుభాకాంక్షలను తెలియజేయండి.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ప్రభుత్వం తరఫున, నా తరఫున కూడా నూతనంగా ఎన్నిక కాబడి శాసనమండలికి ఎం.ఎల్.సి.లుగా మొట్టమొదట అడుగుపెట్టినటువంటి గౌరవ సభ్యులందరికీ, ఆల్‌రెడీ ఉన్నటువంటి గౌరవ సభ్యులందరికీ కూడా అభినందనలు, శుభాకాంక్షలు. అదేవిధంగా స్వాగతించవలసినటువంటి అవసరం ఉంది. ఎందుకంటే, ఇది మన సంప్రదాయం.

అధ్యక్షా, గత రెండు రోజుల క్రితం ఏ విధంగా అయితే, ఔట్‌గోయింగ్ సభ్యులకు మనం సెండాఫ్ చెప్పామో, అదేవిధంగా క్రొత్తగా వచ్చిన సభ్యులకు కూడా మనం అభినందనలు చెప్పవలసిన అవసరం ఉంది. మన హౌస్‌లో ఇది ఒక సంప్రదాయం. ఈరోజున దాదాపు 13 మంది సభ్యుల వరకు ప్రమాణం చేసినట్లు తెలుస్తుంది. వీరందరికీ పేరు పేరునా ప్రభుత్వం తరఫున అభినందిస్తున్నాను. వారు సర్వశ్రీ 'బచ్చుల అర్జునుడు, కరణం బలరామ కృష్ణ మూర్తి, గునపాటి దీపక్ రెడ్డి, వెన్నపూస గోపాల్ రెడ్డి, ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్, నారా లోకేష్, పివిఎన్. మాధవ్, డొక్కా మాణిక్య వరప్రసాద్, కత్తి నరసింహా రెడ్డి, గంగుల ప్రభాకర్ రెడ్డి, మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, శ్రీమతి పోతుల సునీత' – వీరందరూ మనందరి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. వారందరికీ ప్రభుత్వం తరఫున మరొక్కసారి తమ ద్వారా అభినందనలు, శుభాకాంక్షలు కూడా తెలియపరుస్తున్నాను. ప్రమాణ స్వీకారం చేసిన తరువాత సాధారంగా రొటీన్‌గా ఇస్తారు కానీ, మీరు చాలా పర్టిక్యులర్‌గా, ఈ సభా సంప్రదాయాల మేరకు ఒక రాజ్యాంగం పుస్తకము, అలాగే, మన కౌన్సిలు రూల్సు పుస్తకమును నూతన సభ్యులకు ఇచ్చారు. ఇప్పుడు వచ్చిన సభ్యులలో కొంతమంది క్రొత్త సభ్యులు, మరికొంతమంది పాత సభ్యులు కూడా ఉన్నారు, మరికొంతమంది లోయర్ హౌస్‌లో ఉండి, ఇక్కడకు వచ్చినటువంటి వారు కూడా ఉన్నారు. ఏదిఏమైనప్పటికీ మన సభ సంప్రదాయాలు, రూల్సు, రెగ్యులేషన్స్‌ను పాటించవలసిన అవసరం ఉంది. ఈ సభ సాంప్రదాయాలు, రూల్సు మరియు రెగ్యులేషన్స్, రాజ్యాంగాన్ని పాటించుకుంటూనే, ప్రజల సమస్యలను ప్రతిబింబించే విధంగా మన ప్రవర్తన కూడా సభలో ఉండవలసినటువంటి అవసరం ఉంది. ఈ ప్రజాస్వామ్యంలో అనేకమైన సమస్యలు వస్తూ ఉంటాయి. ఈ వ్యవస్థలో ఈ హౌస్‌కి ప్రభుత్వం ఎంతైతే అకౌంటబులిటీతో ఉంటుందో, దానికి మేమందరం కూడా కలెక్టివ్‌గా రెస్పాన్సిబుల్‌గా ఉంటాము. అదేవిధంగా మనమందరం అల్టిమేట్‌గా ఈ డెమొక్రసీలో ప్రజలకు రెస్పాన్సిబుల్ కాబట్టి మనం, మన బిహేవియర్ కూడా చాలా ఇంపార్టెంటు.

అధ్యక్షా, ఎప్పుడూ కూడా ఈ అప్పర్‌హౌస్ చాలా ప్రశాంతంగా నడుస్తుంది. ప్రశాంతంగా నడవడమే కాకుండా, ఎక్కువగా సబ్జక్టుల మీద సభ్యులు కాన్‌సన్‌ట్రేట్ చేస్తారు. ఇక్కడ రూల్సు, రెగ్యులేషన్స్ గురించి

చెప్పుకోవాలంటే, కొన్ని సెన్సిటివ్ ఇష్యూస్ కూడా ఉన్నాయి. ఇందులో 1, 2 సెన్సిటివ్ ఇష్యూలను తమ ద్వారా గౌరవ సభ్యులకు చెప్పవలసి ఉంది. మిగిలిన వాటికి సంబంధించి మీరు బుక్స్ ఇచ్చారు కాబట్టి, చదువుకుని, వాటిని పరిశీలించినట్లయితే, సభా సంప్రదాయాలు కూడా సభ్యులకు అర్థమవుతాయి. నేను గతంలో దాదాపుగా ఆరుసార్లు కౌన్సిల్‌లో ఉన్నాను. ఆ తరువాత స్పీకర్‌గాను, మంత్రిగా కూడా ఉన్నాను. ఈ సభలోని అంశాలు ఎంత సెన్సిటివ్‌గా ఉంటాయంటే, అంత సెన్సిటివ్‌గా గౌరవ సభ్యులు వాటిని ఫాలో అవ్వవలసిన అవసరం కూడా ఉంది. ఎందుచేతనంటే, మనం ఈ సభలో చూసినట్లయితే, నేను కొంతమంది సభ్యులను పరిశీలించాను. వారు ఈ హౌస్‌లోనే మంచినీళ్ళు త్రాగుతారు. అంటే, ఇది చాలా చిన్న సింపుల్ ఇష్యూ అయినప్పటికీ కూడా ఆ సెన్సిటివిటీ యొక్క ట్రెడిషన్‌ను గౌరవ సభ్యులందరూ గమనించాలి. సభలో ఒక్క మాట్లాడే సభ్యుడు తప్ప మిగిలిన వారు నీళ్ళు త్రాగకూడదనేది మనకు ఒక సిద్ధాంతం ఉంది. నేను గత సమావేశాలలోనే, అంటే పాత సభలోనే చెప్పాను. అలా చెప్పినప్పటికీ కూడా చాలామంది మారలేదు. అందుచేత గౌరవ సభ్యులు ఈ అంశాన్ని కూడా చాలా సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, మనం నడిచేటప్పుడు, మనం కూర్చునేటప్పుడు కూడా సభలో, సభలో కూర్చున్నప్పుడు కూడా దారిలో కాలు పెట్టకూడదు. ఎందుచేతనంటే, ఇది ఇన్‌డీసెంట్‌గా ఉంటుంది. సాధారణంగా మనం దీనిని చాలా తేలికగా తీసేసుకుంటున్నాము. కానీ, హౌస్ ఆఫ్ కామన్స్‌లో ఉండే సిద్ధాంతాలు కానీ, మొదలైనవన్నీ చూస్తే తెలుస్తాయి. పూర్వం రోజుల్లో అన్నీ పాటించేవారు. కానీ, రాను రాను అన్నీ డైల్యూట్ అవుతూ వస్తున్నాయి. అప్పర్ హౌస్ అయితే బెటర్. కొంతవరకు డైల్యూట్ చేయకుండా మనం పాటిస్తున్నాము. లోయర్ హౌస్‌లో అయితే మొత్తం అన్నీ డైల్యూట్ అయిపోయాయి. అది వేరే విషయం. ఎందుకంటే, మన హౌస్‌లో ఇటువంటి సెన్సిటివ్ ఇష్యూలు చాలా ఉన్నాయి. వీటిని కూడా గౌరవ సభ్యులందరూ పాటించుకోవలసిన అవసరం ఉంటుంది. అదేవిధంగా గౌరవ స్పీకర్ గారి పరిస్థితులు వేరే ఉంటాయి. ఇక్కడ ఛైర్మన్‌గారు – మీరంటే బాగా అనుభవం ఉన్నటువంటి అధ్యక్షులు కాబట్టి, సభ్యులను బాగానే కంట్రోల్ చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : గౌరవ సభ్యుల అందరి ప్రేమ, సహకారాలతోనే చేస్తున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, అంటే మీ ఆశీర్వచనాలు అందరిమీదా ఉండాలి. మా ప్రేమ ఎప్పుడూ మీ దగ్గరే ఉంటుంది. కానీ, మీ ఆశీర్వచనాలు అందరికీ ఉండాలి. అంటే, ఇక్కడ మనం సమయం కూడా పాటించాలి. ఇష్యూలను కూడా చర్చించాలి. ఈ ఇష్యూలను చర్చించేటప్పుడు ప్రభుత్వాన్ని ఏవిధంగానైనా నిలదీయవచ్చు. కేవలం అల్లరి చేసే నిలదీయక్కరలేదు. ప్రశ్నల వర్షం కురిపించి కూడా ప్రభుత్వాన్ని నిలదీయడానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వం తరఫున మేము కూడా ధీటుగా సమాధానం చెప్పాలి, మేము కూడా ప్రిపేరై రావాలి.

ఉ.10.40

అధ్యక్షా, లైవ్‌లీ డిస్కషన్ జరగాలి. మా సమస్యలను గురించి సభలో చర్చిస్తున్నారనే భావన ప్రజలలో కలగాలి. ఆ విధంగా మనం ప్రవర్తించవలసిన అవసరం ఉంది. అందుకే రెండు, మూడు ఉదాహరణలు మరియు సున్నితమైన సమస్యలను కూడా చెప్పడం జరిగింది. మన ఆదర్శం అంతా కూడా హౌస్ ఆఫ్ కామన్స్. అక్కడి ప్రొసీజర్‌నే ఫాలో అవుతున్నాము. నేను చాలా మీటింగులు అటెండ్ అయ్యాను. అందుచేత వీటన్నింటిని కూడా మనం పాటించుకోవాలి. ప్రతి సంవత్సరం మార్చి 31 అసెట్స్ అండ్ లయబులిటీల సిస్టమ్‌లో మేము కొన్నింటిని రూల్స్‌గా పెట్టుకున్నాము. నేను స్పీకర్‌గా ఉన్నప్పుడు పెట్టినటువంటి సిస్టమ్ ఇది. ప్రతి ఒక్కరు కూడా అసెట్స్ అండ్ లయబులిటీలు ఇవ్వాలని అనుకొంటున్నాము. సొంతంగా కాదు. ఆ రోజు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో

మాట్లాడి ఇంటర్నేషనల్ లెవల్‌లో ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కామన్‌వెల్త్ కాన్ఫరెన్స్ జరిగినప్పుడు అక్కడ రిజల్యూషన్ చేశాము. కాబట్టి ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ అసెట్స్ అండ్ లయబులిటీలు ఇవ్వడం అనేది చేశాము.

అధ్యక్షా, అదేవిధంగా లోక్‌సభలో, రాజ్యసభలో కూడా చేశారు. చాలా అసెంబ్లీలు కూడా చేశాయి. నేను అబ్జర్వ్ చేసింది, ఐదు సంవత్సరాలు అందరూ కూడా ఇచ్చారు. కానీ తరువాత మాత్రం ఎందుకో అది డైల్యూట్ అయింది. చాలా వరకు ఇవ్వడం లేదు. ఇది ట్రాకింగ్ చేయడానికి ఉపయోగపడేటువంటిది. అందుచేత గౌరవ సభ్యులు గాని, ఇక్కడ ఉన్నటువంటి సభ్యులు గాని ఇక్కడ కౌన్సిల్‌కి ఇవ్వాలి. అక్కడ ఉన్నటువంటి సభ్యులు అక్కడి స్పీకర్ గారికి ఇవ్వాలి. ఇది ఒక సంప్రదాయంగా ఉండేటువంటి దానిని ప్రాపర్‌గా ఇంప్లిమెంట్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఇదంతా కూడా మనది కాదు ఇంటర్నేషనల్ బెంచ్‌మార్క్. తరువాత ఎథిక్స్ కమిటి కూడా పెట్టాము. ఎథికల్ వాల్యూస్ పడిపోతున్నాయని వాటిని కాపాడుకోవడానికి చేశాము.

మిస్టర్ ఛైర్మన్ : అది మీ కాలంలో 1996వ సంవత్సరంలో వచ్చింది.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, రూల్స్ కూడా అమెండ్ చేశాము. మొట్టమొదటగా హౌజ్ ఆఫ్ కామన్స్‌లో, తరువాత యు.ఎస్.ఏ.లో చేశారు. ఆ తరువాత మనం కూడా చేయడం జరిగింది. అందుచేత మనం పాటించుకోవాలి. మేజర్ ప్రజాస్వామ్యంలో చట్టసభల ప్రాధాన్యత ప్రజల సమస్యల్ని పీస్‌ఫుల్‌గా డిస్కస్ చేసి పరిష్కార మార్గం కనుగొనేటట్లు ప్రభుత్వం పరిష్కరించటానికి ప్రతిపక్షం కూడా తగు సలహా ఇస్తే పరిష్కరించడం జరుగుతుంది. బయట ఉండే సమస్యల పరిష్కారానికి హౌజ్ ఉపయోగపడాలనేది ప్రధానాంశం. అందుచేత కొత్త మెంబర్స్ కాంట్రిబ్యూట్ చేయవలసినదిగా కోరుతూ మరొకసారి కొత్త సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ రాము సూర్యారావు(ఉపాధ్యాయ నియోజక వర్గం – తూర్పు, పశ్చిమ గోదావరి) : అధ్యక్షా, 14 మంది కొత్త సభ్యులందరికీ నేను తమరిద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సభ తరఫున సభా నాయకుడు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి తరఫున నేను రెండు మాటలు తెలుపుతాను. తరువాత మనం 15 నిమిషాలపాటు సభను వాయిదా వేసుకొని మరల సభను కొనసాగిద్దాము. గౌరవ సభ్యులందరి తరఫున, మండలి తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. మన తెలుగు జాతి ప్రగతి రథం. దిశానిర్దేశం చేసే మన చట్ట సభలలో గౌరవ సభ్యుల ఆదర్శవంతమైన ఆలోచనలు, అర్థవంతమైన చర్చలు ఆచరణయోగ్యమైన సూచనలు, సలహాలతో సభా కార్యక్రమంలో పాల్గొంటారని మరీ మరీ కోరుతున్నాను, ఆకాంక్షిస్తున్నాను.

ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకమైన చర్చ జరిపి పరిష్కారం అన్వేషించండి. ఆ దిశలో గౌరసభ్యులు సభకు, నాకు సహకరిస్తారని మరొకసారి ఆశిస్తున్నాను. భావితరాల ప్రజాప్రతినిధులకు అవి మార్గదర్శకంగా కొలమానంగా నిలవాలని, వచ్చేవారికి స్టాండర్డ్‌గా ఉండాలని మరీ మరీ సూచిస్తున్నాను, అర్థిస్తున్నాను. గౌరవ సభ్యులు చేసే చర్చలు, ప్రసంగాలు బాధ్యతాయుతంగా చేసే సూచనలు, సలహాలు శాసనమండలిలో చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోవాలని కోరుకుంటున్నాను. గౌరవసభ్యులు సభా వ్యవహారాలలో చురుకుగా పాల్గొని ప్రజా ప్రయోజనాల కోసం పాటుపడతారని, చట్ట సభల పట్ల ప్రజలకు అపారమైన విశ్వాసాన్ని, గౌరవాన్ని పెంచుటకు కృషిచేస్తారని మరొకసారి కోరుతున్నాను. మన ప్రవర్తన వల్ల కాని, ప్రసంగం వల్ల కాని సభ హుందాతనం పెరగాలి. దానికి మీరందరు సహకరిస్తారని మరొకసారి తెలుపుతున్నాను. కోడ్ ఆఫ్ కాండక్ట్ రూల్స్ గురించి సబ్జెక్టులో సెపరేట్‌గా చాప్టర్ ఇచ్చాము. చాప్టర్ 4లో ఆ నియమావళి ఉంది. మనం ప్రజా ప్రయోజనాల కోసమే మాట్లాడాలి. ప్రజా ప్రయోజనాల కోసమే మన చర్య ఉండాలి. అంతే గానీ

స్వప్రయోజనాల కోసం ఉండడం మంచిది కాదని నేను సూచిస్తున్నాను. అదే విధంగా, స్వప్రయోజనాల కోసం యంత్రాంగంపైన విపరీతమైన ఒత్తిడి తీసుకురాకూడదని మరొకసారి వేడుకుంటున్నాను. కొత్త సభ్యులందరికీ శుభం కలగాలని మరొకసారి కోరుకుంటూ సభను 15 నిమిషాల పాటు వాయిదా వేస్తున్నాను. Now, we will go for Tea-Break. After Tea-Break, we will take-up Question Hour. House is adjourned for Tea-Break for 15 minutes.

(Then, the House was adjourned at 10.45 a.m. for Tea-Break for 15 minutes.)

* * *

ఉ.11.10

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 11-18 A.M.**

**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN: Now, I will take-up Question Hour.

## 2. ప్రశ్నోత్తరాలు

### రహదారుల ప్రక్కన మొక్కల పెంపకపు నిర్వహణ

ప్రశ్న నెం.9552(38)

శ్రీ ద్వారపు రెడ్డి జగదీశ్వర రావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఎంజిఎన్ఆర్ఇజిఎస్ క్రింద విజయనగరం జిల్లాలో రోడ్లకు ఇరువైపులా చెట్ల పెంపకాన్ని చేపట్టడం జరిగిందా?

ఆ) శాఖల మధ్య సమన్వయం లేని కారణంగా సరిగా నిర్వహించలేకపోతున్నారనే విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, వాటిని సక్రమంగా నిర్వహించడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు ఎన్ఆర్ఇజిఎస్ శాఖ మంత్రివర్యులు (శ్రీ అయ్యన్నపాత్రుడు):

అ) అవునండీ.

ఆ) లేదండి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు( స్థానిక సంస్థలు – విజయనగరం): అధ్యక్షా, ఈ రోజు avenue plantation అనే ఇష్యు చిన్నదైనా కూడా దీని impact ప్రపంచం మొత్తం మీద ఉన్నది. గ్లోబల్ వార్మింగ్ ఒక వైపు నుండి, ఎల్‌నినో ఎఫెక్టు మరొక వైపు నుండి ఉంది. ఈరోజు మన రాష్ట్రంలో కూడా 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయినటువంటి పరిస్థితి. U.N. Charterలో గాని, Forest Preservation Act 1980 of Indiaలో గాని చూస్తే 33% ఖచ్చితంగా అటవీ ప్రాంతం ఉండాలని ఉంది. కానీ, మన రాష్ట్రంలో

23%, విజయనగరం జిల్లాలో చూసుకుంటే 18.77% మాత్రమే ఉంది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా ఈ avenue ప్లాంటేషన్‌ను తీసుకొచ్చి యుద్ధ ప్రాతిపదికన అటవీ ప్రాంతాన్ని ఏర్పాటుచేయాలని చూస్తున్నారు. అయితే ఈ రోజు జిల్లాలో మొక్కలు వేసేటప్పుడు తీసుకునే శ్రద్ధ గాని survival పైన చూపడం లేదు. అందుచేత survival రేటు చాలా తక్కువగా ఉంది. ఆ survival రేటును పెంచి అటవీ ప్రాంతాన్ని పెంచాలని తమరి ద్వారా గౌరవ మంత్రి వర్యులను కోరుతున్నాను.

శ్రీ సోము వీర్రాజు(శాసనసభ నియోజక వర్గం): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ద్వారపురెడ్డి జగదీశ్వరరావుగారు చాలా మంచి అంశాన్ని ప్రస్తావించారు. మన గౌరవ ముఖ్యమంత్రిగారు నీరు – చెట్టు కార్యక్రమాన్ని ప్రారంభించి, 50 లక్షల చెట్లను పెంచాలంటున్నారు. చాలా మంచి విషయం. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సోషల్‌వెల్ఫేర్ డిపార్టుమెంటు, ఫారెస్టు డిపార్టుమెంటు అన్ని డిపార్టుమెంటులు స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుండి పెంచిన చెట్లు ఉన్నట్లయితే మన ఆంధ్రరాష్ట్రమే గాక భారత దేశం అడవి అయిపోయేది. కానీ, ఇది జరగడం లేదు. దీనికి పరిష్కారం ఏమిటి? మనం ప్రశ్న వేస్తున్నాము. కానీ, ప్రభుత్వం మొక్కల్ని మన డిపార్టుమెంటు ద్వారా కాకుండా, మొక్కల్ని పెంచిన తరువాత డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని, మొక్క బ్రతికిన తరువాత మూడు నెలలకో, నాలుగు నెలలకో, ఐదు నెలలకో, 6 నెలలకో కొంత ఇచ్చేటట్లు ఉండాలి. మన డిపార్టుమెంటు వారు ఉన్నారు. లక్షల మొక్కల్ని పెంచుతున్నారు. వాటిని పంచాయతీ బోర్డు కార్యాలయంలో పడేస్తున్నారు. మా రాజకీయ నాయకులు కూడా మొక్క దగ్గర ఫోటో తీయించుకుని పేపర్లలో వేయిస్తున్నాము. కానీ, మొక్కలు ఎక్కడా పెరగడం లేదు. గౌరవసభ్యులు అడిగింది కూడా అదే ప్రశ్న. దీనికి రెమిడీ లేదా? ఆలోచించలేమా? ఈ మొక్కల్ని పెంచి అప్పగించే విధంగా టెండరు పిలిచి బ్రతికిన తరువాత డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని అమలుచేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం(ఉపాధ్యాయ నియోజక వర్గం – ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు): అధ్యక్షా, అసలు ఈ మొక్కల పెంపకం గురించి మాట్లాడాలంటే ఏ మంత్రిగారితో మాట్లాడాలి. అటవీ శాఖా మంత్రిగారితోనా, ఆర్ అండ్ బి శాఖ మంత్రిగారితోనా లేక కేంద్ర రోడ్లకు సంబంధించిన వారితోనా? ఇంకా ఎవరితోనైనా మాట్లాడాలా? లేక పంచాయతీ రాజ్ శాఖా మంత్రితో మాట్లాడాలా? దీనికి ఒక సమన్వయంగాని ఒక పద్ధతి గాని ఏమీ లేదు. అందుకు కనీసం పంచాయతీ రాజ్ శాఖామంత్రిగారిని, పంచాయతి రోడ్ల ప్రక్కనైనా పెంచుతామని ఒక హామీ ఇవ్వమని చెప్పండి. ఈ రెండు సంవత్సరాలలో ఇన్ని చెట్లు పెంచి చూపిస్తామని చెప్పమనండి. మీరు ఆదర్శంగా ఉండండి. మీరు స్థానిక సంస్థలకు సంబంధించిన వారు. మీరు కనుక పెంచలేమంటే మిగతా వారిని పెంచమని అడగడానికి అవకాశం ఉంటుంది. కనీసం ఎవరిని అడగాలో అర్థం కాలేనటువంటి దశలో ఈ మొక్కల పెంపకం ఉంది. అధ్యక్షా, గౌరవ మంత్రిగారు దీనికి సూటిగా సమాధానం చెప్పాలని తమరి ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ రాము సూర్యా రావు గారు : అధ్యక్షా, గోదావరి జిల్లాలలో మూడవ వంతు మొక్కలు వేశారు. అక్కడ కూడా సరైన సమన్వయం లేక మొక్కల పెంపకం సరిగ్గా జరగడం లేదు. గౌరవ సభ్యులు శ్రీ సోము వీర్రాజుగారు , శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంగారు చెప్పినట్లు ఏ శాఖ మొక్కల పెంపకం పై శ్రద్ధ తీసుకుంటుందో వారికి మొక్కలు పెంచమని తెలియజేయవలసిందిగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ. 11.20

శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, మొక్కలు పెంచే కార్యక్రమాల్ని ఫారెస్టు డిపార్టుమెంటు చూస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల మొక్కల్ని వారు పెంచుతుంటారు. ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మొక్కలు పెంచే కార్యక్రమాన్ని ఆ డిపార్టుమెంటు ద్వారా చేపట్టడం జరుగుతోంది. ఇవాళ

విజయనగరం జిల్లా గురించి సభ్యులు ప్రశ్న వేశారు. దాని గురించి మాట్లాడుకుంటే, 2015–2016వ సంవత్సరంలో 616 కి.మీ. మేర రోడ్డుకు ఇరువైపులా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. దానికి రూ.4.94 కోట్లు ఖర్చయ్యింది. అలాగే, 2016–2017వ సంవత్సరంలో 498 కి.మీ. పొడవున రోడ్డుకు ఇరువైపులా మొక్కలు వేయడం జరిగింది. దీనికి కూడా సుమారు రూ.2.8 కోట్లు ఖర్చుపెట్టాము. అయితే, మొక్కలు వేయడమే కాకుండా, ఆ మొక్కలకు మూడేళ్ల వరకు వాటరింగ్, సంరక్షించే బాధ్యతను పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంటు ద్వారా తీసుకున్నాము. అక్కడున్న డ్వాక్రా గ్రూపుల్లోని మహిళల్లో ఒక్కొక్కరికి 400 మొక్కల వరకు డొనేట్ చేసి, మూడేళ్ల వరకు వాటి పెంపకానికి అయ్యే ఖర్చుల్ని మహాత్మాగాంధీ నరేగా పథకం క్రింద ఇవ్వడం జరిగింది. ఈవిధంగా చేయడం ద్వారా మొక్కలు బ్రతికే శాతం ఎక్కువ సంఖ్యలో ఉంది. అందువల్ల, డ్వాక్రా మహిళలకు ఒక్కొక్క మహిళకి 400 చొప్పున మొక్కలిచ్చి, వారి ద్వారా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని టేకప్ చేశాము. ఈవిధంగా మనం చూసుకుంటే, 2016–2017 సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు మాకిచ్చిన టార్గెట్ 700 కి.మీ. అయితే, మేము దీన్ని ఒక బాధ్యతగా తీసుకుని, ఇంట్రస్ట్‌గా తీసుకుని డిపార్టుమెంటు ద్వారా మొక్కలు పెంచాలని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా 700 కి.మీ. టార్గెట్ ఇస్తే, 2016–2017 సంవత్సరంలో 7,161 కి.మీ. పొడవున మొక్కలు పెంచే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఇవాళ చూస్తే, ప్రతి మొక్కకు కూడా జియో ట్యాగింగ్ ఏర్పాటు చేశాము, ఫోటోలు కూడా తీస్తున్నాము.

2015–2016వ సంవత్సరంలో 2,294 కి.మీ. మేర రోడ్డుకి ఇరువైపులా 9 లక్షల మొక్కలు నాటడం జరిగింది. అలాగే, 2016–2017వ సంవత్సరంలో 7,161 కి.మీ. పొడవున మొక్కలు నాటడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అయితే, ఇక్కడ మొక్కలు బ్రతకడానికి గల కారణాలేమిటన్నది మీకందరికీ తెలుసు. అక్కడున్న డ్వాక్రా గ్రూపులకు డివైడ్ చేసి ఇవ్వడం వల్ల, వాచ్ అండ్ వార్డ్ పెట్టడం ద్వారా ఎప్పుడు అవసరమైతే అప్పుడు మొక్కలు తడపడం, గార్డ్ చేయడం, ఈ మూడు సంవత్సరాలు గడిచిన తరువాత కమిటీ పరిశీలించడం వంటివన్నీ చూసుకుంటే మనం టార్గెట్స్‌కి మించి చేస్తున్నాము. అదేవిధంగా గ్రామాల్లో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించడం కోసం ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకున్నాము. ఎవరైతే తమ గ్రామంలో 3,000 కి.మీ. ఎవెన్యూ ప్లాంటేషన్ చేసి బ్రతికిస్తారో, అటువంటి పంచాయతీకి రూ.2 లక్షలు బహుమతిగా ఇవ్వాలని మేము ప్రభుత్వం తరఫున నిర్ణయం తీసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను.

అంతేగాకుండా, గతంలో కూడా మొక్కల పెంపకందార్లను మోటివేట్ చేయడం కోసం గ్రామాల్లో ఎవరైతే వంద శాతం టార్గెట్స్ పూర్తి చేస్తారో, అటువంటి పంచాయతీలకు కూడా రూ.5 లక్షలు బహుమతిగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈవిధంగా గ్రామాల్లో ప్రోత్సహించి మేమిచ్చిన డబ్బుతో మళ్లీ అదే పంచాయతీల్లో కార్యక్రమాలు చేసి ఆ కార్యక్రమాలు అభివృద్ధి చేయడం కోసం మేము ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంలో మీకందరికీ మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్స్ ప్రకారం హయ్యెస్ట్ టార్గెట్స్ మన రాష్ట్ర ప్రభుత్వమే సాధిస్తోంది. తప్పనిసరిగా ఈ పంచాయతీరాజ్ డిపార్టుమెంటు ద్వారా మహాత్మాగాంధీ నరేగా ద్వారా చేస్తున్న కార్యక్రమాల్లో నూటికి నూరు శాతం మొక్కలు బాగా బ్రతికే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ టి.డి.జనార్ధన్(నామినేటెడ్): అధ్యక్షా, గత మూడు సంవత్సరాల నుండి మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం చాలా శ్రద్ధగా చేస్తోంది. అయితే, గౌరవ మంత్రివర్యులు చెప్పిన సమాధానమంతా విన్నాం. పథకం చాలా బాగా ఉంది. కానీ, క్షేత్రస్థాయిలో వాటిని అమలుచేయడంలో ఇంకా కొన్ని loose ends ఉన్నాయి.

కాబట్టి, దయచేసి మంత్రి గారిని కోరేదేమంటే – గ్రామాలవారీగా వివరాలు తెప్పించుకుని సమీక్ష చేయవలసిందిగా కోరుతున్నాము. కొన్ని, కొన్ని సందర్భాల్లో మంత్రిగారు చెప్పిన విధంగా గ్రామాల్లో పనులు జరగడం లేదు. ఒకసారి కమీషనర్ గారే స్వయంగా చూశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జలసిరి కార్యక్రమం ఉంది. గ్రామాల్లో వేసుకునే బోర్లలో నీళ్లు పడితేనే మేము డబ్బులిస్తామనే ప్రచారం బాగా జరిగింది. నిజంగా ఇది రైతుల పాలిట వరం. దీన్ని బాగా ముందుకు తీసుకుపోతే సన్నకారు, చిన్నకారు రైతులకు బాగా ఉపయోగం కలుగుతుంది. అలాగే, గ్రామ గ్రామానికి మొక్కల పెంపకాన్ని విస్తృతం చెయ్యాలని మంత్రివర్యులు చెప్పారు. గుంట తవ్విన దగ్గర నుండి మొక్కలు వేయడానికి, నీళ్లు పొయ్యడానికి, మొక్కల్ని పెంచడానికి, మందు కొట్టడానికి, ఎరువులు వేయడానికి కూడా అవకాశం ఉంది. ఈవిధంగా పూర్తిగా కార్యక్రమాలను అమలుచేసి చూడవలసిందిగా మరోసారి వారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః ఇవన్నీ జడ్పీ మీటింగ్‌లో బాగా ఫైనలైజ్ చేయవచ్చు. అక్కడ డిస్కషన్స్ చేయరు. ZP meeting is a right place to discuss all these issues.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఇవాళ గొయ్యి తవ్వింది మొదలు మొక్కలు వేసిన దగ్గర నుండి ఎంత ఖర్చు అవుతుందో, అంత మొత్తంలో నరేగా ద్వారా నిధులు ఇస్తున్నాము. సర్పంచులుగానీ, ప్రజానాయకులు గానీ చేయవలసిందేమంటే మీ గ్రామంలో వేసిన మొక్కల్ని రోజుకో గంటన్నా చూస్తే బాగుంటుంది కదా! ఇవాళ ప్రభుత్వం చేసే కార్యక్రమాలు చేస్తోంది. ఆ గ్రామంలో ఉండే సర్పంచులు గానీ, మండల ప్రెసిడెంటులు గానీ, ఎమ్మెల్యేలు గానీ ప్రత్యక్షంగా వచ్చి చర్యలు తీసుకుంటే మొక్కలు బ్రతికే అవకాశాలు ఉంటాయి. ఇవాళ మొక్కలకయ్యే ప్రతిపైసాను కూడా నరేగా ద్వారా ఇస్తున్నాము. ఇందుకు ఒక్కటే ఉదాహరణ. కేంద్ర ప్రభుత్వం మనకు 750 కి.మీ.టార్గెట్ ఇస్తే, మన రాష్ట్రంలో 7,000 కి.మీ. మేర మొక్కల్ని నాటడం పూర్తి చేశాము. జియో ట్యాగింగ్ ద్వారా 80 శాతం సర్వైవల్ రేట్ నమోదైంది. అటువంటి గ్రామాలన్నింటికీ ఇవాళ మేము రూ.2 లక్షలు బహుమానంగా ఇస్తున్నాము. అందువల్ల, మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే – గ్రామాల్లో సర్పంచులు గానీ, ప్రజానాయకులందరూ బాధ్యత తీసుకుని కనీసం గ్రామానికి 1,200 నుండి 1,300 మొక్కలు బ్రతికించగలిగితే, 13,000 గ్రామాల్లో ఎంత గ్రీనరీ వస్తుందో ఒక్కసారి ఆలోచించి, ఈ కార్యక్రమంలో ప్రజా నాయకులందరూ పార్టిసిపేట్ చేయాలని తమ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

ఉ.11.30

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (స్థానిక సంస్థలు – చిత్తూరు) : అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో జిల్లావారీగా, ఒక్కొక్క నియోజకవర్గానికి ఎంతెంత ఇచ్చారో వివరంగా తెలిపారు. అయితే విజయనగరం జిల్లాలో 9 నియోజకవర్గాలకు గాను రూ.1.30 కోట్లు ఇచ్చారు. తూర్పుగోదావరి జిల్లాలో 18 నియోజక వర్గాలుండగా రూ.86011.43లు ఇస్తున్నారు. అయితే, 14 నియోజకవర్గాలున్న చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలు కూడా ఉన్నాయి. కర్నూలుకు కొద్దిగా ఎక్కువ ఇచ్చారు, అనంతపురం, చిత్తూరుకు మాత్రం తక్కువ నిధులు ఇచ్చారు. ఈ విధంగా డిస్‌పారిటీ లేకుండా సమానంగా వచ్చిన నిధులను డిస్ట్రిబ్యూట్ చేయాలి. ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్డు రావాలి, అలాగే గ్రామం లోపల తారు రోడ్డు వేయాలి, మెయిన్ రోడ్డు నుండి గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లను తారు రోడ్లుగా మార్చాలి అంతవరకూ అందరూ డిమాండ్ చేస్తున్నారు. ఈ యొక్క డిస్‌పారిటీలను తొలగించేందుకు మంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు : అధ్యక్షా, నాబార్డు, వరల్డ్ బ్యాంకు, పిఎంజిఎస్‌వైతోబాటు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని కూడా ఇన్‌క్లూడ్ చేసి అప్‌గ్రేడేషన్‌లో భాగంగా బి.టి. రోడ్లను వేస్తున్నాము.

సిఆర్‌ఆర్ మరియు ఆర్‌డిఎ పథకంద్వారా బి.టి. రోడ్లు మరియు సిసి రోడ్లు మంజూరు చేస్తున్నాము. కొన్ని జిల్లాల్లో వేరియేషన్ కనిపిస్తోందని సభ్యులు శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడుగారు చెప్పారు. అయితే, నేను మంత్రినైనప్పటి నుండి కూడా పాటించిందేమంటే, ఎక్కడ ఎక్కువ డ్యామేజి జరిగింది, ఎక్కడ ఎక్కువ అవసరం ఉన్నది అనేది గుర్తించి జిల్లాల వారీగా నిధులను కేటాయిస్తున్నాము. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ప్రతి సంవత్సరం కూడా సాయిల్ సింక్ అవుతుంది. అందువల్ల ఎక్కువ డ్యామేజీలు జరుగుతాయి కాబట్టి, ఆ జిల్లాలకు కొంచెం ఎక్కువగా నిధులను కేటాయించవలసి వస్తుంది. విజయనగరం, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో రాతి నేలలు ఎక్కువగా ఉన్నందున ఖర్చు తక్కువ అవుతుంది. కొద్దిగా వేరియేషన్స్ ఉన్న మాట వాస్తవమే, కాదనడం లేదు. పొలిటికల్ లీడర్లు, ఎమ్ఎల్ఏలు వస్తుంటారు, అవసరాన్ని బట్టి వారు రోడ్ల గురించి అడుగుతుంటారు. దానిని పరిశీలించి అవసరమైన చోట్ల రోడ్లకు అనుమతులు ఇస్తున్నాము.

ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా 13,000 పంచాయతీలలో ఈ రెండు సంవత్సరాల్లో 11,000 కి.మీ. సిసి రోడ్లు వేయడం జరిగింది. ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్లు వేస్తున్నాము. గౌరవ సభ్యులు శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడుగారు మంచి సలహా ఇచ్చారు. ఆ సలహాను పాటించి కొత్త బడ్జెట్‌లో అటువంటి వేరియేషన్లు లేకుండా అవసరమైన ప్రాంతాలకు ఫండ్స్‌ను కేటాయిస్తాము.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : సిమెంట్ రోడ్లు వేసినప్పుడు బిల్స్ పేమెంట్స్ కావడం లేదు. వాటిని పెండింగ్‌లో ఉంచుతున్నారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద టేకప్ చేసినవాటికి బిల్స్‌కు సక్రమంగా పేమెంట్ జరగడం లేదు. పనులు చేసినవారు ఇబ్బందులు పడుతున్నారు. వడ్డీలకు తెచ్చుకుని పనులు చేసి నెలల తరబడి పేమెంట్స్ రాక ఇబ్బందిపడుతున్నారు.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు : ఎంజిఎన్ఆర్ఇజిఎస్ క్రింద ఇచ్చిన పేమెంట్స్ అన్నీ కూడా కేంద్రప్రభుత్వం ద్వారా వస్తాయి. వారు మన ప్రభుత్వానికి రిలీజ్ చేస్తే, మనం పేమెంట్స్ ఇచ్చేవాళ్లం. ఈ మధ్య భారతప్రభుత్వం పేమెంట్స్‌ను ఆన్‌లైన్ చేసింది. నేరుగా పేమెంట్స్ అన్నీ కూడా ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్నాయి. కూలీలు ఎవరైతే ఉన్నారో వారి అకౌంట్లకు నేరుగా పేమెంట్స్ ఇవ్వడం జరుగుతున్నది. కొత్త సిస్టమ్‌లో కొంత డిలే జరిగిన మాట వాస్తవం. దానిని రెక్టిఫై చేసి త్వరలోనే పేమెంట్స్ ఇవ్వడమవుతుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN: Next two Questions i.e. Q.No.9587(79) and Q.No.9402(12) are postponed as Members are not available in the House. Next question, Ummareddy Venkateswarlu garu, please put your question.

## గృహ నిర్మాణ పథకం క్రింద మంజూరైన గృహాలు

ప్రశ్న నెం. 9525 (34)

సర్వశ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, దేవసాని చిన గోవిందరెడ్డి, కోలగట్ల వీరభద్రస్వామి ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ, పారిశుద్ధ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో గృహనిర్మాణ పథకం క్రింద 2014 మార్చి నుండి 2016 డిసెంబరు వరకు మంజూరు చేసిన గృహాల సంఖ్య ఎంత?

ఆ) వరుసగా రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కేటాయించిన గృహాల సంఖ్య ఎంత?

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ, పారిశుద్ధ్య శాఖ మంత్రివర్యులు (శ్రీమతి కిమిడి మృణాళిని):

అ) రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకాల క్రింద 2014 మార్చి నుండి 2016 డిసెంబరు వరకు 4,77,903 గృహాలను మంజూరు చేయడమైనది.

ఆ) 1.రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన గృహాల సంఖ్య : 2,09,170

2.కేంద్ర ప్రభుత్వ సహకారంతో కేటాయించిన గృహాల సంఖ్య : 2,68,733

---------

**మొత్తం** 4,77,903

---------

2016 వరకూ 4,77,903 కేటాయించడమైనది. ఆ తరువాత ఇప్పటివరకూ మరో 18,000 గృహాలను కేటాయించడమైనది. ఈ విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 4,95,788 గృహాలను ఈరోజు వరకూ మంజూరుచేయడమైనది.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (స్థానిక సంస్థలు – గుంటూరు): అధ్యక్షా, శ్రీ నందమూరి తారక రామరావుగారి సమయం నుండి కూడా గృహ వసతి అనేది చాలా ప్రధానమైనటువంటి అంశంగా భావిస్తున్నాము. ఆ తరువాత కూడా ఏ ప్రభుత్వం వచ్చినా హౌసింగ్ ప్రోగ్రామ్ మాత్రం కొనసాగుతున్నది. కానీ, గత మూడు సంవత్సరాలుగా చూస్తే, మాకు కొన్ని సందేహాలున్నాయి. మంత్రిగారు మాట్లాడుతూ, 4,77,903 మరియు 18,000 ఇళ్లు కేటాయించామని చెబుతున్నారు అయితే, కేటాయించిన ఇళ్లల్లో జిల్లాల వారీగా ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయి? ఎన్ని ఇళ్లు పునాదులు వేసుకున్నారు. ఆ వివరాలు తెలియచేయాలని కోరుతున్నాను. మాకైతే గ్రామాలలోకి వెళ్లి చూస్తే ఎక్కడా కూడా ఈ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం జరగడం లేదు. రెండవది, ప్రభుత్వం ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం మత్స్యకారులకు రూ. 1,50,000తో ఇళ్లు కట్టిస్తామని, చేనేత కుటుంబాలకు రూ.1,50,000తో ఇల్లు మరియు వర్క్ షెడ్ కట్టిస్తామని చెప్పారు. ఆ రెండు క్యాటగిరీలకు ఎన్నెన్ని ఇళ్లు కట్టించారు? అవి ఏ మేరకు పూర్తయ్యాయని తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

హుద్ హుద్ తుపాను వచ్చినప్పుడు ప్రళయం సంభవించింది. అప్పుడు రూ.4 లక్షల ఖరీదుగల 9,170 ఇళ్లను కట్టిస్తామని చెప్పారు. పట్టణాల్లో అయితే రూ.4 లక్షలు, గ్రామాలలో అయితే రూ.3.98 లక్షలతో కట్టిస్తామని అన్నారు. మ్యాచింగ్ గ్రాంటుగా బయట నుండి విరాళాలను కూడా ఒక్కో ఇంటికి రెండు లక్షల చొప్పున అందులో జోడిస్తామని అన్నారు. హుద్‌హుద్ తుపాను సమయంలో అసలు బయట నుండి విరాళాలు ఎంత వచ్చాయి? మాకు తెలిసిన సమాచారం ప్రకారం కేంద్రం రూ.350 కోట్లు ఇచ్చింది. కేంద్రం ఇచ్చిన సొమ్మును ఎక్కడెక్కడ ఖర్చు పెట్టారో చెప్పవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.11.40

శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద్: అధ్యక్షా, గతంలో నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు మీరే ఆనాడు కృషిచేసి శాసనపరిషత్తును తీసుకువచ్చారు. మీ కృషి వల్లనే ఈనాడు పెద్దల సభ ఉంది. ఆనాడు గౌరవసభ్యులు శ్రీ రాజుగారు, మీరంతా కలిసి కృషిచేశారు. 1964వ సంవత్సరంలో ప్రముఖ కవి శ్రీ గుర్రం జాషువా గారు ఇదే సభను రిప్రజెంట్ చేశారు. మా ప్రాంత వ్యక్తి, ప్రముఖ కవి, గొప్ప సాహిత్యకారుడు, తెలుగు భాషలో చాలా గొప్ప ప్రావీణ్యం ఉన్న మహానుభావుడు శ్రీ గుర్రం జాషువాగారు మా పల్నాడు నుంచి ఆనాడు కౌన్సిల్‌కు రిప్రజెంట్ చేశారు. మళ్లీ 50 సంవత్సరాల తర్వాత గౌరవ ముఖ్యమంత్రి

శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు నాకీ అవకాశం ఇవ్వడం నిజంగా నేను శ్రీ గుర్రం జాషువాగారి వారసత్వాన్ని, తెలుగు భాషను, తెలుగు సాహిత్యాన్ని, స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావుగారు ఇచ్చిన గౌరవానికి మళ్లీ నాకు ఆ వారసత్వం వచ్చిందేమోనని నేను భావిస్తున్నాను. స్వర్గీయ శ్రీ గుర్రం జాషువాగారు పల్నాడు ప్రాంతం గుంటూరు జిల్లా నుంచి ఏవిధంగా ఈసభకు రిప్రజెంట్ చేశారో ఆ విధంగా నాకీ అవకశాం వచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, మా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్‌గారికి నేను ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, హౌసింగ్‌కు సంబంధించి, పక్కాగృహాల నిర్మాణం చాలాకాలం నుంచి జరుగుతూ ఉన్నదని చెబుతున్నాము. ఈ రాష్ట్రంలో పక్కా గృహనిర్మాణం అనేది మొట్టమొదటగా ప్రారంభించిన వ్యక్తి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావుగారు. ఆయన అధికారంలో ఉన్న సమయంలోనే పేదవారు, హరిజనులు, గిరిజనులు, బడుగు, బలహీనవర్గాలకు పక్కా గృహాలు ఉండాలని మొట్టమొదటిసారిగా ఆ పథకాన్ని రూపొదించడం జరిగింది. పక్కా గృహాలు అప్పటినుంచి నిర్మిస్తున్నప్పటికీ జనాభా పెరుగుతోంది, పేదరికం కూడా పెరుగుతోంది. కాబట్టి పక్కా గృహాల నిర్మాణం కోసం రాష్ట్రప్రభుత్వం కూడా కొన్ని కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంది.

అధ్యక్షా, గృహనిర్మాణ పథకం చాలా ముఖ్యమైన పథకం. ఇళ్లు కట్టించిన వారిని ప్రజలు శాశ్వతంగా గుర్తుంచుకుంటారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ఈరోజు NTR Housing Scheme అనే పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నిధులను ఉపయోగించుకుని రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని గుడిసెలేని గ్రామంగా తయారుచేయవలసిన అవసరముందని, పేదలెవరూ మాకు ఇల్లు లేదని అనకుండా అందరికీ ఇళ్లు నిర్మించడం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. గృహనిర్మాణం కొంచెం నెమ్మదిగా జరుగుతోందని కొంతమంది సభ్యులు చెబుతున్నారు. రాష్ట్రంలోని పేదలకోసం గృహనిర్మాణాన్ని వేగవంతం చేయాలని నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. పేదవారి కోసం గృహాలను నిర్మించిన ఆ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది కాబట్టి గృహనిర్మాణాన్ని వేగవంతం చేసి మన ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు చేపట్టిన అన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని తమరిద్వారా నేను మంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ (స్థానిక సంస్థలు – కృష్ణా): అధ్యక్షా, శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు ఇళ్లను కట్టించి ఇవ్వడానికి వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారీఎత్తున గృహనిర్మాణంలో అవినీతి జరిగింది. కానీ, ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దాదాపు 4 లక్షల ఇళ్ల వివరాలు కనపడడం లేదు. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తలకు అక్రమంగా ఇళ్లను కట్టబెట్టడం జరిగింది. వారు ఆ నిధులను అక్రమంగా స్వాహాచేయడం జరిగిందని పుంఖానుపుంఖాలుగా వార్తలు కూడా వచ్చాయి. దానిపై కూడా ప్రభుత్వం ఒక విచారణను చేపట్టడం జరిగింది. ఆ విచారణ ఎంతవరకు వచ్చింది? ఈ విషయంలో అవినీతికి పాల్పడినవారిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయవలసిందిగా తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కంతేటి సత్యనారాయణ రాజు (నామినేటెడ్): (మైకు లేకుండా) అధ్యక్షా, ఈ సభను తీసుకురావడం కోసం ప్రారంభంలో నేను కృషిచేశాను. చరిత్ర గురించి చెబుతూ ఈ సభ కోసం ఎవరో కృ షిచేశారంటే ఎలా?

శ్రీమతి కిమిడి మృణాళిని: అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నలో అయితే గృహాల సంఖ్య మాత్రమే అడిగారు. దానివల్ల గృహాల సంఖ్యను చెప్పడం జరిగింది. ఆ తర్వాత మూడు సప్లిమెంటరీ ప్రశ్నలను వారు అడగడం జరిగింది. జిల్లాలవారీగా ఇళ్ల వివరాలను వారు అడిగారు. వాటిని తప్పకుండా నేను గౌరవసభ్యులకు పంపిస్తాను. మత్స్యకారులకు ఇళ్ల గురించి గౌరవసభ్యులు అడిగారు. జిల్లాకు 100 గృహాల చొప్పన మత్స్యకారులకు ప్రభుత్వం కేటాయించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు రూ.1.50 లక్షలు ఎటువంటి లోన్ లేకుండా, ఎక్కడా లబ్ధిదారుల నుంచి ఎటువంటి మొత్తాన్ని తీసుకోకుండా పూర్తి ఉచితంగా ఇవ్వడం జరిగింది. మత్స్యకారులకు అదనంగా రూ.37,500/- కేంద్రప్రభుత్వ సహకారం కూడా అందించడం జరిగింది. ఈవిధంగా, మత్స్యకారులకు రూ.1,87,500/- చొప్పున కేటాయించడం జరుగుతోంది. అదేవిధంగా, చేనేత కార్మికుల గురించి కూడా గౌరవసభ్యులు అడిగారు. తప్పకుండా దానిపై కూడా తగిన చర్యలు తీసుకుంటామనే విషయాన్ని ఈ సందర్భంగా నేను వారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, హుదుహుద్ తుపానులో గృహాలు కోల్పోయిన వారికోసం కూడా గౌరవసభ్యులు అడగడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ప్రత్యేకంగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు 9,170 గృహాలను మంజూరుచేయడం జరిగింది. ఆ ప్రాజెక్టు వ్యయం రూ.400 కోట్లు మరియు రూ.80 కోట్లు మౌలిక సదుపాయాల కోసం కలిపి మొత్తం రూ.480 కోట్లు అవుతుంది. ఆ మొత్తంలో రూ.240 కోట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ఇవ్వడం జరిగింది. మిగిలిన రూ.240 కోట్లు డోనర్స్ ఇవ్వడం జరిగింది. తెలుగు సినీపరిశ్రమ 500 ఇళ్లను నిర్మించడం కోసం ముందుకు వచ్చారు. వారు 50 శాతం సహకారాన్ని అందిస్తున్నారు. అదేవిధంగా, కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్ సంస్థ 110 గృహాలను నిర్మించడానికి ముందుకు వచ్చింది. మొత్తం అన్నీ కలిపి 610 గృహాలు. వీటిని 50 శాతం కంట్రిబ్యూషన్‌తో నిర్మించడం జరిగింది. ఈ 610 గృహాలు కూడా 9,170 గృహాలలోనే కలిపి ఉన్నాయి.

అధ్యక్షా, రెండవ కేటగిరీలో నూరు శాతం సహకారంతో ఇన్ఫోసిస్ సంస్థ 200 గృహాలు, ఈనాడు గ్రూపు సంస్థ 155 గృహాలు, బెల్ కంపెనీ 96 గృహాలు మొత్తం కలిపి 451 గృహాలను నూరుశాతం సహకారంతో ఆ కంపెనీలే స్వయంగా గృహాలను నిర్మించి ఇవ్వడం జరిగింది. ఈ విధంగా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 9,170 ఇళ్లను హుదుహుద్ తుపాను సందర్భంగా ఇళ్లు కోల్పోయిన వారికి ఇవ్వడం జరిగింది. ఇవన్నీ ప్రభుత్వ ఆధ్వర్యంలో పూర్తిచేయడం జరుగుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, గృహనిర్మాణం చాలా నెమ్మదిగా జరుగుతోందని కొంతమంది సభ్యులు చెప్పారు. కానీ, ప్రస్తుతం గృహనిర్మాణం చాలా వేగవంతం అయింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రూరల్ హౌసింగ్ కోసం 2 లక్షల ఇళ్లు ఇచ్చారు. హుదుహుద్ తుఫాను సందర్భంగా ఇళ్లు కోల్పోయిన వారికి కూడా ఆయన గృహాలను ఇవ్వడం జరిగింది. గృహనిర్మాణానికి సంబంధించిన ప్రశ్నకు సమాధానం నిన్న కూడా నేను సభలో చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఇప్పటికే 7,89,697 గృహాలు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. రూరల్ హౌసింగ్ ద్వారా 4 లక్షల ఇళ్లను మంజూరుచేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్ననే బడ్జెట్‌లో మాట ఇవ్వడం జరిగింది. గృహనిర్మాణాన్ని ఇప్పుడు మేము రెక్కపై చేశాము. గత ప్రభుత్వం గురించి పదేపదే ఎందుకు చెబుతున్నారని అందరూ అంటున్నారు. కానీ, వారి గురించి చెప్పవలసిన ఆవశ్యకత ఉంది. ఎందుకంటే, ఆనాడు 14,40,000 వేల గృహాలను నిర్మించినట్లుగా పేపర్ మీద చూపించారు. కానీ, అవి భూమిపై లేవు. అవి ఎక్కడ ఉన్నాయో కూడా తెలియదు. ఆ గృహాల విలువ రూ.1,450 కోట్లు. అటువంటి పరిస్థితుల్లో ఈరోజు మేము గ్రామాలలోకి వెళితే పదిమంది ఇళ్లు

కావాలని అడిగితే ఆ లబ్ధిదారుని పేరు తీసుకుని, రేషన్‌కార్డు నెంబరును తీసుకుని, ఆధార్ కార్డుతో హౌసింగ్ డేటాకు అనుసంధానం చేస్తే, నలుగురి పేర్ల మీద ఇంతకుముందే ఇళ్లను మంజూరు చేయడం, బిల్లులు కూడా చెల్లించినట్లు విషయం వస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఎంతోమంది అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. లబ్ధిదారులకి తెలియకుండానే వారిపేరు మీద ఇళ్లను నిర్మించడం, బిల్లులు చెల్లించడం గత ప్రభుత్వంలో జరిగింది. వాటన్నింటినీ రెక్టిఫై చేసి, వాస్తవంగా ఎన్ని ఇళ్లు భూమిపై ఉన్నాయి? అవి ఏ దశలో ఉన్నాయి? ఆ ఇళ్లను నిజంగా నిర్మించారా, లేదా అనేది గత రెండు సంవత్సరాలుగా పరిశీలించి జియో ట్యాగింగ్, ఆధార్ అనుసంధానం చేయడం జరిగింది. ఎక్కడా అటువంటి అవకతవకలు జరగకూడదని, కేవలం పేపర్ మీద మాత్రమే కాక నిర్మించే ఇళ్లను వాస్తవంగా కట్టాలని, నిజమైన అర్హత ఉన్న ప్రతి పేదవాడికీ ఇల్లును అందించే దిశగా, నిజాయితీగా, పారదర్శకంగా, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో లబ్ధిదారునికి ఇచ్చే ప్రతి బిల్లు మొత్తం కూడా నేరుగా లబ్ధిదారుని బ్యాంకు అక్కౌంట్‌లోకి వెళ్లే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 11.50

అధ్యక్షా, ఈరోజు కడుతున్న ఇళ్ళకు సంబంధించి ఎక్కడా కూడా ఎలాంటి అవకతవకలు జరగకుండా చూస్తున్నాము. నిజమైన అర్హత ఉన్న పేదవారికి ఇళ్ళు అందించే దిశగా నిజాయితీగా, పారదర్శకంగా ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇచ్చే ప్రతి బిల్లూకూడా నేరుగా వారి బ్యాంకు అకౌంట్‌లోకి వెళ్ళే విధంగా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అంతేగాకుండా గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు ఇప్పుడు జరగకుండా ఉండడానికి సాంకేతికంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా ఒక ఇంటి నిర్మాణం జరిగేటప్పుడు ఖాళీస్థలానికి సంబంధించిన ఫోటో, పునాదులు తవ్విన తరువాత ఒక ఫోటో, పునాదులు పూర్తిచేసిన తరువాత ఒక ఫోటో, ఇలా ఈ మూడు ఫోటోలు అప్‌లోడ్ అయిన తరువాతనే వారికి మొదటి దశ బిల్లు చెల్లించడం జరుగుతుంది. అదేవిధంగా రూఫ్‌లెవల్‌లో ఇటువంటి జాగ్రత్తలు తీసుకోవడంవల్ల మొదట్లో కొద్దిగా నెమ్మదిగా సాగినా, తరవాత త్వరగా పూర్తిచేయడం జరిగింది. రాబోయే రెండు సంవత్సరాల్లో పది లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తిచేస్తామని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఇచ్చిన మాట ప్రకారం అన్నింటినీ పూర్తిచేస్తామని మీద్వారా సభకు, రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

## ఎర్రచందనం విక్రయ కేంద్రం

ప్రశ్న నెం. 9545 (55)

శ్రీ గౌనివారి శ్రీనివాసులు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన, సహకార శాఖమంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) తిరుపతిలో "ఎర్రచందనం విక్రయ కేంద్రాల" ను ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన, సహకార శాఖ మంత్రివర్యులు
(శ్రీ బి.గోపాలకృష్ణా రెడ్డి):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గౌనివారి శ్రీనివాసులు (నామినేటెడ్): అధ్యక్షా, గతంలో శేషాచలం అడవుల్లో ఏడుకొండలు ఉండేది. అవి పచ్చదనంలేక ఏడుకొండలుగా కాక బోడి కొండలనే పరిస్థితిగా ఉండేది. అప్పటి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావుగారు హెలికాప్టర్ ద్వారా విత్తనాలు చల్లించే కార్యక్రమం చేయడంవల్ల, అప్పటి మంత్రులు శ్రీ అయ్యన్నపాత్రుడుగారు, శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడుగారు ఆ కార్యక్రమాన్ని చాలా చక్కగా కొనసాగించడంవల్ల అక్కడ పచ్చదనం పెరిగింది. అలాగే ప్రస్తుత అటవీశాఖామాత్యులు గోపాల కృష్ణారెడ్డిగారు కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

శేషాచలం అడవుల్లో తప్ప ఎర్రచందనమనేది దేశంలో ఎక్కడా కూడా కనపడదు. కాబట్టి చాలామంది స్మగ్లర్లు దానిని కొల్లగొట్టే పరిస్థితులు ఉన్నాయి. ఈమధ్యనే కోల్‌కత నుంచి ఒక స్మగ్లర్‌ను అరెస్టుచేసి చిత్తూరుకు తీసుకువచ్చారు. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో ఎర్రచందనం బొమ్మల తయారీకేంద్రం, ఫర్నీచర్ తయారీ కేంద్రాలున్నాయి. మన రాష్ట్రంలో తిరుపతి ప్రాంతంలో ఒక డిపోను ఏర్పాటు చేయాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, అటవీశాఖమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి.గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని పరిశీలిస్తాము.

## అక్రమ మద్యం అమ్మకంపై నివేదిక

ప్రశ్న నెం. 9536 (76)

శ్రీ టి.డి.జనార్ధన్, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, మద్య నిషేధం మరియు ఆబ్కారీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అక్రమ మద్యం విక్రయంపై దర్యాప్తు చేయడానికి నియమించిన "సిట్" నివేదికపై ఏదేని చర్యను ప్రారంభించడమయిందా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, మద్య నిషేధం మరియు ఆబ్కారీ శాఖ మంత్రివర్యులు (శ్రీ కొల్లు రవీంద్ర):

అ & ఆ)

07-12-2015 తేదీన విజయవాడ స్వర్ణ బార్ & రెస్టారెంట్‌లో సంభవించిన మరణాలపై దర్యాప్తు చేయడం కోసం ఆంధ్రప్రదేశ్ పోలీసు డైరెక్టరు జనరల్ "సిట్" ను నియమించడం జరిగింది. సిట్ తన నివేదికను విజయవాడ పోలీసు కమీషనరుకు సమర్పించింది. ఛార్జ్ షీట్ తయారీలో ఉంది.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి(నామినేటెడ్): అధ్యక్షా, కల్తీమద్యానికి సంబంధించిన ఒక కేసు విషయంలో ఇప్పటికే "సిట్" ను నియమించడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. అయితే జనార్ధన్‌గారు వేసిన ప్రశ్న కల్తీమద్యం మీద చర్యల గురించి. గతంలో గవర్నరుగారి పరిపాలనలో నెల్లూరు జిల్లాతోపాటు ఇంకొక రెండు, మూడు జిల్లాలలో ప్రాణాంతకమైన కల్తీమద్యం విషయంలో సుమారు 11 కేసులు నమోదు చేశారు. అంతర్జాతీయంగా డ్రగ్, కల్తీమద్యం, ఎర్రచందనం మాఫియాలు ఉన్నాయి. అప్పు అనే అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్ జైలులోనే చనిపోయాడు. కానీ ఇప్పటికీ నేరం చేసి అరెస్టుకాని వాళ్ళు ఉన్నారు. నీల్ మ్యాంట్రో, శ్యామ్యూల్ మ్యాంట్రోలకు గోవాలో ఇల్లిసిట్ లిక్కర్ తయారుచేసే డిస్టిలరీలు

ఉన్నాయని మూడు సంవత్సరాల క్రితం గవర్నర్‌గారి పరిశీలనలోనే వెలుగులోకి వచ్చినా వాళ్ళిద్దర్నీ ఇంతవరకూ అరెస్టు చేయలేదు.

ఎన్నికల సమయంలో దొరికిన కల్తీమద్యం డంప్స్‌ను పరీక్షలు చేయించిన అప్పటి ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ఆ డ్రగ్స్ మూడు చిన్న క్వార్టర్ బాటిల్స్ తాగితే నిలువునా ప్రాణాలు పోతాయని చెప్పారు. ఆ విధంగానే ఆ డ్రగ్స్ తీసుకున్న చాలామంది చనిపోయారు. అయినా ఇప్పటికీ కొంతమంది నిందితుల్ని అరెస్టు చేయలేదు. మరికొంతమందిని అరెస్టు చేసినా వారంతా ముందస్తు బెయిల్ తీసుకుంటే కనీసం ఆ బెయిల్ రద్దు చేయించడానికైనా ప్రయత్నాలు చేయలేదు. చిన్న పిక్ పాకెటర్స్‌పై మూడుకేసులు నమోదైతే వారిపై రౌడీషీట్ ఓపెన్ చేస్తాము. అలాంటిది ఇన్ని ప్రత్యేక కేసులున్న మాఫియామీద మనమెందుకు పి.డియాక్టు కింద కేసులు పెట్టలేదని మంత్రిగారిని అడుగుతున్నాను. ఎన్నికల సమయంలో ఓటర్లకు ప్రాణాంతకమైన మందు తాగించి శవాలమీద రాజకీయాలు చేసి శాసనసభ్యులుగా గెలిచిన వారికి ఒక పాఠం చెప్పకపోతే భవిష్యత్తులో ఎవరికీ భయమనేది ఉండదు. దీనిని మంత్రిగారు సీరియస్‌గా తీసుకుని పి.డి.యాక్టు కింద అందరిమీదా కేసులు నమోదు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఛార్జ్‌షీట్ పెట్టమనండి.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: ఛార్జ్‌షీటు పెట్టి మూడు సంవత్సరాలైపోయింది. ఎందుకు అరెస్టు చేయలేదని అడుగుతున్నాను. యాంటిసిపేటరీ బెయిల్ తీసుకుంటే మూడు సంవత్సరాలు అలాగే ఉంటుందా? ఇదేమైనా ఆషామాషీ కేసా? పిక్‌ప్యాకెటింగ్ కేసా? చట్టాలు చేయాల్సిన శాసనసభ్యులు చేసిన ఈ పనికి సిగ్గుతో తలవంచుకోవాలి. సాధారణ పౌరుడు తప్పు చేస్తే మాత్రం రౌడీషీట్ పెట్టి లోపల వేస్తాము. డబ్బులున్నవాళ్ళు, రాజకీయాల్లో ఉండేవాళ్ళు తప్పుడు పనులు చేసి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే వాళ్ళమీద చర్యలు తీసుకోవడానికి మనమెందుకు వెనుకాడుతున్నామని అడుగుతున్నాను.

శ్రీ సోము వీర్రాజు: అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్: సోము వీర్రాజుగారూ భారీ ఎజెండా ఉంది. ప్రశ్న సభ్యులనే అనుమతిస్తాను. దయచేసి కూర్చోండి.

శ్రీ సోము వీర్రాజు: అధ్యక్షా, దయచేసి మీరు మా అభిప్రాయాన్ని చెప్పనివ్వండి. దీనిని ఆషామాషీగా తీసుకోవద్దని గౌరవ ఛైర్మన్ గారిని అభ్యర్థిస్తున్నాను. మాట్లాడడానికి అవకాశమివ్వండి.

MR CHAIRMAN: I am not allowing discussion. You can't direct the Chair. Let the Minister give reply. It is a Chair has to give the….

శ్రీ సోము వీర్రాజు: అధ్యక్షా, పది గంటలకు షాపు తెరవాల్సిన వాళ్ళు ఏడు గంటలకే తెరుస్తున్నారు. గ్లాసుల్లోనూ, ప్యాకెట్స్‌లోనూ మద్యాన్ని అమ్మకూడదనే నిబంధన ఉంది. అయినా ప్రతీ షాపులోనూ, మూడు రూపాయలకు కూడా గ్లాసుల్లోనూ, ప్యాకెట్స్‌ద్వారాను అమ్ముతున్నారు. ఎం.ఆర్.పి రేటు కన్నా అదనపు రేటుకు మద్యాన్ని అమ్ముతున్నారు. కాకినాడలో మత్స్య కారుకులు నివసిస్తున్న ఒక ప్రాంతంలో అత్యధికంగా 25 బెల్ట్ షాపులుంటే అధికారులతో మాట్లాడినా స్పందన ఉండడంలేదు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గారితో మాట్లాడినా అదే పరిస్థితి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, ఊరికే ప్రశ్న వస్తే ఉపయోగముండదు. దీనిమీద స్వల్పకాలిక చర్చకు అనుమతివ్వండి.

శ్రీ సోము వీర్రాజు: సామాన్య మానవుడు రోజుకు ముప్పై రూపాయలు చొప్పున నెలకు సుమారు రూ.900కోట్లు, సంవత్సరానికి రూ.10,000కోట్లు మద్యం మీద ఖర్చుపెడ్తున్నారు. మద్యం మీదనే ప్రభుత్వం కూడా ఆదాయాన్ని పెంచుకుంటున్నది. మొన్న ఆర్థికమంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు కూడా ఈ అంశం గురించి చెప్పాము. అదేవిధంగా రాష్ట్రంలో వ్యాపారులనుండి పన్నులు వసూలు చేయకుండా, సామాన్యులనుండి పన్నులు వసూలుచేసే అంశాన్ని గురించి మనం ఆలోచన చేయాల్సిన అవసరముంది. శాసనసభ్యులు కూడా మద్యం షాపులు నడుపుతూ అధికారులను బెదిరించే పరిస్థితిలో ఉన్నందున వారు భయపడి ఫోన్లు ఎత్తడంలేదు.

మిస్టర్ ఛైర్మన్: దయచేసి కూర్చోండి.

శ్రీ సోము వీర్రాజు: ఎక్సైజ్ పాలసీల మీద ఇవాళ మనం చర్చిద్దాము. ఎక్సైజ్ పాలసీని మార్చాలి.

మిస్టర్ ఛైర్మన్: కూర్చోండి.

(గౌరవసభ్యులు శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి, శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం,

శ్రీ బొడ్డు నాగేశ్వరరావు తదితరులు తమ తమ స్థానాల్లో లేచి నిలబడి మాట్లాడసాగారు)

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: సుబ్రహ్మణ్యంగారూ, దయచేసి కూర్చోండి.

మ. 12.00

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: విజయవాడ నగరం నడిబొడ్డున కల్తీ మద్యం అమ్మినప్పుడు మీరు ఏం చర్యలు తీసుకున్నారు? మద్యం అమ్మడం ద్వారా వచ్చిన ఆదాయంతోనే ప్రభుత్వం నడుస్తోంది, అలా వచ్చిన ఆదాయంతోనే మాకు జీతాలు ఇస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: బాలసుబ్రహ్మణ్యం గారూ, నాగేశ్వరరావు గారూ కూర్చోండి. Now, the Minister will give reply.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారు చెప్పిన అంశం చాలా సీరియస్ ఇష్యూ. 2014వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల సమయంలో చాలామంది అక్రమ మద్యాన్ని తీసుకువచ్చి ఎన్నికలలో ఓటర్లను ప్రలోభపెట్టి వారి నుండి ఓట్లు దండుకోవాలనే ఉద్దేశంతో చేశారు. కల్తీ మద్యం ద్వారా చాలామంది నష్టపోవడం జరిగింది. దాదాపు 32 కేసులు పెట్టడం జరిగింది. కడప జిల్లాలో 7, చిత్తూరులో 5, నెల్లూరులో 11, ప్రకాశంలో 3, గుంటూరులో 6కేసులు పెట్టడం జరిగింది. దురదృష్టకరమైన అంశమేమంటే, సాక్షాత్తూ గౌరవ శాసన సభ్యులను కూడా ఛార్జ్‌షీట్‌లో పెట్టడం జరిగింది. నెల్లూరు జిల్లాకు చెందిన శ్రీ ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి శాసనసభ సభ్యులు, అలాగే నాలుగు కేసులలో నెల్లూరు జిల్లాకు చెందిన గోవర్ధన రెడ్డి సర్వేపల్లి శాసనసభ సభ్యులు, అలాగే గుంటూరు జిల్లాకు చెందిన శ్రీ రావి వెంకటరమణ మాజీశాసనసభ సభ్యులు. ఇలా అనేకమంది పెద్దలు దీనిలో ఇన్‌వాల్వ్ అయ్యి ఉన్నారు. దీనిని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుని దీనిని సిఐడికి అప్పగించడం జరిగింది. దానిలో ఇంకా కొంతమంది పరారీలో ఉన్నారు. ఈ పెద్దమనుషులు అయితే హైకోర్టు నుండి అరెస్ట్‌కాకుండా స్టే తెచ్చుకున్నారు. అయితే ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. వీరి మీద ఛార్జ్‌షీట్ వేయడం జరిగింది. అవసరం అయితే వారికిచ్చిన బెయిల్‌ను కూడా రద్దు చేసేలా చర్యలు తీసుకోవడం

జరుగుతుంది. అలాగే గౌరవ సభ్యులు శ్రీ టి.డి. జనార్థన్ గారు చెప్పినట్లు విజయవాడ సంఘటన చాలా దురదృష్టకరం. అక్కడ మద్యం సేవించిన ఆరుగురు చనిపోయారు. దాదాపు 39మంది ఆసుపత్రి పాలయ్యారు. గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి, అక్కడకు వచ్చి బాధితులను పరామర్శించి ఒక్కొక్కరికీ రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వడం జరిగింది. అది కాకుండా, ఆ సంఘటన ఎలా జరిగిందో విచారణ చేయడానికి వెంటనే సిట్‌ను ఏర్పాటు చేశారు. ఆ విచారణలో తెలిసిందేమంటే ఆ మద్యంలో కొంత కల్తీ జరిగినట్లు అందులోనూ సైనేడ్‌ను దానిలో కలిపినట్లు నివేదికలు రావడం జరిగింది. దీనిమీద త్వరలోనే ఛార్జ్‌షీట్ వేయడం జరుగుతుంది. ఈ బార్ మాజీ శాసనసభ సభ్యుడు శ్రీ మల్లాది విష్ణుకు సంబంధించినది. ఈ బార్ మెయిన్‌రోడ్డుకు చాలా దగ్గరలో ఉంది. పేద ప్రజల నివాసాల మధ్య బార్‌ను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వంలో అనుమతులు తీసుకోవడం వలన అలా జరిగింది. ఆ సంఘటన జరిగిన వెంటనే యాక్షన్ తీసుకుని, బార్ లైసెన్స్‌న కాన్సిల్ చేశాం, ఆ బార్ మాత్రమే కాకుండా ఆయనకు చెందిన మరో రెండు బార్‌లు గాంధీనగర్‌లో ఉన్నాయి. ఆరెండు బార్‌లను కూడా కాన్సిల్ చేసి, వారందరినీ అరెస్ట్ చేయడం జరిగింది. దానిలో శ్రీ మల్లాది విష్ణుగారి అమ్మగారు ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. మిగతావారందర్నీ అరెస్ట్ చేయడం జరిగింది. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. ఈ సంఘటనకు సంబంధించి సి.ఐ మరియు ఎస్.హెచ్.ఓ.ను అధికారులను కూడా సస్పెండ్ చేయడం జరిగింది. అలాగే ఎక్సైజ్ సూపరిటెండెంట్‌ను సస్పెండ్ చేసి చాలా సీరియస్‌గా యాక్షన్ తీసుకోవడం జరిగింది. పూర్వాపరాలు తెలుసుకుని త్వరలోనే ఛార్జ్‌షీట్ వేసి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అలాగే పెద్దలు శ్రీ సోము వీర్రాజు గారు చెప్పిన విషయంపై కూడా తప్పకుండా చర్యలు తీసుకుంటాము. మాకు వచ్చిన రిపోర్టుల ప్రకారం వారిమీద యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. ఎక్కడైనా బెల్టుషాపుల మీద ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందిస్తాము. బెల్టుషాపుల పనివేళల మీద కూడా చర్యలు తీసుకుంటాము. అవసరమైతే సి.సి. కెమెరాలు పెట్టి టైమింగ్స్ నోట్ చేసుకుంటాము. Track and trace system పెట్టాము. టెక్నాలజీని ఉపయోగించుకున్నాము. ఏ బాటిల్ ఏ టైంకి ఎంతకు అమ్మారో మొత్తం సమాచారం తీసుకుంటున్నాము. ఎక్కడా కూడా టైమింగ్స్ ఉల్లంఘన జరగకుండా బెల్టుషాపులను కంట్రోల్ చేసి, ఏ షాపు అయినా కల్తీ బాటిల్ విక్రయిస్తే ఆ షాపు మీద వెంటనే చర్యలు తీసుకునేందుకు కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. మొన్ననే కొత్తపాలసీని నిర్ణయించుకున్నాము. ఎందుకంటే గత ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా లైసెన్సులు ఇచ్చేవారు. ఆ లైసెన్సుల వలన షాపు యజమానులు అడ్డదారులు తొక్కేవారు. దానికోసం కూడా ఒక బిల్ హౌస్‌లో ప్రవేశపెడుతున్నాము. ఆ బిల్ పాసయినట్లయితే లైసెన్స్ ఫీజు తగ్గించడం లాంటి మాల్‌ప్రాక్టీస్ చేయడం పట్ల కూడా ప్రభుత్వం చాలా సీరియస్‌గా యాక్షన్ తీసుకోవడానికి అవకాశం ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లో మద్యవిధానాన్ని ఆదాయ వనరుగా చూడడం లేదు, కేవలం వేరే రకమైన కల్తీ మద్యం వచ్చి, ప్రజల ప్రాణాలమీదకు వచ్చే పరిస్థితి ఉంటుంది కాబట్టి దానిని కంట్రోల్ చేయడం కోసం చాలా లిమిట్‌గా చేస్తున్నాము. గత ప్రభుత్వంలో జరిగిన విధానాన్ని ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి. అనేకమంది అనేకసార్లు అనేక సంఘటనలలో సిండికేట్లగా ఏర్పడి, ఇష్టారాజ్యంగా ఈ రాష్ట్రంలో మద్యం ద్వారా స్వార్థంగా దోచుకున్న పరిస్థితి ఉంది. కానీ ఈ రోజు ప్రభుత్వం చాలా జాగ్రత్తగా ఈ విధానంలో ప్రజలకు ఎక్కడా కూడా ఇబ్బంది రాకుండా కార్యక్రమాలు చేస్తున్నాము.

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారిని పి.డి యాక్ట్ పెట్టమని చెప్పాము. దానిమీద మంత్రిగారు సమాధానం చెప్పలేదు.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో నాలుగైదు జిల్లాలలో ఇటువంటి సంఘటనలు జరిగాయన్నారు. మంత్రిగారు చెప్పేటప్పుడు ఏదో ఒక పార్టీకి సంబంధించిన ముగ్గురు, నలుగురి పేర్లు చెప్పే బదులు మొత్తం అన్నీ కేసులలో ఎవరెవరు ఉన్నారో చెప్పండి. సభకు తెలుస్తుంది. ఎందుకు రాజకీయం చేసి కేవలం ముగ్గురు, నలుగురి పేర్లు చెబుతారు? అన్నీ జిల్లాలలో ఎవరెవరు ఆ కేసులలో ఇన్వాల్వ్ అయ్యారో చెప్పండి.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, ఈ కేసు సిబిసిఐడి పరిధిలో ఉంది. తప్పకుండా పోలీస్ డిపార్టుమెంట్ వారితో మాట్లాడి చాలా సీరియస్‌గా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

## విశాఖపట్టణంలోని ప్రజలకు ఇళ్ల స్థలాల కేటాయింపు

ప్రశ్న నెం.9463(35)

శ్రీ పప్పల చలపతి రావు, ఎం.ఎల్.సి.,

గౌరవనియులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయుచేసి ఈ సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రజలకు ఇళ్ల స్థలాల కేటాయింపులో విశాఖపట్నం పట్టణాభివృద్ధి సంస్థ (వుడా) అనుసరిస్తున్న విధి విధానాలేమిటి?

ఆ) లాటరీ పద్దతి పై ఇళ్ల స్థల్ల కేటాయింపుకు ఏదేని ప్రతిపాదన ఉందా?

గౌరవనియులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు (శ్రీ పి. నారాయణ):

అ) వేలం పాట ద్వారా కేటాయించడమవుతుంది.

ఆ) 'వుడా' ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

శ్రీ పప్పల చలపతి రావు (స్థానిక సంస్థలు – విశాఖపట్నం): అధ్యక్షా, ఉడా వారు ప్రైవేట్ ల్యాండ్స్‌ను రిజిస్టర్ చేసి, వాటిని లే అవుట్ చేసి, మధ్య తగతివారికి అంటే సామాన్య మానవుడికి నివాస స్థలాలు కేటాయించాలనేది ఉడా యొక్క కాన్సెప్ట్. కానీ ఉడా వారు ఆ పద్ధతిలో కాకుండా వేలం వేస్తున్నారు. ప్లాట్లు వేలం వేయడం వలన చిన్నవాళ్లు పెద్దవాళ్లతో పోటీపడలేకపోతున్నారు. గతంలో ఒక విధానం ఉండేది. అందరూ కూడా ధరఖాస్తులు పెట్టుకుని, ఎన్ని ప్లాట్లు ఉంటే అన్నింటికీ కూడా లాటరీ వేసేవారు. అలా వేస్తే చిన్నా, పెద్దా అనే తేడా లేకుడా అందరికీ ఈ ప్లాట్లు అందుబాటులోకి వచ్చేవి. కాబట్టి ఆ విధానాన్ని అనుసరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణ: అధ్యక్షా, ఉడా ఇంతవరకూ 50 లే అవుట్స్ వేసి, 14,031 ప్లాట్స్‌ను అలాట్ చేయడం జరిగింది. అదేవిధంగా హౌసింగ్ స్కీమ్‌లో ఉడా వారు 39 హౌసింగ్ స్కీమ్స్ వేసి, 9,403 ప్లాట్స్‌ను అమ్మడం జరిగింది. అయితే ఇవన్నీ కూడా జీ.ఓ.నెం.113, 24-02-1984 వ తేదీన ఇచ్చిన జీ.ఓ ప్రకారం హెచ్.ఐ.జి, ఇ.డబ్ల్యు.ఎస్ హౌసెస్‌కు ఎం.ఐ.జి, ఎల్.ఐ.జి, హౌసెస్ మూడింటికీ కూడా రిజర్వేషన్ రేషియో ఉంది. దానిప్రకారం అలాట్ చేస్తారు. ఇందులో ఎల్.ఐ.జి, లాటరీ సిస్టమ్ ప్రిఫరెన్స్ ఇస్తూ హెచ్.ఐ.జి, ఎం.ఐ.జికి మాత్రం వేలం వేయడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగినట్లు లాటరీ విధానాన్ని పరిశీలిస్తున్నాము. త్వరలో దానిమీద నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

మ.12.10

డా.ఎం.వి.వి.ఎస్.మూర్తి (స్థానిక సంస్థలు – విశాఖపట్నం): అధ్యక్షా, రుషికొండ బీచ్ అనేది కేవలం విశాఖపట్నం ఒక్కదానికే సంబంధించింది కాదు. దానికి అంతర్జాతీయ ఖ్యాతి ఉంది. ఎంతోమంది పర్యటకులు అక్కడికి వస్తుంటారు. అక్కడ కాటేజ్‌లు, రిసార్టులు ఉన్నాయి. హుద్ హుద్ తుపానులో బీచ్‌తోబాటు, అక్కడ ఉండే రోడ్డు కూడా కొట్టుకుపోవడం జరిగింది. ఇదివరకు అక్కడ బోట్లు ఉండేవి, అవన్నీ ఇప్పుడు లేవు. రెండున్నర సంవత్సరాలనుండి వీటిపై ఎటువంటి చర్య తీసుకోకుండా, ఇంకా రిపోర్టుల స్టేజ్‌లోనే ఉన్నాయంటే ఎలా సార్? ఇంతకు ముందు ఒక రిపోర్టు తెప్పించారు, దాని గురించి మంత్రిగారు చెబితే బావుంటుంది. ఇప్పుడేమో ఆ రిపోర్టుని కాదని NIOT అంటున్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ విశాఖపట్నంలోనే ఉంది. వాళ్లు, ఆంధ్రయూనివర్సిటీ వాళ్లు అందరూ చేస్తే ఇప్పటికి జరిగుండేది.

తరువాత బీచ్ ఎన్రిచ్‌మెంట్ విషయానికి వస్తే, శ్యాండ్ ఎన్రిచ్‌మెంట్ లేకపోతే బీచ్ ఉండదు. రెండున్నర సంవత్సరాల నుండి అక్కడే ఏమీ చేయలేదు. Port Trust, they have never taken any of the Beach enrichment at Rishi Konda. ఈరోజు రుషికొండ బీచ్ అదృశ్యమైపోయింది. అటువంటి చోట చాలా ప్రాజెక్టులు తెస్తున్నామంటున్నారు. విశాఖపట్నంలో రుషికొండ దగ్గర రూ.300కోట్లతో సముద్రక్షీరదరాల పార్కు ఏర్పాటు. అసలు బీచ్ లేనప్పుడు పార్కుకి ఎవరొస్తారు? ఎంతకాలం పడుతుంది? రెండున్నర సంవత్సరాలుగా దానిని స్టడీ చేయడంలోనే ఉంటున్నారు. అసలు ఇది ఎవరు చేయాలన్న అంశం కూడా ఇందులో ఉంది. ఈ ప్రమాదం అంతా కూడా పోర్టు ట్రస్ట్ వాళ్ల వల్ల జరుగుతోంది. వారిదగ్గర నుంచి డబ్బు ఎంత అడిగారు, వాళ్లేమైనా ఇస్తామన్నారా, ఇవ్వరా? ఎందుకంటే outer harbour వల్ల ఈ ప్రమాదం జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. దాని గురించి మాట్లాడడం లేదు. మునిసిపలు కార్పోరేషన్ చేస్తుందా? అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చేస్తుందా? అసలు ఎవరు ఈ పనులను చేస్తారనేది తెలియజేస్తే బావుంటుందని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.వి.ఎన్. మాధవ్: అధ్యక్షా, ఈ శాసనపరిషత్తులో మొదటిసారిగా మాట్లాడేందుకు అవకాశం వచ్చింది. గౌరవనీయులైన మా తండ్రి గారు శ్రీ పి.వి. చలపతి గారు ప్రాతినిథ్యం వహించారు, ఆవిధంగా ఉన్న గౌరవాన్ని, పెద్దల మార్గదర్శకాన్ని కొనసాగిస్తూ, హుందాగా ఉంటానని మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను. సభ్యులు డా.ఎం.వి.ఎస్. మూర్తి గారు విశాఖపట్నం బీచ్ గురించి చెప్పారు. అనేక సంవత్సరాల నుండి కోతకు గురవుతుంది. ముఖ్యంగా మడ అడవులు నాశనమవుతున్నాయి. అలాగే తాటిచెట్లు కూడా నాశనమయ్యాయి. బీచ్ సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. హుద్‌హుద్ తుపాను తరువాత ఈ పనులు ఇంకా తీవ్రతరమయ్యాయి. ఎప్పటికప్పుడు బీచ్ కోతకు గురై అనేక ప్రమాదాలకు కారణమౌతోంది. ఈ మధ్యే పిల్లలు మరణాలకు గురయ్యారు. గౌరవ సభ్యులు మూర్తి గారి కళాశాలలో చదువుతున్న అనేకమంది విద్యార్థులు బీచ్‌కి వెళ్లి మరణించారు. మాకు సంబంధించిన వారి కుటుంబ సభ్యుణ్ణి కోల్పోవడం కూడా జరిగింది. పిల్లలు అక్కడికి వెళ్లినప్పుడు అలలు ఆకాశాన్నంటినట్లు రావడం జరుగుతోంది. ఈ విధంగా ప్రమాదం జరుగుతోంది. ఈమధ్య డ్రెడ్జింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వాళ్లు బీచ్‌ని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వాళ్లు చెప్పిందేమంటే, వాటికి అవసరమైన నిధులు ఎవరు ఇస్తారనేది అర్థం కావడం లేదని వాళ్లు చెప్పడం జరిగింది. వాళ్లు అక్కడ అనేక రకాల మొక్కలు పెడతామన్నారు. ఈ ప్రాంతంలో తాటిచెట్లు వేసే విధంగా చర్యలు తీసుకుంటే ఈ బీచ్ కోతకి గురికాకుండా ఉండేందుకు అవకాశం ఉంటుంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కేంద్రప్రభుత్వం సహకారాన్ని కూడా అడగాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే విశాఖపట్నం

అంటే బీచ్. ఆ బీచ్‌లోకి వెళ్లి ఆడుకునే పరిస్థితి అక్కడ లేదు, ప్రమాద హెచ్చరికలు జారీ అయ్యే పరిస్థితి ఉంది. ఆవిధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మీరు (వాకాటి నారాయణ రెడ్డిని ఉద్దేశించి) నెల్లూరు బీచ్ గురించి మాట్లాడతారు.

శ్రీ వాకాటి నారాయణరెడ్డి (స్థానిక సంస్థలు – నెల్లూరు): అధ్యక్షా, తీరప్రాంతం గురించి మాట్లాడుతున్నారు, మాది కూడా తీరప్రాంతం కాబట్టి, మా తీర ప్రాంతానికి, ఆ తీరప్రాంతానికి సంబంధాలు ఉన్నాయి. సముద్ర తీర ప్రాంతాలలో తుపానులు వచ్చినపుడు ఆ అలల తాకిడి వల్ల చాలా ఇబ్బందులకు గురవుతుంటాము. ఈ హుద్‌హుద్ తుపాను వచ్చినప్పుడు అక్కడ బీచ్ పూర్తిగా కొట్టుకు పోవడం అనేది వాస్తవం. బీచ్‌ని మరల పునరుద్ధరించడం కోసం, అక్కడ కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన ప్రక్రియ ఏంటి? అందుకు అవసరమైన నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకురావడం కానీ, ఆ ప్రాంతాన్ని టూరిజమ్ కారిడార్‌లో పెట్టి అభివృద్ధి చేయడానికి కానీ వీలవుతుందా అనేది తెలియపరచవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: సార్, ఇంతకు ముందు చర్చ జరిగినప్పుడు, ప్రత్యేక రకమైన మొక్కలుగానీ, చెట్లను గానీ పెంచితే సముద్రం కోతకు గురవకుండా ఉంటుంది కాబట్టి, ఆ రకమైన చెట్లు, మొక్కలు పెంచమని చెప్పారు. తుపాను గానీ, అలలను గానీ తట్టుకునే మొక్కలు, చెట్ల గురించి చెప్పడం జరిగింది, రికార్డులో కూడా వచ్చింది.

డా.పి. నారాయణ: అధ్యక్షా, నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (NIOT) ని నోడల్ ఏజెన్సీగా 2015వ సంవత్సరంలో ఏర్పాటు చేసి, వారి దగ్గర నుంచి రిపోర్టు తీసుకోవడం జరిగింది. వాళ్లు 14-07-2015వ సంవత్సరంలో submerged acresని సజెస్ట్ చేశారు. అయితే 21-08-2015వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు దానిమీద రివ్యూ చేసి, ఈ విషయంలో అంతర్జాతీయ నిపుణులు ఎవరైనా ఉంటే వారిని పిలిచి చర్చించమన్నారు. దానికి Deltares Company, Netherlands పిలవడం జరిగింది. ఎందుకంటే నెదర్లాండ్స్‌లో 30% ఏరియా సముద్రమట్టాల కంటే దిగువన ఉంటుంది కాబట్టి, వారికి ఇలాంటి విషయాలలో నైపుణ్యం ఉంది. అందుకని నెదర్లాండ్స్ నుంచి ఆ కంపెనీ వారిని పిలిపించి చర్చిస్తే, వాళ్లు వివిధ పద్ధతులు కూడా ఉన్నాయన్నారు. అప్పుడు RFAని సబ్మిట్ చేయమని కోరగా, ఈ NIOT మరియు Deltares ఇద్దరూ కలిసి జాయింట్ వెంచర్‌గా ఏర్పడ్డారు. RFA కోసం ఇచ్చిన గడువు 14-03-2017కి పూర్తయ్యింది. వారు ఒక వారం రోజులు సమయం అడిగారు. అది కూడా ఇచ్చాము. ఇది ఓపెన్ చేసిన తరువాత దీనిని ఈ ఏజెన్సీలకు ఇచ్చి, ఏదైతే కోతకు గురవుతున్న తీం ప్రాంతంపై సరైన నిర్ణయం తీసుకుని ముందుకు వెళ్లడం జరుగుతుంది. DPR (Detailed Project Report)ని 2018వ సంవత్సరం లోపల ఇవ్వాలని కూడా చెప్పడం జరిగింది. ఈవిధంగా ఒక శాశ్వత పరిష్కారం ప్రయత్నించడం జరుగుతుంది. అదేవిధంగా సభ్యులు చెప్పిన వాటిమీద తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## 3.ప్రభుత్వ బిల్లులు

MR.CHAIRMAN: Question Hour is completed. Now, I will take up Bills. Mr. K. Atchannaidu, Minister for Labour & Employment move the Bill.

**L.A. Bill No.1 of 2017**.

SRI K. ATCHANNAIDU (HON'BLE MINISTER FOR LABOUR & EMPLOYMENT: Chairman Sir, On behalf of Sri N. Chandrababu Naidu, (Hon'ble Chief Minister) I beg to move:

"That the Leave be granted to introduce the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2017."

MR.CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Leave be granted to introduce Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2017."

The Motion was carried and the Bill was introduced. Now, the Minister for Labour & Employment may explain the salient features of the Bill.

శ్రీ కె. అచ్చెన్నాయుడు: అధ్యక్షా, 2001వ సంవత్సరంలో తీసుకువచ్చిన ఈ బిల్లును గతంలో సవరణ చేయడం జరిగింది, దానికి చిన్న సవరణ చేస్తూ అసెంబ్లీలో అమోదించి ఈరోజు ఈ శాసనపరిషత్తులో పెట్టాము. నూతనంగా రాష్ట్రం ఏర్పడిన తరువాత చాలా ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తున్నాయి. దానితోపాటు నూతన రాజధాని మనం ఏర్పాటు చేసుకోవడంతో చాలా ప్రాజెక్టులు మన రాష్ట్రానికి తీసుకువచ్చి, వాటిని పూర్తి చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ముందుకు వెళుతున్న సందర్భంలో, అనుమతులు తీసుకోవడానికి ఎక్కువ సమయం తీసుకోవడం జరుగుతోంది. అందువల్ల ఈ అనుమతులు వేగంగా ఇవ్వడానికి, ప్రస్తుతం ఉన్న ప్రాసెస్‌ను సులభతరం చేసి ఎవరైనా ప్రైవేటు వాళ్లు గానీ, ఇతర దేశాల నుంచి ఎవరొచ్చినా గానీ వేగంగా అనుమతులు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సవరణలు చేయడం జరిగింది. దీనివలన మన రాష్ట్రానికి ఎక్కువ ప్రాజెక్టులు తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఈ అనుమతులు తీసుకునే ప్రాసెస్‌లో ఒకే పనిని రెండు సార్లు చేయడం జరుగుతోంది. ఈ సవరణ బిల్లులో ఉన్న పరిస్థితి ఏంటంటే, ఈరోజు మన development enablingలో ఎవరైతే ఆఫీసర్లు ఉన్నారో అదే ఆఫీసర్లు గవర్నమెంట్‌లో ఉన్న ఫైళ్లు చూడాల్సి వస్తుంది. అదే ఆఫీసర్లు ఇక్కడ "లా" చూస్తే, అక్కడ "లా" చూస్తున్నారు. ఇక్కడ "ఫైనాన్స్" చూస్తే, అక్కడ "ఫైనాన్స్" చూస్తున్నారు. ఈ డెవలప్‌మెంట్ ఎనేబ్లింగ్‌లో ఉన్న అధికారులే, గవర్నమెంట్‌లో ఉన్న ఫైళ్లు కూడా చూసి అనుమతులు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టి, సేమ్ గవర్నమెంట్ అనుమతులు ఇస్తున్నప్పుడు దీని అవసరం లేదని ఈ సవరణ చేశాము, దీనిని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించి, మన రాష్ట్రంలో ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి కావడానికి సహకరించమని కోరుతున్నాను.

మ. 12.20

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2017" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**<u>Clauses 2 to 19, Clause- 1, Enacting Formula & Long Title:</u>**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 19, Clause-1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and Clauses 2 to 19, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ATCHANNAIDU (HON'BLE MINISTER FOR LABOUR, OFFICIATING ON BEHALF OF THE HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2017 be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2017 be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A. BILL No.2 OF 2017:**

SRI K. ATCHANNAIDU (HON'BLE MINISTER FOR LABOUR, OFFICIATING ON BEHALF OF THE HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Bill, 2017."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Bill, 2017."

The Motion was adopted and the Bill was introduced. Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ కె. అచ్చెన్నాయుడు : అధ్యక్షా, ఈ బిల్లు ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే – మనకు ప్రస్తుతం ఉన్నటువంటి పర్యటక, సాంస్కృతిక, పురావస్తు, శిల్ప శాఖలు ఉన్నాయి. వాటి స్థానంలో గౌరవ ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన ఒక శాసనబద్ధమైనటువంటి బోర్డును ఏర్పాటు చేయాలనేదే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశ్యం. ఈ బిల్లు వచ్చిన తరువాత, ఈ బిల్లు పరిధిలో విడిగా మనకున్న ప్రాధికార సంస్థలు కానీ, కమీషన్లు, అవసరాన్ని బట్టి ప్రస్తుతం ఉన్నటువంటి శాఖల స్థానంలోనే క్రొత్తగా ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. దీనికి గతంలోనే ఒక ఆర్డినెన్సును కూడా మనం తీసుకువచ్చాము. దానివల్ల పర్యటక అభివృద్ధి ఎక్కువగా జరుగుతుంది. ఎందుకంటే, ఈరోజున టూరిజంలో ప్రభుత్వం పాత్ర చాలా తక్కువగా ఉంటుంది. దీనిని ఎక్కువగా ప్రైవేటు భాగస్వామ్యంతో టూరిజం ప్రాజెక్టులను తెచ్చుకోవలసినటువంటి అవసరం ఉంది. టూరిజానికి సంబంధించి మన రాష్ట్రంలోచాలా అనుకూలమైన ప్రదేశాలు ఉన్నాయి. ఈరోజున మనకు సుదీర్ఘమైన తీరప్రాంతంతోబాటు అరకు, మారేడుమిల్లి లాంటి మంచి టూరిజం ప్రాంతాలు ఉన్నాయి. అవేకాకుండా, మంచి మంచి దేవాలయాలు కూడా ఉన్నాయి. కాబట్టి, మన రాష్ట్రంలో ఇటువంటి ప్రాజెక్టులన్నీ త్వరితగతిన రావాలంటే, ప్రభుత్వం ప్రత్యేకించి ఒక బోర్డును ఏర్పాటు చేసుకుంటే, వీళ్ళు ఎక్కువగా ఈ ప్రాజెక్టులను బయట నుంచి తీసుకురావడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతోనే ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. దీనిని కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి అధ్యక్షతతోనే ఈ కార్యక్రమం జరుగుతుంది. ఎవరైతే టూరిజం మినిష్టరు ఉంటారో, ఆయన ఈ బోర్డులో వైస్‌ఛైర్మన్‌గా ఉంటారు. ఇప్పుడున్న అధికారులందరూ కూడా ఈ బోర్డులో సభ్యులుగా ఉంటారు. ఒకవేళ ఇప్పుడున్నటువంటి శాఖల స్థానంలో ఏదైనా మనం క్రొత్తగా ఏర్పాటు చేసుకోవాలంటే, ఈ బోర్డుకు పూర్తిగా అధికారాలు అన్నీ ఉనాయి కాబట్టి, ఇటువంటి బోర్డు ఇప్పటికే, చాలా రాష్ట్రాలలో ఏర్పాటు చేయడం జరిగింది. అవి గుజరాత్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక మొదలైన రాష్ట్రాలలో ఇప్పటికే ఈ బోర్డు ఏర్పాటయ్యింది. అక్కడ ఎక్కువమంది ఈ టూరిజం ప్రాజెక్టులను పెట్టడానికి వెళుతున్నారు. దానిని చూసిన తరువాత మనం కూడా పెడితే, మన రాష్ట్రానికి కూడా ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతోనే ఈ బిల్లును తీసుకొచ్చాం. ఈ బిల్లును కూడా గౌరవ సభ్యులందరూ సహకరించి పాస్ చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is:

“That the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Bill, 2017" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 48, Schedules, Clause- 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 to 48, Schedules, Clause-1, Enacting Formula & Long Title do stand part of the Bill.”

(PAUSE)

The motion was carried and Clauses 2 to 48, Schedules, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ATCHANNAIDU (HON'BLE MINISTER FOR LABOUR, OFFICIATING ON BEHALF OF THE HON’BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Bill, 2017 be passed.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Bill, 2017 be passed.”

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A. BILL No.6 OF 2017:**

SRI K. ATCHANNAIDU (HON'BLE MINISTER FOR LABOUR, OFFICIATING ON BEHALF OF THE HON’BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Maritime Board Bill, 2017.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Maritime Board Bill, 2017.”

The Motion was adopted and the Bill was introduced. Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ కె. అచ్చెన్నాయుడు: అధ్యక్షా, ఈ మారీటైం బోర్డు బిల్లును మనం శాసనసభలో, శాసనమండలిలో 2015, డిసెంబరు నెలలో ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. అయితే, ఈ బిల్లు నోడల్ ఏజన్సీ అయినటువంటి భారత ప్రభుత్వానికి ఈ బిల్లును పంపించినప్పుడు వారందరూ ఈ బిల్లును చూసిన తరువాత ఇంకా 5 శాఖలను ఇందులో యాడ్ చేస్తూ, భారత ప్రభుత్వం మనకు పంపించడం వల్ల మళ్ళీ సవరణ చేయాల్సిన అవసరం ఉన్నది. ఈ బిల్లు మీద మనం గత శాసనసభలో, శాసనమండలిలో చాలా వివరంగా చర్చించి, ఈ మారీటైం బోర్డు బిల్లును తీసుకువచ్చాము. అయితే, కేంద్రప్రభుత్వం మళ్ళీ 5 శాఖలను అదనంగా ఈ బిల్లులో యాడ్ చేయమని చెప్పడం వల్ల దీనిని మనం ఈ రోజున అమెండ్ చేయవలసినటువంటి అవసరం వచ్చింది. వాటిల్లో భారతప్రభుత్వం ఏ శాఖలను యాడ్ చేయమని చెప్పిందంటే – శాసన వ్యవహారాలు, ఆర్థిక శాఖ, ఆర్థిక సేవల శాఖ, నౌకాయాన శాఖ, సరిహద్దు నిర్వహణ

శాఖ ఈ 5 శాఖలను ఈ బిల్లులో జతచేయమని చెప్పడం వల్ల మనం ఈ బిల్లును అమెండ్ చేసి, సభ ముందుకు తీసుకురావడం జరిగింది. కాబట్టి, ఇందులో ఏమీ చర్చించవలసిన అంశాలు లేవు కాబట్టి, దీనిని గౌరవ సభ్యులందరూ ఆమోదించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is:

“That the Andhra Pradesh Maritime Board Bill, 2017" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 126, Clause- 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 to 126, Clause-1, Enacting Formula & Long Title do stand part of the Bill.”

(PAUSE)

The motion was carried and Clauses 2 to 126, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ATCHANNAIDU (HON'BLE MINISTER FOR LABOUR, OFFICIATING ON BEHALF OF THE HON’BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Maritime Board Bill, 2017 be passed.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh Maritime Board Bill, 2017 be passed.”

(PAUSE)

The motion was carried and the Bill was passed.

మ.12.30

**L.A. BILL No.5 OF 2017:**

SRI K. ATCHANNAIDU (HON'BLE MINISTER FOR LABOUR, OFFICIATING ON BEHALF OF THE HON’BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Energy University Bill, 2017.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Energy University Bill, 2017.”

The Motion was adopted and the Bill was introduced. Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ కె. అచ్చెన్నాయుడు: అధ్యక్షా, భారతదేశంలోనే విద్యుత్‌కి చాలా ప్రాధాన్యత ఉన్న విషయం మన అందరికీ తెలుసు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ రెండున్నర సంవత్సరాలలో విద్యుత్తు రంగాన్ని మనం దేశంలోనే ఒక ఆదర్శవంతమైన వ్యవస్థగా తీర్చిదిద్దాము. ఇటువంటి పరిస్థితులలో సౌరశక్తి విద్యుత్తు, పవన విద్యుత్తు మరియు అనుబంధ రంగాలలో విద్యుత్తును తయారు చేస్తున్నటువంటి పరిస్థితులలో శిక్షణ కూడా ఇవ్వవలసినటువంటి అవసరం మన రాష్ట్రంలో ఉంది. విద్యుత్తు శిక్షణ ఇచ్చేందుకు మనకు ఒక యూనివర్సిటీ ఉంటే బాగుంటుందని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆలోచన చేశారు.

ఎనర్జీ యూనివర్సిటీ మాత్రమే కాకుండా ప్రతి రంగంలో వాటర్ రిసోర్సెస్‌లో ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేశారు, లాజిస్టిక్ మీద ఒక యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. స్పోర్ట్స్ మీద ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని యూనివర్సిటీలను ఇవ్వడం జరిగింది. అటువంటి సమయంలో పవన విద్యుత్తు, సౌర విద్యుత్తు సామర్థ్యాన్ని పెంచడంతో మన రాష్ట్రం ఎక్కువ వాటాదారులుగా ఉండటం వల్ల మన రాష్ట్రంలో ఇటువంటి యూనివర్సిటీని పెట్టుకుంటే దీని వల్ల చాలా ఉపయోగాలు ఉంటాయి. వీటికి ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. ఈనాడు బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే, వారే మనకు కొంత డబ్బులు పంపిస్తారు.

అధ్యక్షా, ఈనాడు రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీని, విండ్ ఎనర్జీని మనము పెట్టాము. వారు కూడా కొంత డబ్బులు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అందుకే ఇక్కడ యూనివర్సిటీ పెట్టాలని నిర్ణయించాము. యూనివర్సిటీని మనం పెడితే సుమారుగా ఆరు కోర్సులు వస్తాయి. 1) Department of Wind Energy; 2) Department of Solar Energy; 3) Department of Sustainability & Environment; 4) Department of Thermal Energy; 5) Department of Transmission & Distribution; and 6) Department of Energy Storage. ఈ ఆరు శాఖలతో కలిసి ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేసుకొంటే, ఇందులో1,400 నుండి 1,500 మంది విద్యార్థులు చదువుకోవడానికి అవకాశం ఉంటుంది. దీనిని రాయలసీమలోని అనంతపురం జిల్లాలో పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. 150 నుంచి 200 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడానికి అంగీకరించింది. దీనికి రూ.350 కోట్ల నుండి రూ.450 కోట్ల పెట్టుబడి అవుతుంది. అందుకు అవసరమైన నిధులు కేంద్రప్రభుత్వం ఇస్తుంది. కర్నూలు జిల్లాలో సోలార్ పార్కు ఏర్పాటు చేస్తున్నాము. వారు కూడా కొంత సహాయం చేస్తారు. అందరి దగ్గరి నుండి డబ్బు వసూలు చేసి యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని అనుకున్నాము. మన రాష్ట్రంలో విద్యుత్తు మీద బాగా అవగాహన ఉన్నటువంటి విద్యార్థులు బయటి రాష్ట్రాలలో ఎక్కువగా చదువుకొంటున్నారు. మన రాష్ట్రంలోనే యూనివర్సిటీని పెట్టుకొంటే మన విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవసరం లేకుండా మనమే శిక్షణ ఇచ్చే అవకాశం ఉంటుంది. తద్వారా మన శక్తిని ప్రపంచానికి చాటడానికి కూడా ఈ విశ్వవిద్యాలయం ఉపయోగపడుతుంది ఇంత మంచి బిల్లును తీసుకొచ్చాము కాబట్టి అందరూ కలసికట్టుగా దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఇది చాలా మంచి ప్రాజెక్టు. ఇలాంటి కోర్సులను పెట్టేటప్పుడు ఈ కోర్సులకి, ఆ విశ్వవిద్యాలయాలకి, విద్యుత్ రంగ పరిశ్రమలకి మధ్య అనుసంధానం లేకపోయినట్లయితే ఇందులో చదువుకునే విద్యార్థులకి ఉద్యోగాలు వచ్చే అవకాశం లేకుండా పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే మనం చాలా యూనివర్సిటీలను పెట్టాము. ఆ యూనివర్సిటీల నుండి చాలామంది విద్యార్థులు డిగ్రీ కోర్సు పూర్తి చేసుకొని ఉన్నారు. చాలా రోజుల నుండి మనం నిరుద్యోగ సైన్యాన్ని తయారు చేస్తున్నామని అనుకొంటున్నాము. రాష్ట్రానికి సంబంధించినంతవరకూ ఎనర్జీ యూనివర్సిటీ చాలా అద్భుతమైన అవకాశం.

అధ్యక్షా, ఈ యూనివర్సిటీ విద్యను బోధిస్తూ నిపుణులను తయారు చేస్తూ ఉండే విధంగా కాకుండా యూనివర్సిటీని ఏ విధంగా పరిశ్రమలకు, విద్యుత్ రంగ సంస్థలకు అనుసంధానం చేయాలి. ఆ యూనివర్సిటీ నిర్వహణలో కూడా పరిశ్రమలకి, విద్యుత్ రంగ సంస్థలకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉండే విధంగా లింకేజి ఉండాలని నేను అభిప్రాయపడుతున్నాను. దీనిని ప్రారంభించిన సందర్భంలో పరిగణనలో పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గుండుమల తిప్పేస్వామి : అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ఎనర్జీ విశ్వవిద్యాలయం పెట్టడానికి అవకాశం ఇచ్చినటువంటి మన ప్రియతమ నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. అచ్చెన్నాయుడు : అధ్యక్షా, శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పినట్లుగా ఇంజనీరింగు కళాశాలల నుంచి చాలామంది విద్యార్థులు బయటికి వస్తున్నారు. వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిచవలసిన అవసరం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అందుకే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు సిస్టమ్ మొత్తాన్ని మార్చి చదువుకున్న తరువాత ఏ విద్యార్థి కూడా బయట ఉండటానికి వీలు లేదు, వారు స్వయం ఉపాధి చేసుకొని బ్రతకాలి, లేకపోతే ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలు వారు మన దగ్గరికి వచ్చి చదువుకున్న విద్యార్థులను తీసుకువెళ్లేటువంటి అవసరం ఉంది. కాబట్టి మీరు చెప్పిన సిస్టమ్ ఏదైతే ఉందో యునివర్సిటీకి, మన రాష్ట్రంలో ఉన్న సంస్థలకి అనుసంధానం చేయడమే కాకుండా మన ప్రభుత్వం నుండి ఒక ఏజెన్సీని పెట్టి చదువుకున్న ఏ విద్యార్థి కూడా ఖళీగా లేకుండా వారికి ఏదో ఒక దానిలో ఉద్యోగ అవకాశం కల్పించేలా రూపొందించాము. తప్పనిసరిగా సభ్యులు చెప్పిన విషయాన్ని గమనించి ఆచరిస్తామని తెలియజేస్తున్నాము.

MR. CHAIRMAN: The question is:

“That the Andhra Pradesh Energy University Bill, 2017" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 43, Schedule, Clause- 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 to 43, Schedule, Clause-1, Enacting Formula & Long Title do stand part of the Bill.”

(PAUSE)

The motion was carried and Clauses 2 to 43, Schedule, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ATCHANNAIDU (HON'BLE MINISTER FOR LABOUR, OFFICIATING ON BEHALF OF THE HON’BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Energy University Bill, 2017 be passed.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh Energy University Bill, 2017 be passed.”

(PAUSE)

The motion was carried and the Bill was passed.

మ.12.40

**L.A. BILL NO.7 OF 2017**

MR. CHAIRMAN: I request the Minister for Labour & Employment to move the motion for taking into consideration the Andhra Pradesh Andhra Pradesh Logistics University Bill, 2017 (L.A. Bill No.7 of 2016).”

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the Leave be granted to introduce the Andhra Pradesh Andhra Pradesh Logistics University Bill, 2017 (L.A. Bill No.7 of 2016)."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Leave be granted to introduce the Andhra Pradesh Andhra Pradesh Logistics University Bill, 2017 (L.A. Bill No.7 of 2016)."

The Motion was adopted and the Bill was introduced. Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, లాజిస్టిక్ రంగంలో సరకుల రవాణా నిలువ మరియు సరఫరా యాజమాన్యపు రంగంలో అకడమిక్ కోర్సులు, శిక్షణ పరిశోధన మరియు కన్సల్టెన్సీ సేవల అభివృద్ధి ప్రోత్సాహం, ప్రాచుర్యం గురించి ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లాజిస్టిక్ యూనివర్శిటీ ఏర్పాటు చేయడం వలన లాజిస్టిక్ మరియు అనుబంధ రంగాలలో ప్రపంచ స్థాయి విద్యా పరిశోధన మరియు శిక్షణ అందించుటకు ఈ బిల్లు చాలా ఉపయోగపడుతుంది. మన ఆంధ్రప్రదేశ్‌కు సుదీర్ఘమైన 970 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. ఇప్పటికే దేశంలోనే పేరొందిన పోర్టులు మనకు రెండు మూడు ఉన్నాయి. కృష్ణపట్నం, విశాఖపట్నం పోర్టులు ఉన్నాయి. మరలా మచిలీపట్నంలో రెండు పోర్టులు వస్తున్నాయి. శ్రీకాకుళంలో భావనపాడు పోర్టు వస్తుంది. ఇటువంటి పరిస్థితులు మన రాష్ట్రంలో ఉన్నప్పుడు దీని మీద కూడా ఇక్కడ ఉన్న విద్యార్థులకు మనం శిక్షణ ఇవ్వవలసిన అవసరం ఉంది. దీని మీద కూడా ఎక్కువగా విద్యార్థులను తయారు చేయవలసిన అవసరం ఉందనే ఉద్దేశంతోనే దీనిని ప్రత్యేకంగా యూనివర్శిటీ రూపంలో తీసుకురావడం జరిగింది. దీనిలో 5 శాఖలు, 4 కార్యాలయాలు ఉండేలా ఈ యూనివర్శిటీని ఏర్పాటు చేశాం. ఈ 5 శాఖలు, నౌకా, నిర్మాణ లాజిస్టిక్ శాఖను పెడుతున్నాము. వైమానిక లాజిస్టిక్ శాఖ అని ఎందుకు పెడుతున్నామంటే మీకు తెలుసు మన రాష్ట్రంలో ఉన్నన్ని ఎయిర్‌పోర్టులు ఎక్కడా లేవు. ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్ పోర్టులు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఈ మధ్యలోనే రెండు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు విశాఖపట్నం జిల్లా భోగాపురంలో ఒకటి కర్నూలు జిల్లా ఓర్వకల్లులో మరొకటి ఏర్పాటు చేశాం. ఇంకా రెండు మూడు ఎయిర్ పోర్టులను తీసుకురావడానికి మనం ప్లాన్ చేస్తున్నాము. మన రాష్ట్రంలో ఎక్కువగా విమానాశ్రయాలు ఉన్నాయి. పోర్టులలో ఏవిధంగా అభివృద్ధి జరుగుతుందో అదే విధంగా వీటిని అభివృద్ధి చేయడానికి దానికి అవసరమైనటువంటి అనుబంధ రంగాలలో తర్ఫీదు ఇవ్వవలసిన అవసరం ఉంది కాబట్టి, వైమానిక లాజిస్టిక్ శాఖను కూడా ఒకటి ఏర్పాటు చేస్తున్నాము. దీనితో పాటు భూఉపరితల రవాణా లాజిస్టిక్ శాఖను ఒకటి, గోదాములు మరియు నిల్వ శాఖ ఒకటి, మేనేజ్‌మెంట్ అధ్యయనంలు మరియు అంతర్జాతీయ వ్యాపారానికి సంబంధించి ఒక శాఖను కలిపి ఈ 5 శాఖలతో మొదట ఈ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిస్తున్నాము. ఇందులో 4 కార్యాలయాలు ఉంటాయి. ఒకటి ఇన్‌క్యుబేషన్ మరియు entrepreneurship ఏర్పాటు చేస్తున్నాము. పరిశోధనా కార్యాలయం ఒకటి, పరిశ్రమలు, అకడమిక్ లింకేజ్ కార్యాలయం ఒకటి అదే విధంగా చాలా అవసరమైనది, ముఖ్యమైనది స్కిల్ డెవలప్‌మెంట్‌ను కూడా ఇందులో ఏర్పాటు చేశాం. ఈ రోజు దేశంలో ప్రధానమంత్రి గారు, రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి గారు ఎక్కువగా ఈ స్కిల్స్‌ను ప్రమోట్ చేయాలని మాట్లాడుతున్నారు. మన దగ్గర చదువుకున్న ప్రతి విద్యార్థి కూడా కోర్సు పూర్తయిన తంవాత బయటకు వచ్చి ఖాళీగా ఉండడానికి వీలు లేదు. వారికి వెంటనే స్కిల్ డెవలప్‌మెంట్‌లో తర్ఫీదు ఇచ్చి వారి కాళ్ల మీద వారు నిలబడడంతోబాటు గాని, ఇతర దేశాలలో స్థిరపడడానికి చాలా ఉపయోగపడుతుందనే ఉద్దేశంతోనే స్కిల్ డెవలప్‌మెంటును తీసుకొచ్చి ఈ 5 శాఖలు 4 కార్యాలయాలతో లాజిస్టిక్ యూనివర్శిటీని పెట్టాలని నిర్ణయించాము. ఇప్పుడే చెప్పాము ఎనర్జీ యూనివర్శిటీను రాయలసీమలోని అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేశాం. ఈ లాజిస్టిక్ యూనివర్శిటీలో సుమారుగా 1,300 నుండి 1,400 మంది విద్యార్థులు చదువుకోవడానికి అవకాశం కల్పించాము. ప్లేస్ అయినటువంటి కాకినాడలో దీనిని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఎందుకంటే

శ్రీకాకుళం నుండి గాని, నెల్లూరు వరకు కాకినాడ సెంటర్ ప్లేస్ అవుతుంది కాబట్టి, అక్కడ ఈ లాజిస్టిక్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తే బావుంటుందని నిర్ణయించడం జరిగింది. దీనికి సుమారు 75 నుండి 100 ఎకరాల వరకూ స్థలం అవసరం ఉంటుంది. ఇప్పటికే కలెక్టర్ గారికి చెప్పడం వలన స్థలా గుర్తించారు. ఈ యూనివర్శిటీ పెట్టడానికి రూ.300 నుండి రూ.350 కోట్లు అవసరం ఉంటుంది. ఈ రోజు మనం బిల్లు పాస్ చేసిన తరువాత కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే పూర్తి సహాయాన్ని అందించి, నిధులు విడుదల చేయడానికి వారు సిద్ధంగా ఉన్నారు. కాబట్టి, మనం బిల్లు పాస్ చేసి పంపిస్తే రూ.300 నుండి రూ.350 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది. ఒక వేళ ఏమైనా నిధులు తగ్గితే మన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరుగుతుంది. మన రాష్ట్రంలో కొత్తగా ఏర్పడినటువంటి పోర్టులు ఉన్నాయి. వాటి నుండి కొంత నిధుల్ని సేకరించి ఈ యూనివర్సిటీ పెట్టడానికి అవకాశం ఉంటుందని చెప్పి ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. ఇది భవిష్యత్తు తరాల వారికి చాలా ఉపయోగకరమైనటువంటి విశ్వవిద్యాలయం. ఏ రాష్ట్రంలో ఎవరికీ ఇలాంటి ఆలోచన రాలేదు. మన ముఖ్యమంత్రి గారు ఆలోచించి ప్రతి దానికి ఒక విశ్వవిద్యాలయం ఉండాలని, ప్రతి రంగంలోనూ ఆంధ్రప్రదేశ్ నుండి విద్యార్థులు తయారు కావాలని, దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ముందు ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆంధ్రప్రదేశ్‌ను చూసి నేర్చుకోవాలనే ఉద్దేశంతో ఇన్ని విశ్వవిద్యాలయాలను తీసుకురావడం జరిగింది. అందులో భాగంగానే ఈ లాజిస్టిక్ యూనివర్సిటీని కూడా మనం ఏర్పాటు చేస్తున్నాము. ఇది కూడా ఒక మంచి యూనివర్సిటీ. దీనిని కూడా అందరూ హర్షధ్వానాల మధ్య ఈ బిల్లును ఆమోదించవలసిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఓర్వకల్లు ఎయిర్ పోర్టు అన్నారు ?

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు టెండర్లను పిలిచాము. గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గర టైము తీసుకోవాలి. మీ నియోజక వర్గానికి హుస్సేనాపురంకూడా నేను వెళ్లాను. దాని ప్రక్కనే ఈ ఎయిర్ పోర్టు ఉంది. ఎందుకంటే మనకు ఈ మధ్య కాలంలో ఎం.ఎల్.సి ఎన్నికల నోటిఫికేషన్ రావడం వలన ఫౌండేషన్ వేయడానికి అవకాశం లేదు. అసెంబ్లీ సమావేశాలు ముగియగానే ముఖ్యమంత్రి గారి టైము తీసుకుని ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు కూడా టెండర్లను పూర్తి చేసి ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటాము. మీకు అందరికీ తెలుసు కడపలో కూడా ఒక ఎయిర్ పోర్టు ఉంది. కానీ అక్కడకు విమానాలు ఏమీ రావడం లేదు. ప్రభుత్వమే కొంత వరకూ డబ్బులు ఇచ్చి కొన్ని విమానాలను నడపడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. కడప ఎయిర్ పోర్టును ఆపరేషన్‌లోకి తీసుకురావడం, ఓర్వకల్లు కొత్త ఎయిర్ పోర్టును ప్రారంభించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో ఎయిర్ పోర్టులను వీలైనంత తొందరగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తాము. మనది క్రొత్త రాష్ట్రం అయినప్పటికీ దేశంలోనే మన రాష్ట్రం ఎక్కువగా అభివృద్ధి జరిగింది. విజయవాడ ఎయిర్‌పోర్టు విస్తరణ చూస్తే నేను గాని, మీరు గాని ఎవరూ ఊహించని విధంగా ముఖ్యమంత్రి గారు ఫౌండేషన్ వేశారు. ఇది ఎప్పటికి అవుతుందా అని అనుకున్నాము. కానీ 9 మాసాలలోనే బ్రహ్మాండమైనటువంటి టెర్మినల్ కట్టుకున్నాము. ఈ రోజు జరుగుతున్న గ్రోత్‌కు కూడా చాలా సంతోషిస్తున్నాము. వెనుకబడినటువంటి రాష్ట్రం అని అనుకున్నాము. కానీ, ఈ రోజు దేశంలోనే విమానాశ్రయాలలో ప్రయాణికులు ఉన్నటువంటి గ్రోత్, మన రాష్ట్రంలో, మన విజయవాడలో ఉన్నటువంటి గ్రోత్ ఎక్కడ కూడా లేదు. ప్రస్తుతం ఈ రెండున్నర సంవత్సరాలలో తిరుపత్తి ఎయిర్‌పోర్టుకు కొత్త టెర్మినల్ కట్టుకున్నాం. ఇక్కడ కూడా కొత్త టర్మినల్ కట్టుకున్నాము. భోగాపురం ఎయిర్ పోర్టుకు అన్ని అనుమతులు తెచ్చి భూసేకరణ చేసి దానిని పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాం. వారాంతంలో టెండర్లను పిలిచాము. చాలా మంది అనుకుంటారు. నేను కూడా ఒకప్పుడు అనుకునే వాడిని

అధ్యక్షా, హైదరాబాదులో శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మొదటి సారి 1995 లో ముఖ్యమంత్రి అయ్యారు. నేను కూడా అప్పుడే శాసనసభ్యుడను అయ్యాను. రోజూ ఇవన్నీ చెబుతుంటే ఏమిటి ఇది కలల ప్రపంచం లాగా ఉంది. ఇవన్నీ జరుగుతాయా? హైదరాబాదును ఈ రకంగా తయారు చేయాలి. హైటెక్ సిటీ అంటున్నారు? రోడ్ల వెడల్పు చేయాలంటున్నారు? కొత్తగా ఫైనాన్సియల్ సిటీ అంటున్నారు? సైబరాబాద్ సిటీ అంటున్నారు. రోజూ ముఖ్యమంత్రి గారు ఈ విధంగా మాట్లాడుతున్నారు. ఇది ఏమైనా జరుగుతుందా? మన హయాంలో మనం చూడగలమా అని ఒక విధంగా ఆశ్చర్యం పడేవాళ్లము. ఆనాడు మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముందు చూపుతో ఏదైనా ఒక పని చేయాలంటే దానికి ముందు ఒక సంకల్పం ఉండాలి, ఒక ఆలోచన ఉండాలి, దానికి ఒక కార్యక్రమం ఉండాలి. ఆ కార్యక్రమం చేయడంలో ముఖ్యమంత్రి గారు చాలా కృతనిశ్చయంతో ఉన్నారు కాబట్టి ఆ రోజు హైదరాబాదు నగరాన్ని ప్రపంచంలోనే ఒక మంచి నగరంగా తయారు చేసుకున్నాము. ఈ రోజుకు కూడా ఆంధ్రప్రదేశ్‌ను మరలా దేశంలో ప్రపంచంలో ఒక అగ్రగామి రాష్ట్రంగా తయారు చేయడానికి ఏదో ఒక రంగంలోనే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు. దానిని చాలా మంది విమర్శిస్తుంటారు. అభినందించడానికి, సంతోషపడడానికి చాలా మందికి చేతులు రావు, కాళ్లు రావు, నోరు రాదు. కనీసం చేసిన పనిని అభినందించకపోయినా అడ్డం తగలకుండా, ఇబ్బంది కలిగించకుండా సహకరించమని చాలా సందర్భాలలో చేతులెత్తి మొక్కినా సరే ఫలితం లేకపోతుంది. ఏది ఏమైనా సరే ముఖ్యమంత్రిగారు మేమూ ఎవరైనా ఈ రాష్ట్రానికి ఉపయోగపడే మంచి సలహాలు, ఆలోచనలు ఇస్తే దానిని తీసుకుని ముందుకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఒక వేళ కావాలని ఎవరైనా ఆటంకం కలిగిస్తే అవి పట్టించుకోకుండా రాష్ట్ర అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలన్నీ చేస్తున్నాము. దానికి ప్రతి ఒక్కరిని కూడా సహకరించమని కోరుతూ, ఈ లాజిస్టిక్ యూనివర్సిటీ లాంటి మంచి యూనివర్సిటీని రాష్ట్రంలో తీసుకొచ్చాం కాబట్టి, దీనికి కూడా సహకరించమని తమరి ద్వారా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

మ. 12.50

MR. CHAIRMAN: Now, the question is:

“That the Andhra Pradesh Andhra Pradesh Logistics University Bill, 2017 (L.A. Bill No.7 of 2017) (As passed by A.P. Legislative Assembly)” be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 43, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

“That Clauses 2 to 43, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 to 43, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for Labour & Employment to move the Motion for passing the Bill.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Andhra Pradesh Logistics University Bill, 2017 (L.A. Bill No.7 of 2017) be passed”

అధ్యక్షా, ఇంత వరకు ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టవలసిన బిల్లులు తీసుకున్నాము. నా శాఖకు సంబంధించి ఒక చిన్న బిల్లు ఉంది. ఇది కూడా అయిపోతే, నా బిల్స్ అన్నీ అయిపోతాయి. ఈ బిల్లు పాస్ అవుతూనే అది కూడా తీసుకుందాము.

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Andhra Pradesh Logistics University Bill, 2017 (L.A. Bill No.7 of 2017) be passed"

(PAUSE)

The motion was carried and the bill was passed.

**L.A. BILL NO.11 OF 2017**

MR. CHAIRMAN: I request the Minister for Labour & Employment to move the motion for taking into consideration the Andhra (Issuance of Integrated Registration and Furnishing of combined returns under various Labour Laws by certain establishments) (Amendment) Bill, 2017 (L.A. Bill No.11 of 2017)."

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the Leave be granted to introduce the Andhra Pradesh Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of combined returns under various Labour Laws by certain establishments) (Amendment) Bill, 2017 (L.A. Bill No.11 of 2017)."

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Leave be granted to introduce the Andhra Pradesh Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of combined returns under various Labour Laws by certain establishments) (Amendment) Bill, 2017 (L.A. Bill No.11 of 2017)."

The Motion was adopted and the Bill was introduced. Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, కొత్తగా ఏర్పడినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త పరిశ్రమల స్థాపన కొరకు మరియు ఉన్న పరిశ్రమలకు లైసెన్సులు జారీ చేసే ప్రక్రియని సరళతరం చేయడమే లక్ష్యంగా ఈ రోజు మనం ఈ సవరణ బిల్లును తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని పరిశ్రమలకు, వాణిజ్య మరియు వ్యాపార సంస్థలకు అన్ని కార్మిక చట్టాల క్రింద ఏకకాలంలో ఒకే అప్లికేషన్ ద్వారా మూడు సంవత్సరాలకు ఒకసారి రిజిస్ట్రేషను లేదా లైసెన్సులు జారీ చేయడం మరియు అన్ని కార్మిక చట్టాల క్రింద ఏకకాలంలో ఒకే అప్లికేషన్ ద్వారా వార్షిక రిటర్నులు దాఖలు చేయడం కోసం మనం ఈచట్టం తీసుకువచ్చాము. ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి Andhra Pradesh Integrated Registration Act, 2015 ద్వారా కొన్ని సంస్థలు వచ్చాయి. ఇప్పుడు రిజిస్ట్రేషన్ మరియు లైసెన్సు పొందడానికి వీలుగా క్రింద తెలుపబడినటువంటి 6 కార్మిక చట్టాలు మనం మొదటి షెడ్యూల్‌లో పొందుపరిచాము. అవేమంటే – ఆంధ్రప్రదేశ్ దుకాణాలు మరియు సంస్థల చట్టం, 1998, మోటారు రవాణా కార్మికుల చట్టం, 1961, కాంట్రాక్టు కార్మికుల చట్టం, 1970, అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టం, 1979, భవన నిర్మాణ కార్మికుల చట్టం, 1996, గ్రాట్యుటీ చెల్లింపుల చట్టం, 1972 ఈ చట్టాలన్నింటినీ మనం ఒక దగ్గరకు తీసుకువచ్చాము. గతంలో వివిధ చట్టాలుండటం వల్ల ఒక సంవత్సరంలో ఒకసారి ఒక లైసెన్సు రెన్యువల్ చేసుకుంటే, ఇంకోసారి ఇంకొక లైసెన్సు రెన్యువల్ చేసుకోవాల్సి వచ్చి గందరగోళం ఉండేది. ఈసారి ఆ కన్‌ఫ్యూజన్ అవసరం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పరిశ్రమలు గానీ, షాపులు గానీ, ఎస్టాబ్లిష్‌మెంట్స్‌గానీ అన్నీ కూడా మూడు సంవత్సరాలకు ఒకేసారి లైసెన్సులు పొందడం గానీ, రిటర్నులు కూడా ఒకేసారి సబ్మిట్ చేయడానికి ఈ చట్టం చాలా ఉపయోగపడుతుంది. అయితే, ఈ చట్టాన్ని మొన్ననే మనం తీసుకొచ్చాము.

ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాలు చేసింది. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాలని మన దాంట్లో మనం కలుపుకోకపోతే, మళ్లీ పాత పద్ధతే వస్తుంది. మళ్లీ ఎప్పుడో ఒకసారి ఏ సందర్భంలో చేయాలో, ఎక్కడకు వెళ్లాలో తెలియనటువంటి పరిస్థితి వచ్చింది కాబట్టి, మనం ఈ చట్టాలను చేసిన తరువాత, కేంద్ర ప్రభుత్వం 8 చట్టాలను చేసింది. ఆ చట్టాలను కూడా మనం ఇందులో ఇన్‌కార్పోరేట్ చేసి, కేంద్ర ప్రభుత్వ చట్టాలు, మన చట్టాలు ఒకే అప్లికేషన్ క్రిందకు తీసుకువచ్చి, ఒకే రిజిస్ట్రేషన్ క్రిందకి తీసుకువస్తే, ఎవరికీ కష్టముండదు. ప్రతి ఆఫీసుకి  తిరగవలసిన అవసరముండదనే ఉద్దేశంతో మనం ఈ చట్టాలను తీసుకువచ్చాము. కేంద్ర ప్రభుత్వం 8 చట్టాలను తీసుకువచ్చింది. బీడీ మరియు చుట్టల కార్మిక చట్టం, 1966, కనీస వేతనాల చట్టం, 1948, ప్లాంటేషన్స్ లేబర్ చట్టం, 1951, మెటర్నిటీ బెనిఫిట్ యాక్టు, 1961, ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టం, 1987, బోనస్ చెల్లింపుల చట్టం, 1965, బాల కార్మిక నిషేధ చట్టం, 1986, కార్మిక సంఘాల చట్టం, 1926 మొదలైనవి ఈ 8 చట్టాలు. ఈ రోజు ఈ చట్టాలన్నీ రావడం వల్ల మనం ఈ చట్టాల్ని అమెండ్ చేస్తూ ప్రస్తుతం ఈ చట్టం తీసుకురావడం జరిగింది. ఇప్పటివరకు 4 లక్షలకు పైగా సంస్థలు ఈ చట్టం క్రింద ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. ఇంకా 2 లక్షల మంది లైసెన్సులు పొందడానికి అప్లికేషన్లు పెట్టుకుని ఉన్నారు. ఈ చట్ట సవరణ ద్వారా 14 కార్మిక చట్టాల క్రింద వార్షిక రిటర్నులు దాఖలు చేయడానికి, తద్వారా మరింత మంది కార్మికులకు ప్రయోజనాలు కలగడానికి ఈ చట్ట సవరణ ఉపయోగపడుతుంది. అధ్యక్షా, ఇలాంటిది ఏ రాష్ట్రంలో లేదు. సింగిల్ యూనిట్ క్రిందకు తీసుకురావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉంది. చాలా మంది ఈ రోజున మన దగ్గరకు వస్తున్నారు. మీరు ఎలా చేశారో, మేం కూడా చేస్తామని వస్తున్నారు. ఈ చట్టం చాలా ఉపయోగపడుతుంది. చాలా సంతోషం అధ్యక్షా. ఇంతకుముందైతే లేబర్ ఆఫీసర్స్‌కు ఇంకో పని ఉండేది కాదు. ఎవరి మీదన్నా కోపం ఉంటే ఇన్స్పెక్షన్‌కు వెళ్లడం, కేసులు రాయడం ఉండేది. ఈరోజు ఎక్కడా హెరాస్‌మెంట్ లేకుండా, కరప్షన్‌కు అవకాశం లేకుండా, మా ఆఫీసర్లే విజయవాడలో కూర్చుని ఎ.ఎల్.ఓ. ఏ రోజు, ఏ షాపుకు వెళ్లాలి అనేది ఆన్‌లైన్లో పెడుతున్నారు. వారి ఇష్టానుసారం వారు వెళ్లి కూర్చుని ఇన్స్పెక్షన్ చేయడానికి వీల్లేదు. ఇన్స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ గానీ, లేబర్ ఆఫీసర్స్ గానీ ఇష్టానుసారం వెళ్లి కేసులు రాయడం, హెరాస్ చేయడం వంటివన్నీ గతంలో ఉండి లేబర్ డిపార్టుమెంటు అంటే భయపడే పరిస్థితి ఉండేది. ఈ రోజున మొత్తం సిస్టం మార్చి, ఆన్‌లైన్ విధానం తీసుకొచ్చి, ఏ ఒక్కరికీ ఇబ్బంది లేకుండా కొత్త సిస్టం తీసుకురావడం జరిగింది. ఈ చట్టం వల్ల ఇంకా మనకు అనుమతులు సులభతరం కావ్వడానికి, పరిశ్రమలు ఎక్కువగా రావడానికి, షాపులను రెన్యువల్ చేసుకోవడానికి ఈ చట్టం ఉపయోగపడుతుంది కాబట్టి, దీన్ని ఏకగ్రీవంగా అందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, the question is:

"That the Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of combined returns under various Labour Laws by certain establishments) (Amendment) Bill, 2017 (L.A. Bill No.11 of 2017) (As passed by A.P. Legislative Assembly) be taken into consideration. "

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**<u>Clauses 2 & 3, Clause 1, Enacting Formula & Long Title:</u>**

The question is:

"That Clauses 2 & 3, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 & 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for Labour & Employment to move the Motion for passing the Bill.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of combined returns under various Labour Laws by certain establishments) (Amendment) Bill, 2017 (L.A. Bill No.11 of 2017) be passed"

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Andhra Pradesh (Issuance of Integrated Registration and Furnishing of combined returns under various Labour Laws by certain establishments) (Amendment) Bill, 2017 (L.A. Bill No.11 of 2017) be passed".

(PAUSE)

The motion was carried and the bill was passed.

మీ బిల్స్ అన్నీ పాస్ అయ్యాయి.

మ. 1.00

MR. CHIARMAN : We have already communicated for filing of nominations of Dy. Chairman today upto 5.30 p.m. and the election will be at 11-30 a.m tomorrow i.e. on 31-03-2017. Now, I request the Sri K.E. Krishna Murthy, (Dy. Chief Minister & Minister for Revenue) to move the Bill.

**L.A.Bill No.15 of 2016**.

SRI K.E. KRISHNA MURTHY: Chairman Sir, I beg to move:

"That the Leave be granted to introduce the Registration (Andhra Pradesh Amendment) Bill, 2016."

MR. CHIARMAN : Motion moved. Now, the question is:

"That the Leave be granted to introduce the Registration (Andhra Pradesh Amendment) Bill, 2016."

The Motion was adopted and the Bill was introduced. Now, the Minister for Revenue, may explain the salient features of the Bill.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, ఇది చాలా మంచి బిల్లు. కొంతమంది స్వార్థపరులు అమ్మిన భూమిని తిరిగి వేరే వ్యక్తులకు అమ్ముతున్నారు. దీనివల్ల అమాయకులు చాలా మోసపోతున్నారు. దానిని అరికట్టేందుకు ఈ బిల్లును తీసుకువస్తున్నాము. ఇటీవలి కాలంలో భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. అందువల్ల ఒకే స్థలాన్ని ఎక్కువమందికి అమ్ముతున్నారు. దీనిని అడ్డుకోవడానికి చట్టంలో ఇంతవరకూ నిర్దిష్టమైన ప్రొవిజన్ లేదు. అందుచేత 1908, రిజిస్ట్రేషన్ చట్టం క్రింద సెక్షన్ 22 (బి)ని ప్రతిపాదిస్తున్నాము. ఈ బిల్లు వల్ల ఒకటి కంటె ఎక్కువ రిజిస్ట్రేషన్లను అరికట్టవచ్చు. ఈ సవరణ తీసుకురావడం వల్ల భవిష్యత్తులో డబల్ రిజిస్ట్రేషన్లు ఉండవు. ఈ బిల్లుని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి ప్రోత్సాహంతో రూపొందించాము. ఈ మధ్యకాలంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇటువంటి సవరణ బిల్లును చట్టాన్ని తెచ్చింది. కేంద్రప్రభుత్వం ఆమోదం కూడా దానికి ఉన్నది. ఇంత మంచి బిల్లును సభ ఆమోదించాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, the question is:

" That the Registration (Andhra Pradesh Amendment) Bill, 2016, be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered. There are no amendments to Clauses 2 & 3 Clause-1.

**Clauses 2 & 3, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 & 3, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 & 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K.E. KRISHNA MURTHY: (HON'BLE DY.CHIEF MINISTER & MINISTER FOR REVENUE): Chairman Sir, I beg to move:

" That the Registration (Andhra Pradesh Amendment) Bill, 2016, be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

" That the Registration (Andhra Pradesh Amendment) Bill, 2016, be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A Bill No.13 of 2016**

SRI K.E. KRISHNA MURTHY: Chairman Sir, I beg to move:

"That the Leave be granted to introduce the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Bill 2017."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Leave be granted to introduce the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Bill 2017."

Now, the Minister for Revenue, may explain the salient features of the Bill.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, భూసేకరణలో సముచితమైన నష్టపరిహారం మరియు పారదర్శతకు హక్కు, పునర్నిర్ధారణ చట్టాన్ని కేంద్రప్రభుత్వం 2013లో తీసుకువచ్చింది. అది 2014వ సంవత్సరం నుండి అమలులోకి వచ్చింది. రైతుల భూములను విచక్షణారహితంగా సేకరించడాన్ని నిరోధించి, నష్టానికి గురైన వారికి సరైన నష్టపరిహారం అందించడానికి సామాజిక ప్రభావ మదింపు, ఆహార భద్రత, అధిక నష్టపరిహారం, పునరావాస కల్పన, మరియు భూసేకరణ అవార్డుతోపాటు, పునర్నిర్ధారణ వంటి అవార్డుతో ఈ చట్టం రూపొందించబడింది. అభివృద్ధి కొరకు స్ట్రాటజిక్ ఇంపార్టెన్స్‌తో త్వరగా పూర్తిచేయవలసిన ప్రాజెక్టుల కొరకు భూసేకరణ ప్రక్రియ చాలా ఆలస్యమవుతోంది. మన రాష్ట్రం జూన్, 2014వ సంవత్సరంలో ఏ విధమైన మౌలిక సదుపాయాలు లేకుండా విచక్షణారహితంగా విభజించబడింది. రాజధాని కూడా లేకుండా అన్యాయంగా విభజించారు. అదృష్టవశాత్తు దూరదృష్టిగల ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి కావడం వల్ల, వారి సారథ్యంలో భారత ప్రభుత్వ సహాయంతో మౌలిక సదుపాయాలు, కొత్త రైల్వే లైన్లు, జాతీయ రహదార్ల నిర్మాణం వంటి ప్రాజెక్టులు మంజూరు చేయబడ్డాయి. ఈ ప్రాజెక్టులకు కావలసిన భూమిని అందుబాటులో ఉంచాలి. లేని ఎడల ప్రాజెక్టు వ్యయం పెరిగి, అభివృద్ధి ప్రయోజనాలకు

జాప్యం కలుగుతుంది. ముఖ్యమైన ప్రాజెక్టులకు భూములను సిద్ధంగా ఉంచడంతోబాటు రైతులకు అధిక పరిహారం, పునరావాస కల్పన, పునర్నిర్ధారణ నిబంధనలకు రాజీపడకుండా కేంద్రప్రభుత్వ చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల నష్టానికి గురైన వ్యక్తులకు న్యాయం కల్పించడంతోపాటు, మన రాష్ట్ర అవసరాలను సమకూర్చడంలో సమతుల్యాన్ని పాటించడానికి వీలవుతుంది. దీనివల్ల కొన్ని కీలకమైన ప్రాజెక్టులకు మినహాయింపు కూడా కలుగుతుంది. ఇందులో దేశ రక్షణకు సంబంధించిన ప్రాజెక్టులు, గ్రామీణ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, విద్యుదీకరణ, గృహ నిర్మాణ రంగం, బీదలకు పక్కా ఇళ్లు, ప్రభుత్వం నెలకొల్పే పారిశ్రామిక కారిడార్, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. తాజా సవరణ చేయడం వల్ల రైతులకు పరిహారం, పునరావాసం విషయంలో కలెక్టర్‌కు కన్సెంట్ అవార్డు ఉండేలా ప్రతిపాదించడమైనది. పాత భూసేకరణ చట్టం మేరకు అవార్డు పాస్ చేసిన తరువాత సంబంధిత రైతులు డబ్బు తీసుకోకపోతే కోర్టులో డిపాజిట్ చేయడమవుతుంది. కానీ, ప్రస్తుతం సవరణ బిల్లు ప్రకారం కోర్టులో ఉన్నంతమాత్రాన భూమిని తీసుకోకూడదని నిబంధన లేదు. నూరు ఎకరాలు అంతకంటే ఎక్కువ భూమిని సేకరించే విషయంలో పరిహారంతోబాటు, పునరావాస సహాయం కూడా ప్రకటించాలి. ఆ తరువాతే భూములను స్వాధీనం చేసుకోవాలనే 2013 చట్టం చెబుతోంది. దీనికి మినహాయింపును ప్రతిపాదిస్తూ, 3 ఎకరాల లోపు భూమిని సేకరిస్తే, పరిహారం క్రింద నిర్ణయించిన ధరపై 50 శాతం అదనంగా ఇస్తారు. అంటే 150 శాతం చెల్లింపు జరుగుతుంది. అందువల్ల ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తవుతాయి. పునరావాసం, పునర్నిర్ధారణతో సంబంధం లేకుండా ఈ క్లాజును పెట్టడం జరిగిందని తెలియచేస్తున్నాను. కేంద్ర చట్టంలో సవరణలు చేసే అధికారం పార్లమెంటుకే ఉన్నది. సెక్షన్ 40లో సబ్‌సెక్షన్ (2) ని చేరుస్తూ కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవచ్చు అనే అర్థం వచ్చేలా సవరణను ప్రతిపాదించాము. నిరాధారంగా నిలబడిన నవ్యాంధ్ర రాష్ట్రం పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా, విద్యా పరంగా అభివృద్ధి చెందాలంటే, భారీ రహదార్లు నిర్మించుకోవాలంటే త్వరితగతిన భూసేకరణ అవసరం. అందుకు వెసులుబాటుకోసం 2013, భూసేకరణ చట్టం మౌలిక ఉద్దేశాలకు భంగం కలుగకుండా సవరణ చట్టాన్ని జాగ్రత్తగా రూపొందించాము. ఇది అందరూ ఆహ్వానించదగ్గ చట్టం. దీనిని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, the question is:

"That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Bill 2017, be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered. There are no amendments to Clauses 2 & 8 Clause-1.

**Clauses 2 & 8, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 & 8, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

SRI K.E. KRISHNA MURTHY: (HON'BLE DY.CHIEF MINISTER & MINISTER FOR REVENUE): Chairman Sir, I beg to move:

"That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Bill 2017, be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Bill 2017, be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

మ. 01.10

మిస్టర్ ఛైర్మన్: రెవెన్యూ శాఖకి సంబంధించిన అన్ని బిల్లులు అయిపోయాయా?

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, ఒక చిన్న బిల్లు ఉంది. ఆ బిల్లును కూడా పాస్‌చేస్తే అన్నీ అయిపోతాయి.

(**L.A. Bill No.14 of 2017**)

MR. CHAIRMAN: Mr. K.E. Krishna Murthy, the Dy. Chief Minister will move the Bill.

SRI K.E. KRISHNA MURTHY (HON'BLE DEPUTY CHIEF MINISTER & MINISTER FOR REVENUE ): I beg to move:

"That the Leave be granted to introduce the Andhra Pradesh Dotted Lands (Updation in Re-settlement Register Bill, 2017."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Leave be granted to introduce the Andhra Pradesh Dotted Lands (Updation in Re-settlement Register Bill, 2017."

Now, the Minister for Revenue, may explain the salient features of the Bill.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, చుక్కల భూములు మన రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో ఉన్నాయి. అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, కృష్ణా, చిత్తూరు తూర్పుగోదావరి జిల్లాల్లో ఆ భూములున్నాయి. 1903 సంవత్సరంలో అంటే బ్రిటీషు వారి కాలంలో తొలిసారిగా సర్వే జరిగినపుడు కొన్ని భూముల విషయంలో యజమాని పేరుగానీ, పట్టాదారు పేరుగానీ తెలియనపుడు ఆ భూములను రీసెటిల్‌మెంట్ రిజిస్టరులో చుక్కలు పెట్టి నమోదుచేయడం జరిగింది. అటువంటి భూముల విస్తీర్ణం 24,17,707.64 ఎకరాలు. ఈ భూములను ప్రభుత్వ భూములుగా పరిగణించడానికి వీలులేదు. ఆనాటి నుంచి నేటివరకూ ఈ భూములు త్రిశంకు స్వర్గంలో ఉన్నట్లు ఉన్నాయి. దీనికి పరిష్కారం కోసం మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చొరవ చూపడం వల్ల ఆ భూములకు మోక్షం కలగబోతోంది. మొత్తం 24,17,707.64 ఎకరాల పరిస్థితి ఈ విధంగా ఉంది. 16,73,720.65 ఎకరాల భూమిని పేదలు మరియు ఇతర వర్గాల వారికి అసైన్ చేయడం జరిగింది. 1,84,387 మంది వ్యక్తుల హక్కుభుక్తాలలో 3,41,679.33 ఎకరాల భూమికి ఆధారపత్రాలు కలిగివున్నారు. జిల్లాలో ఈ విషయం పరిష్కారం కావడానికి జిల్లా కలెక్టరు ఛైర్మన్‌గా, జాయింట్ కలెక్టరు లేదా సబ్‌కలెక్టరు గానీ, రెవెన్యూ డివిజనల్ అధికారి మెంబర్లుగా ఉంటారు. అలాగే, సంబంధిత మండల రెవెన్యూ అధికారి కన్వీనర్‌గా ఉంటారు. ఎంతకాలం నుంచో జటిలంగా ఉన్న ఈ సమస్యకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుంది. ఎంతోమంది పేదవారికి ఉపయోగపడే ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా నేను తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, చుక్కలు పెట్టిన భూమితో పాటు డికెటి భూములు కూడా ఉన్నాయి. ఒక్కొక్క వ్యవసాయదారుడు లేక వ్యక్తి అనుభవం క్రింద ఆ భూములు గత 20 లేదా 30 సంవత్సరాల నుంచి సాగులో ఉన్నాయి. రెవెన్యూ రికార్డుల్లో కూడా ఆ భూములు వారి అధీనంలోనే ఉన్నట్లుగా ఉంది. వాటిని కూడా దీనిలో చేరిస్తే బాగుంటుంది. కొన్ని జిల్లాల్లోని కొన్ని మండలాల్లో ఆ విధంగా చుక్కలు పెట్టారు. మరికొన్ని మండలాల్లో డికెటి భూములనేవి ఉన్నాయి. ఆ భూములను కూడా

పరిశీలించి ఈ బిల్లుతోనే చేర్చితే బాగుంటుందని నా అభిప్రాయం. ఎందుకంటే, ఆ భూములు వివాదాలకు గురవుతున్నాయి. They are at the mercy of the Revenue Officers. అటువంటి భూములను కూడా క్లాసిఫై చేసి ఈ బిల్లులో చేర్చినట్లయితే బాగుంటుంది. ఈ భూములు రెండు, మూడు తరాలు మారినా అదేవిధంగా ఉన్నాయి. దయచేసి ఆ భూములను కూడా ఈ బిల్లులో చేర్చవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, 2012వ సంవత్సరానికి ముందు భూములు ఎవరి స్వాధీనంలో ఉన్నాయో, వాటన్నింటినీ తప్పనిసరిగా పరిశీలిస్తాము. దాదాపు 30 లేదా 40 సంవత్సరాల నుంచి ఉన్న ఈ భూముల పరిస్థితి గురించి కూడా పరిశీలించి గౌరవసభ్యులు శ్రీ ఉమ్మారెడి వెంకటేశ్వర్లు గారి సూచన ప్రకారం అవన్నీ కూడా తప్పనిసరిగా సెటిల్‌మెంట్ చేయడానికి తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్ (శాసనసభా నియోజకవర్గం): అధ్యక్షా, సుమారు 24 లక్షల ఎకరాల భూములను పేదలకు అంకితం చేసే ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. అదేవిధంగా, కొన్ని జమీందారీ భూములు, కంపెనీ భూములు కూడా ఉన్నాయి. తరతరాలుగా అక్కడుండే స్థానికులు, పేదవారు రెండేసి ఎకరాలు, మూడేసి ఎకరాలను సాగుచేసుకుంటున్నారు. వాటిని సెటిల్‌మెంట్ చేసి ఆ భూమిపై వారికి పట్టాలిచ్చి వారు హక్కుభుక్తం కలిగివుండే విధంగా చేసినట్లయితే బాగుంటుంది. హక్కుభుక్తం లేకపోవడం వల్ల ఆ భూములను వారి పిల్లలకు కూడా వారు బదిలీ చేయలేకపోతున్నారు. అంతేగాక, ఆ భూములపై బ్యాంకు లోన్లు తీసుకోవడానికి కూడా ఇబ్బందికరంగా ఉంది. కాబట్టి జమీందారీ భూములు, కంపెనీ భూములను కూడా దృష్టిలో ఉంచుకుని ఆ భూములు ఎవరి సాగులో అయితే ఉన్నాయో, వారికి ధారాదత్తం చేయడం కోసం ప్రభుత్వం ఆలోచించవలసిందిగా నేను తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, 1,80,387 మంది వ్యక్తుల హక్కుభుక్తాలలో 3,41,679 ఎకరాల భూమికి ఆధారపత్రాలు ఉన్నాయి. ఇది మాకు వచ్చిన సమాచారం. కానీ, సభ్యులు శ్రీ మహ్మద్ అహ్మద్ షరీఫ్ గారు చెప్పినట్లు, ఇంకా ఎవరైనా సరే అటువంటి హక్కును కలిగిన రైతులుంటే వారు వెంటనే జిల్లా కలెక్టరు గారిని సంప్రదించవచ్చు. కలెక్టరు గారికి ఒక దరఖాస్తును ఇచ్చినట్లయితే దానిని కూడా పరిశీలించడం జరుగుతుంది. అటువంటి కేసుల కోసం ఒక కమిటీని ఏర్పాటుచేశాము. దరఖాస్తు ఇచ్చిన 30 రోజులలోగా ఆ కమిటీ సెటిల్‌మెంట్ చేయడానికి సిద్ధంగా ఉందని నేను తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: చాలా కాలం నుంచి సాగులో ఉన్న భూముల గురించి వారు అడిగారు.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, అటువంటి భూముల గురించి ఎవరైనా కమిటీకి దరఖాస్తు చేసినట్లయితే ఆ కమిటీ నివేదిక వచ్చిన వెంటనే సెటిల్ చేయడం జరుగుతుంది.

MR. CHAIRMAN: Now, the question is:

"That the Andhra Pradesh Dotted Lands (Updation in Re-settlement Register Bill, 2017, be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered. There are no amendments to Clauses 2 to 13, Clause-1.

**Clauses 2 to 13, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 13, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 13, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K.E. KRISHNA MURTHY: (HON'BLE DY.CHIEF MINISTER & MINISTER FOR REVENUE): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Dotted Lands (Updation in Re-settlement Register Bill, 2017, be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Dotted Lands (Updation in Re-settlement Register Bill, 2017, be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

డాక్టర్ కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, సభ్యులందరికీ ఉగాది శుభాకాంక్షలు. నూతన సభ్యులందరినీ నేను ఈ సభలోకి ఆహ్వానిస్తున్నాను.

మ. 01.20

**L.A. BILL No.10 OF 2017:**

DR. KAMINENI SRINIVAS (HON'BLE MINISTER FOR HEALTH): Chairman Sir, I beg to move:

"That leave be granted to introduce The Dentist (Andhra Pradesh Amendment) Bill, 2017."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That leave be granted to introduce The Dentist (Andhra Pradesh Amendment) Bill, 2017."

The Motion was adopted and the Bill was introduced. Now, the Minister may explain the salient features of the Bill.

డాక్టర్. కామినేని శ్రీనివాస్: ఇది ఆంధ్రప్రదేశ్ డెంటిస్ట్ యాక్ట్. 1997లో ఎలక్టు అయినవారు ఇప్పటిదాకా ఉంటున్నారు. అదే సభ్యులు కంటిన్యూగా ఉండకుండా టర్మ్ ఆఫ్ ఆఫీస్ అని అయిదు సంవత్సరాలు మాత్రమే ఉండేవిధంగా చేయడానికి అమెండ్‌మెంట్ తీసుకొచ్చాము. ఇది చాలా చిన్న అమెండ్‌మెంట్.

MR. CHAIRMAN: The question is:

"That The Dentist (Andhra Pradesh Amendment) Bill, 2017" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clause 2, Clause- 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clause 2, Clause-1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and Clause 2, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

DR. KAMINENI SRINIVAS (HON'BLE MINISTER FOR HEALTH): Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2017 be passed.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That The Dentist (Andhra Pradesh Amendment) Bill, 2017 be passed.”

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A. BILL No.11 OF 2016:**

SRI PRATHIPATI PULLA RAO (HON'BLE MINISTER FOR AGRICULTURE): Chairman Sir, I beg to move:

“That leave be granted to introduce Acharya N.G. Ranga Agricultural University (Amendment) Bill, 2016.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That leave be granted to introduce Acharya N.G. Ranga Agricultural University (Amendment) Bill, 2016.”

The Motion was adopted and the Bill was introduced. Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, వ్యవసాయ పట్టభద్రులకు అవసరమైన మానవశక్తిని దృష్టిలో ఉంచుకుని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం తాత్కాలిక గుర్తింపుతో ప్రైవేటు వ్యవసాయ కళాశాలల స్థాపనకు అనుమతినివ్వదలిచింది. మానవశక్తి అంచనాలకు సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేయడమైంది. ఈ కమిటీ ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులు వ్యవసాయ కోర్సులు అభ్యసించడానికి పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, తమిళనాడుకు వెళ్తున్నారని నిర్ధారణ చేసింది. ప్రస్తుత ప్రభుత్వ వ్యవసాయ కళాశాలల నుంచి సంవత్సరానికి 500మంది వ్యవసాయ పట్టభద్రులు బయటకు వస్తున్నారు. కానీ ఇది ఏ మాత్రమూ సరిపోవడంలేదు కనుక ఎక్కువ వ్యవసాయ కళాశాలలు నెలకొల్పాల్సిన అవసరముందని కమిటీ సిఫార్సు చేయడం జరిగింది. తదనుగుణంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ గుర్తింపుతో ప్రైవేటు కళాశాలల స్థాపనకై ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ చట్టంలో తగు సవరణ చేయవలసిందిగా కోరడమైంది. సంబంధిత సెక్షన్లను సవరణ చేస్తూ ఆర్డినెన్స్ 3, తేది.17-10-2016 ద్వారా జారీ చేయడం జరిగింది. విశ్వవిద్యాలయ మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా అవసరమైన సదుపాయాలున్న పేరుపొందిన విద్యాసంస్థలను నడుపుతున్న సొసైటీలు, ఎన్.జి.ఓలు, సంస్థలనుండి దరఖాస్తులు ఆహ్వానించడమైంది. వీటిలో ఆరు వ్యవసాయ కళాశాలలకు కూడా తాత్కాలిక గుర్తింపునివ్వడం జరిగింది.

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, ఈ బిల్లుకు ఆమోదం తెలపడానికి అభ్యంతరమేమీ లేదు కానీ ఇది ఒక నూతన ఒరవడి. అగ్రికల్చర్, వెటర్నరీ సైన్సెస్‌ను ప్రైవేటు విద్యాసంస్థలకు అప్పుడప్పుడాన్ని నూతనంగా ప్రవేశపెడ్తున్నారు. అంతకుముందు సాంకేతికత విజ్ఞానానికి సంబంధించిన బి.టెక్, ఇంజనీరింగ్ విద్యను ప్రైవేటు సెక్టార్‌లో ఇస్తే ఆ కళాశాలలు పెరిగి కొన్ని వందలయ్యాయి. అయితే చాలా సంస్థల్లో అర్హతకలిగిన సిబ్బంది లేకపోవడంవల్ల, ఆ సంస్థల్లో చదివిన పట్టభద్రులు మంచి విద్య పొందకపోవడంతో నిరుద్యోగులుగా ఉన్నారు. ఇంజనీరింగ్ కళాశాలనుంచి బయటకు వస్తున్న

పట్టభద్రులలో 12 శాతం మందికి మాత్రమే ఉద్యోగాలు దొరుకుతున్నాయి. మిగతా 88శాతం మంది నిరుద్యోగులుగా ఉన్నారు.

మీరు కొత్త ఒరవడితో నెలకొల్పుతున్న వ్యవసాయ కళాశాలల్లో మంచి టీచింగ్‌తోపాటు, పరిశోధన అవకాశాలను కల్పిస్తేనే మనుగడ సాధించగలవు. ట్యుటోరియల్ సంస్థల్లాగా ఏదో ఒక సిబ్బందిని పెట్టి చదువుచెప్తే సరిపోదు. అవసరమైన భూములు, రీసెర్చ్ యాక్టివిటీ ఉండాలి. రీసెర్చ్ బెనిఫిట్స్, రీసెర్చ్ జనరేషన్ అంతా మళ్ళీ రైతుల దగ్గరకు తీసుకెళ్ళి ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీ కూడా జరగాలి. ఇవాళ నెలకొల్పుతున్న చాలా కళాశాలలు రాబడికోసం ఆలోచిస్తున్నాయేకానీ దేశానికి అవసరమైన అర్హత కలిగిన సైంటిస్టులను తీసుకురావడానికి ఆలోచించడంలేదు. నేను వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చదువుకుని అక్కడే పనిచేశాను. ఆ విశ్వవిద్యాలయాలలో మంచి సిబ్బంది ఉంటే విజ్ఞాన సముపార్జనకు ఆన్ డెప్యుటేషన్‌పై విదేశాలకు పంపించి వాళ్ళకు ఇక్కడ జీతాలిచ్చేవారు. అలా వెళ్ళిన వారు నూతన విద్యార్హతలను సంపాదించుకుని దేశానికి ఉపయోగపడే సైంటిస్టులుగా తయారయ్యేవారు. అలాంటి క్లాజు మీరు పెట్టిన బిల్లులో ఉందేమోనని చదివాను. కానీ ఎక్కడా లేదు.

అదేవిధంగా, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన నిబంధనల్లో equitable access to quality education అని అన్నారు. అలా అన్న తరువాత నాణ్యమైన విద్య ఎక్కడుంది. నాకు తెలిసి మీరు ఇచ్చినటువంటి అయిదారు కళాశాలల్లో పదవీవిరమణ చేసిన సిబ్బంది ఎక్కడున్నారో అని వాళ్ళకోసం వెతుకుతున్నారు. లేకుంటే కొత్తగా వచ్చిన పట్టభద్రులను వాళ్ళు నియమించుకుంటున్నారు. ఆ కళాశాలల ముఖ్యోద్దేశం ఆదాయం సంపాదించడమేకానీ అర్హత కలిగిన సిబ్బందిని నియామకం చేయడంలేదు. ఈ అర్హత కలిగిన అధ్యాపకులు కావాలంటే పంటభూములు కూడా ఉండాలి. దానిని ఏ విధంగా నిర్ధారిస్తున్నారో తెలియదు.

అలాగే, మేము చదువుకునేటప్పుడు ప్రతి విద్యార్థికి ఒక అర ఎకరం పొలం ఇచ్చి, స్వంతంగా వ్యవసాయం చేయడానికి అవసరమైన సరంజామా అంతా సరఫరా చేసి వ్యవసాయం చేయమనేవారు. దుక్కులు దున్నడం దగ్గర్నుంచి విత్తనాలు వేయడం, నాట్లు వేయడం చేసేవాళ్ళం. మీకు నేను ఈ విషయం ఎందుకు చెప్తున్నానంటే, మీరు ఇస్తున్న ప్రైవేటు వ్యవసాయ కళాశాలల్లో అవసరమైన వ్యవసాయ భూములు ఉంటేనే వాటిని నడపాల్సి ఉంటుంది. వ్యవసాయ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు మనుగడ సాధించాలంటే ల్యాబ్ టు ల్యాండ్, ల్యాండ్ టు ల్యాబ్ ప్రోగ్రాం మీరు విధిగా చేయాలి. అంతేగాకుండా, కళాశాలలో పొందిన విజ్ఞానాన్ని రైతులవద్దకు తీసుకువెళ్ళే విధంగాను, ఏదైనా సమస్య ఉంటే వాటిని మళ్ళీ రీసెర్చ్ లేబరేటరీలద్వారా పరిష్కారమయ్యే విధంగానూ చేసే సామర్థ్యం కలిగిన వారిగా ఆ విద్యార్థులను తయారుచేయాలి. మీరు చెప్పిన దాంట్లో ఎక్కడా కూడా ఆ విధంగా ఉన్నట్లు నాకు అనిపించడంలేదు. సంస్థలు కేవలం ఆదాయాన్ని సమకూర్చుకునేవిగా గాక దేశ ఆహారభద్రతకు ఉపయోగపడే విధంగా ఉండాలి. అందుకని పదవీ విరమణ చేసిన వారిని, నూతన పట్టభద్రులను ఉపయోగించుకోమని చెప్పండి. ప్రతి సీడ్ కంపెనీకి ఒక క్వాలిఫైడ్ బ్రీడర్ ఉండాలని సీడ్ యాక్టులో ఉంది. అయితే ప్రస్తుతం ఎన్ని సీడ్స్ కంపెనీల్లో బ్రీడర్స్ ఉన్నారు. పది కంపెనీలు ఒక బ్రీడర్ పేరే రాస్తున్నారు. కిందిస్థాయి సిబ్బందితో నడుపుతున్నందువల్ల ఇవాళ కల్తీ విత్తనాలు మార్కెట్‌లోకి వస్తున్నాయి. అన్ని విధాల చూస్తేనే ఇది ఆశించిన ఫలితాలు వస్తాయి తప్ప, డొనేషన్స్ మీదే ఆధారపడి కళాశాలలు నడుపుతామంటే వ్యవసాయ కళాశాలలకు డొనేషన్ ఇచ్చి చేరే విద్యార్థులు చాలా తక్కువగా ఉంటారు.

మ. 01.30

వ్యవసాయ కళాశాలల్లో డొనేషన్లు కట్టి రెండు మూడు సంవత్సరాలు చదువుతారేమో కాని, తరువాత మాత్రం చదివేవారు ఉండరు. అప్పుడు ఇన్‌స్టిట్యూషన్స్ నడిపేవారికి ఆదాయం ఉండకపోతే ఆ కళాశాలలు మూతపడే పరిస్థితి ఉంటుంది. కళాశాలలు మూతపడితే ఆశించిన ఫలితాలు రావు. అందువల్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నేను అమెండ్‌మెంట్స్ అన్నీ చదివాను. మీరు ఇచ్చిన aims and objectives లో ఎక్కడైనా స్టాఫ్ క్వాలిఫైడ్‌గా లేకపోతే యూనివర్సిటీకి తొలగించే అధికారం ఉందని చెప్పారు. కానీ, ఈ క్లాజును ఎక్కడా కూడా అమెండ్‌మెంట్ రూపంలో పెట్టలేదు. కేవలం ఆబ్జెక్టివ్స్‌లోనే చెప్పారు. దానిని కూడా ఒక అమెండ్‌మెంట్‌గా తీసుకుని వచ్చినట్లయితే అర్హతలేని స్టాఫ్ ఎవరైనా ఉంటే వారిని తొలగించే అధికారం కూడా యూనివర్సిటీకి ఉంటుందని అమెండ్‌మెంట్ తీసుకునివస్తే బాగుంటుంది. కాబట్టి దీనిని చాలా జాగ్రత్తగా మీరు ఒకసారి పరిశీలించండి. బిల్లును పాస్ చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఎక్కువ ఇన్‌స్టిట్యూషన్స్ రావాల్సిందే. అయితే యూనివర్శిటీ పరిధిలో ప్రభుత్వం ఇంకా కొన్ని ఎక్కువ ఇన్‌స్టిట్యూషన్స్ పెడితే బాగుండేది. ప్రైవేటు సెక్టారుకు వ్యవసాయ కళాశాలలను తీసుకుని వెళ్లకుండా ఉంటే బాగుండేదని నా అభిప్రాయం.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ ఉమ్మా రెడ్డి వెంకటేశ్వర్లు గారూ, ప్రాక్టికల్ ల్యాబ్ కోసం అర ఎకరం పొలం ఇచ్చారన్నారు కదా, అది హైదరాబాదులోనా లేక బాపట్లలోనా?

శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు: బాపట్లలోనే సార్. ప్రతీ విద్యార్థికి ఫైనల్ ఇయర్‌లో అర ఎకరం పొలం ఇచ్చారు. మొదట దుక్కి దున్నుకునే దగ్గర్నుంచి అతనే చేసుకోవాలి. అంతే కాకుండా ఫామ్ మిటిగేషన్ అని ఒక ఆరునెలలు ఒక గ్రాడ్యుయేట్‌ను ఒక ఫార్మర్‌కు అటాచ్ చేస్తున్నారు. మిగతా ఇంజనీరింగ్ స్టడీస్‌లో ఇన్‌టర్న్‌షిప్ లాగ, వీళ్ల ఇన్‌టర్న్‌షిప్ ఏమంటే ఒక ఆరునెలలు ఏదైనా గ్రామంలో ఉండి, అక్కడ వ్యవసాయ పనులు చూసుకోవాలి. ఇవన్నీ చూసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని మీ ద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటు విద్య అంటే అది వ్యాపార విద్య అని తప్పితే మరో నిర్వచనం లేదు. వ్యవసాయ రంగానికి ఎంతో ఉపకరించిన ప్రభుత్వ వ్యవసాయ కళాశాలల్లో పోస్టులు భర్తీ చేయకుండా, నిధులు ఇవ్వకుండా, పరిశోధనకు ఏ మాత్రం ప్రోత్సాహం లేకుండా దివాలా తీయించి, ఇప్పుడు ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున వ్యవసాయ కళాశాలలు పెట్టి ఏదో ఉద్ధరిస్తామనే ప్రభుత్వ మాటల మీద మాకు ఆసక్తి లేదు. నిజంగా చెప్పాలంటే గౌరవసభ్యులు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుగారు మాకు అభ్యంతరం లేదన్నారు కానీ, నాకు మాత్రం అభ్యంతరం ఉంది. ఈరోజు వాస్తవంగా ఇంజనీరింగు కళాశాలల్లో చదువుకున్న పిల్లల పరిస్థితి ఏమిటి? అటువంటి కళాశాలలో చదివి పాసైన వారిలో కనీసం 12శాతం మంది పిల్లలు కూడా వారి చదువుకు తగ్గ ఉద్యోగాలు పొందలేకపోతున్నారు.

వ్యవసాయ కళాశాలల్లో చాలా పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టాలి, రీసెర్చ్ చేయాలి. మేధావులైన శాస్త్రవేత్తలుగా ఉండదలచుకున్న వారిని నియమించుకోవాలి. వెంటనే లాభాలు రావు. దీర్ఘకాలికమైన లాభాలు మాత్రమే వస్తాయి. అటువంటి కళాశాలల్ని స్థాపించి సాయంత్రానికి పెట్టిన పెట్టుబడికి ఎంత గిట్టుబాటవుతుందా అని ఆలోచించే ప్రైవేటు వ్యక్తుల చేతులలో పెట్టి వ్యవసాయరంగానికి ఏదో ఉపయోగపడుతుందని అభిప్రాయపడితే మేము అంగీకరించడానికి సిద్ధంగా లేము. నిజంగా ఆంధ్రప్రదేశ్‌లో అటువంటి పని చేయాలని ఉంటే ఎవరైనా వ్యవసాయం పట్ల చాలా ఔత్సాహికంగా ఉండి, సొంత నిధులను పెద్దఎత్తున పెట్టడానికి ముందుకు వచ్చి, ఏదైనా పెద్ద సంస్థలు దానికోసం ముందుకు వచ్చి చేసినట్లయితే ఏదైనా న్యాయం జరుగుతుందనుకుంటే అనుకోవడానికి అవకాశం ఉంది కాని, మీరు

చెప్పండి, ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఏ కళాశాల అయినా పరిశీలన కోసం ఒక్క రూపాయైనా ఖర్చుపెట్టడానికి సిద్ధంగా ఉన్నదా? దీర్ఘకాలికమైన ప్రయోజనాలు సాధించేందుకు ఏమైనా ప్రయత్నాలు చేస్తున్నదా? బాపట్ల వ్యవసాయ కళాశాలకు చాలా ల్యాండ్ ఉంది, ఎంత అద్భుతమైన చరిత్ర ఉన్నది, ఈరోజు ఆ కళాశాల పరిస్థితి ఏవిధంగా ఉన్నది? అగ్రికల్చరల్ కోర్సులకు ఆ కళాశాలలో చేరడమంటే ఒక ప్రెస్టేజియస్‌గా ఫీల్ అయ్యేవాళ్లు. మొన్న బాపట్ల వ్యవసాయ కాలేజ్‌కు వెళ్లినప్పుడు ఇంత ఘనచరిత్ర ఉన్న కాలేజీ ఈరోజు ఎందుకిలా తయారయ్యిందా అని కన్నీళ్లు వచ్చాయి. దయచేసి ఉన్న ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయండి. కనీసం మీరు ప్రైవేటు కాలేజీలకు నమూనాగా చూపించాలన్నా ఈవిధంగా కళాశాలలు నడపాలి, ఈ రకంగా పరిశోధనా రంగంలో పెట్టుబడి పెట్టాలి, ఈ విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి, ఈ విధమైన లక్ష్యాలు పెట్టుకోవాలి, చూడండి ప్రభుత్వ కళాశాల ఎలా ఉందో చూడండి అని చెప్పడానికైనా మీ దగ్గర ఒక్క నమూనా అయినా ఉండాలి. ప్రభుత్వ కళాశాలల్ని దివాళా తీయించి ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున తీసుకుని వస్తామంటున్నారు. మనపిల్లలు ఎలా ఉన్నారంటే అగ్రికల్చర్ కోర్సులు చదవాలని హరియాణకు, తమిళనాడులోని కోయంబత్తూర్‌కు, అక్కడకు, ఇక్కడకు వెళుతున్నారు. ఇటీవల కూడా ఇద్దరు, ముగ్గురు మిత్రులు మా పిల్లలకు అటువంటి కళాశాలల్లో సీట్లు కావాలని అడిగారు. కానీ అక్కడ కూడా ఏమీ లేదు. అదికూడా అందరికీ తెలిసిన వాస్తవమే. అక్కడ చదువుకుని వచ్చిన వాళ్లు ఇక్కడకు వచ్చిన తరువాత ఎందుకూ పనికిరాకుండా ఉంటున్నారు. కాబట్టి మేము ప్రైవేటు రంగం పట్ల వ్యతిరేకులం కాదు. ఒక స్థాయిలో ప్రెస్టేజియస్‌గా ఉండే కళాశాలల్ని, దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఉద్దేశించిన సంస్థలను ఎవరైనా పెట్టినట్లయితే మేము కూడా సంతోషిస్తాము. మేము శాంతినికేతన్‌లకు, ఋషివ్యాలీలకు వ్యతిరేకులం కాదు. కానీ వ్యాపారం, ఆదాయం తప్ప మరో దానిగురించి ఆలోచించని వారికి మేము పూర్తిగా వ్యతిరేకులం. ఇంతకంటే మంచి ఫలితాలు వస్తాయనే ఆశ మాత్రం మాకు లేదు. ఈ విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయదలచుకున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుగారు, శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంగారు చెప్పినట్లు అగ్రికల్చరల్ కోర్సులు చదవాలంటే మహారాష్ట్ర, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాలకు వెళుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్: కోయంబత్తూర్ కూడా వెళుతున్నారు. అది చాలా ప్రసిద్ధి చెందిన కళాశాల. బ్రిటీష్‌వారి కాలం నుండి ఆ కళాశాల ఉన్నది.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అవును సార్, మన విద్యార్థులు చదువు నిమిత్తం వేరే రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే చదువుకోవాలనేది ఈ బిల్ యొక్క ముఖ్య ఉద్దేశం. రెండవది గౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడిగారి ప్రభుత్వంలో వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాము. వ్యవసాయాన్ని ప్రోత్సహించాలంటే అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్స్ ఉండాలనేది ప్రధానమైన ఉద్దేశం. దానికోసం గౌరవ పెద్దలు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుగారు అడిగినట్లు రీసెర్చ్ ఎక్స్‌టెన్షన్‌ను కూడా పరిగణనలోకి తీసుకున్నాము. అందుకే వ్యవసాయ కళాశాల స్థాపించేందుకు 110 ఎకరాలు ఉండాలనే నియమం పెట్టాము. గౌరవ పెద్దలు శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుగారు చెప్పినట్లు ఎవరైనా అనుభవం లేనివారిని, లేదా రిటైర్ అయినవారిని తీసుకున్నట్లయితే మాత్రం తప్పకుండా ఇన్‌స్పెక్షన్ చేస్తాం ICAR నిబంధనలు డీవియేట్ కాకుండా యూనివర్శిటీ పరిధిలో ఉండేటట్లు చూస్తాము. ఎవరైతే ఆ నిబంధనలు అతిక్రమించారో వారిపై కఠిన చర్యలు ఉంటాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఒక్కో స్టూడెంట్‌ను ఒక్కో రైతుకు అటాచ్ చేయాలనే అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటాము. కాలేజీలకు పర్మిషన్స్ పరిమితంగానే ఇస్తున్నాము. క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాలి. అగ్రికల్చరల్ బిఎస్సీ చదివిన తరువాత వారు రైతాంగానికి ఉపయోగపడే విధంగా ఉండాలనే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రైవేట్ రంగంలో ఈ కాలేజీలను తీసుకుని రావడం జరిగింది.

MR. CHAIRMAN: The question is:

“That the Acharya N.G. Ranga (Agricultural University (Amendment) Bill, 2016" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 11, Clause- 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 to 11, Clause-1, Enacting Formula & Long Title do stand part of the Bill.”

(PAUSE)

The motion was carried and Clauses 2 to 11, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI PRATHIPATI PULLA RAO (HON'BLE MINISTER FOR AGRICULTURE): Chairman Sir, I beg to move:

“That the Acharya N.G. Ranga (Agricultural University (Amendment) Bill, 2016 be passed.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the Acharya N.G. Ranga (Agricultural University (Amendment) Bill, 2016 be passed.”

(PAUSE)

The motion was carried and the Bill was passed.

మ.1.40

**L.A. BILL NO.12 OF 2016**

MR. CHAIRMAN: I request the Minister for Agriculture to move the motion for taking into consideration Dr. Y.S.R Horticultural University (Amendment) Bill, 2016 (L.A. Bill No.12 of 2016).”

SRI PRATHIPATI PULLA RAO: Chairman Sir, I beg to move:

“That the leave be granted to introduce Dr. Y.S.R Horticultural University (Amendment) Bill, 2016 (L.A. Bill No.12 of 2016).”

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

“That the leave be granted to introduce Dr. Y.S.R Horticultural University (Amendment) Bill, 2016 (L.A. Bill No.12 of 2016).”

Motion moved. Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, ఈ ప్రతిపాదన డా.వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయ చట్టం, 2007 ను సవరించుటకు సంబంధించింది. ఆంధ్రప్రదేశ్‌లో కళాశాలలు మరియు సీట్లు తక్కువగా ఉన్నందువలన చాలా మంది ఆశావహ అభ్యర్థులు ఇతర రాష్ట్రాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నట్లు తెలియవచ్చింది. సదరు రంగాలలో అవసరమైన మానవశక్తి లోటును పూరించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త సంస్థలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతో ఉంది. అదేవిధంగా ఉద్యాన విశ్వవిద్యాలయం సదరు శాస్త్రాలలో గల ప్రైవేటు కళాశాలలు, పాలిటెక్నిక్‌లకు అనుబంధం మరియు

గుర్తింపులు ప్రస్తుతం లేనందున డా.వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం చట్టం, 2007ను తగువిధంగా సవరించుట ద్వారా ప్రైవేటు రంగంలోని ఉద్యాన కళాశాలలు మరియు పాలిటెక్నిక్‌లకు అనుబంధం మరియు గుర్తింపులు మంజూరు చేసిన నిబంధనలను అందు ఒప్పించవలసిన అవసరం ఏర్పడింది. విశ్వవిద్యాలయం నిర్ణయించిన పద్ధతులు మరియు ప్రమాణాలను అనుసరించి ఉన్నత విద్యను గరిపే కళాశాలలకు, అనుబంధము మరియు గుర్తింపును ఒసగే అధికారాన్ని సదరు విశ్వవిద్యాలయానికి సంక్రమింపచేయడానికి మరియు సదరు పద్ధతులు, ప్రమాణాలు పాటించిన విద్యాసంస్థల అనుబంధము మరియు గుర్తింపును ఉపసంహరించవలసిన అవసరం ఏర్పడింది.

MR. CHAIRMAN: Now, the question is:

“That the Dr. Y.S.R Horticultural University (Amendment) Bill, 2016 (L.A. Bill No.12 of 2016). “ (As passed by A.P. Legislative Assembly)” be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 11, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

“That Clauses 2 to 11, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 to 11, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for Agriculture to move the Motion for passing the Bill.

SRI PRATHIPATI PULLA RAO: Chairman Sir, I beg to move:

“That the Dr. Y.S.R Horticultural University (Amendment) Bill, 2016 (L.A. Bill No.12 of 2016) be passed”

MR. CHAIRMAN: The question is:

“That the Dr. Y.S.R Horticultural University (Amendment) Bill, 2016 (L.A. Bill No.12 of 2016) be passed”

(PAUSE)

The motion was carried and the bill was passed.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యం: అధ్యక్షా, గతంలో ఇటువంటి బిల్లులు కొన్ని ఈ సభలో మొదట పాస్ చేసుకోవచ్చని, రోజుకు మూడు నాలుగు బిల్లులు ప్రవేశ పెట్టినట్లైతే, వాటి గురించి వివరంగా మాట్లాడుకోవచ్చని చర్చించడం జరిగింది. చిట్టచివరగా ఒక రెండు రోజులు ఉంది అన్నప్పుడు పదిహేను బిల్లుల్ని పురోహితుడికే గానీ, పెళ్లికొడుక్కి అర్థం కాని మంత్రం లాగా ఈ బిల్లుల్ని పాస్ చేసుకోవడం ఇదేం న్యాయం? మేమేమి మీకు వ్యతిరేకం కాదు కదా? ఆర్థికపరమైనవి కానటువంటి బిల్లుల్ని ఇక్కడ ప్రవేశపెట్టండి. ఈ పద్ధతుల్ని మీరు పాటించండి సార్. చిట్టచివర ఒకే రోజు ఇన్ని బిల్లులు ప్రవేశ పెడతారు. ఏ బిల్లు మీద చర్చకు అవకాశం లేదు. ఏం చెప్పాలనుకున్నా చెప్పలేకపోతున్నాము.

మిస్టర్‌ఛైర్మన్: బాల సుబ్రమణ్యం గారూ.. మీరు అప్పుడు లేరు, ఓటింగ్‌లో ఉన్నారు. I have received earlier. ఇవన్నీ అమెండ్‌మెంట్ బిల్లులండీ, not original bills.

**L.A. BILL NO.12 OF 2017**

MR. CHAIRMAN: I request the Minister for Agriculture to move the motion for taking into consideration the Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017 (L.A. Bill No.12 of 2017).

SRI PRATHIPATI PULLA RAO: Chairman Sir, I beg to move:

"That the leave be granted to introduce the Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017 (L.A. Bill No.12 of 2017)."

MR. CHAIRMAN: Motion moved. The question is :

"That the leave be granted to introduce the Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017 (L.A. Bill No.12 of 2017)."

Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, భారతదేశంలో చేపల ఉత్పత్తి మరియు వినియోగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. అంతర్దేశీయ మంచినీరు మరియు సముద్ర తీర ప్రాంత చవ్వ నీరు వంటి రెండు నీటి స్థావరాలకు చెందిన సమృద్ధి వంతమైన స్థావరాలను రాష్ట్రం కలిగి ఉంది. 1,63,000 మత్స్యకార కుటుంబాల జీవనోపాధికి ఆధారంగా ఉండే చేపల సాగుకు చెప్పుకోతగిన విధంగా ఇది జీవనాధారం కల్పిస్తుంది. 974 కి.మీల సముద్రతీర ప్రాంతాన్ని కలిగి ఉండి, 555 మత్స్యకార గ్రామాలలో 353 కేంద్రాలు చేపలను దింపడానికి అవకాశం కలిగి ఉన్నాయి. గడిచిన రెండు దశాబ్దాలుగా భారతదేశ ఆర్థికవ్యవస్థ వేగవంతంగా వృద్ధి చెందుతున్న కారణంగా విద్యావంతులు మరియు నైపుణ్యం కలిగిన కార్మిక దళానికి మిక్కిలి గిరాకీ ఏర్పడింది. వృత్తిపరమైన ఉన్నత విద్యాకోర్సుల్లో ప్రత్యేకించి ఉన్నతవిద్య ప్రైవేటీకరణ గమనించదగిందిగా ఉన్నది. మత్స్యపరిశ్రమ రంగంలో ప్రత్యేకించి విద్యా పరిశోధనలలో ప్రైవేటుపార్టీల ప్రమేయాన్ని తక్షణం పెంచే అవసరం ఎంతైనా ఉంది. భారతదేశంలో మత్స్యపరిశ్రమకు చెందిన విద్య, శిక్షణ అవసరాలు తీర్చడానికి మరియు ఈ రంగంలో భవిష్యత్ అవసరాల కోసం యోచించిన కార్మిక శక్తిని తయారుచేయడానికి, సరిపడినంత మౌలిక సదుపాయాలను కల్పించడానికి, ఆంధ్రప్రదేశ్ మత్స్య పరిశ్రమ మరియు సముద్ర విశ్వవిద్యాలయ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. విశ్వవిద్యాలయ ముఖ్య లక్షణాలను కూడా మానవవనరుల అవసరాలు తీర్చడానికి మరియు లక్ష్యంగా పెట్టుకున్న ఉత్పత్తి అంచనాలను చేరుకోవడానికి గానూ మత్స్య పరిశ్రమ మరియు ఆక్వా సాగు కొరకు కార్మిక శక్తి లభ్యతను మెరుగుపరచడం కోసం, లభ్యంగా ఉన్న సదుపాయాల శ్రేణిని పెంచడం, బహుముఖ అభ్యసన విధానాలను మరియు అంతర్జాతీయంగా అనుసంధానం కావడం ద్వారా ప్రపంచస్థాయి సదుపాయాలను ప్రవేశపెట్టడంతో సహా రాష్ట్రంలో మత్స్యపరిశ్రమ విద్యను, మరియు పరిశోధన మౌలిక సదుపాయాల కల్పనను నవీకరించడానికి రాష్ట్ర ఆర్థికవ్యవస్థలో మత్స్య పరిశ్రమ మరియు ఆక్వా సాగుకు అత్యంత ప్రాధాన్యం ఉన్న దృష్ట్యా మత్స్య పరిశ్రమ విద్య, పరిశోధన మరియు విస్తరణ సేవలను క్రమబద్ధీకరణ చేయడానికై మత్స్య పరిశ్రమ విజ్ఞాన శాస్త్రాలను మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరచడానికి తదనుసారంగా మత్స్యపరిశ్రమ మరియు సముద్ర విశ్వవిద్యాలయాలను స్థాపించుటకై ఈ బిల్లును ప్రవేశ పెడుతున్నాము.

MR. CHAIRMAN: Now, the question is:

"That the Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017 (L.A. Bill No.12 of 2017). " (As passed by A.P. Legislative Assembly)" be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 45, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

"That Clauses 2 to 45, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 to 45, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for Agriculture to move the Motion for passing the Bill.

SRI PRATHIPATI PULLA RAO: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017 (L.A. Bill No.12 of 2017) be passed"

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Fisheries and Ocean University (Establishment and Regulation) Bill, 2017 (L.A. Bill No.12 of 2017) be passed"

(PAUSE)

The motion was carried and the bill was passed.

**L.A. BILL NO.14 OF 2016**

MR. CHAIRMAN: I request the Minister for BC Welfare and Empowerment to move the motion for taking into consideration the Andhra Pradesh Excise (Amendment) Bill, 2016 (L.A. Bill No.14 of 2016)."

SRI KOLLU RAVINDRA: Chairman Sir, I beg to move:

"That the leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 2016 (L.A. Bill No.14 of 2016)."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 2016 (L.A. Bill No.14 of 2016)."

Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, ఈబిల్లు ప్రవేశపెట్టడం యొక్క ముఖ్య ఉద్దేశం, మన రాష్ట్రంలో మద్యం విక్రయాల కోసం లైసెన్సులు మంజూరు చేయడం జరుగుతోంది. లైసెన్సుదారులకు మద్యం విక్రయాలకు కొన్ని నిబంధనలు విధించడం జరుగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా వాళ్లు అమ్మకాలు చేసినా, నిబంధనలు అతిక్రమించినా వాళ్ల దగ్గర నుంచి అపరాధ రుసుము కింద లక్ష రూపాయల వరకు జరిమానా విధించే విధంగా అపరాధ రుసుమును ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ వయొలేషన్స్ ఎక్కువగా జరుగుతున్న పరిస్థితులను గమనించి వాళ్ల మీద గట్టి చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ కాంపౌండింగ్‌ను ఫిక్సింగ్ చేసుకునే విధానంలో ప్రభుత్వానికే పూర్తి అధికారాలు ఇచ్చే విధంగా ఈ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. దయచేసి అందరూ కూడా ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, the question is:

"That the Andhra Pradesh Andhra Pradesh Excise (Amendment) Bill, 2016 (L.A. Bill No.14 of 2016) " (As passed by A.P. Legislative Assembly)" be taken into consideration. "

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clause 2 , Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

"That Clause 2 , Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 , Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for BC Welfare and Empowerment to move the Motion for passing the Bill.

SRI KOLLU RAVINDRA: Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2016 (L.A. Bill No.14 of 2016) be passed”

MR. CHAIRMAN: The question is:

“That the Andhra Pradesh Excise (Amendment) Bill, 2016 (L.A. Bill No.14 of 2016) be passed”

(PAUSE)

The motion was carried and the bill was passed.

మ. 01.50

**L.A. BILL NO.4 OF 2017**

MR. CHAIRMAN: I request the Minister for BC Welfare and Empowerment to move the motion for taking into consideration the Andhra Pradesh Excise (Amendment) Bill, 2017 (L.A. Bill No.4 of 2017).”

SRI KOLLU RAVINDRA: Chairman Sir, I beg to move:

“That the leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 2017 (L.A. Bill No.4 of 2017).”

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the leave be granted to introduce the Andhra Pradesh Excise (Amendment) Bill, 2017 (L.A. Bill No.4 of 2017).”

Motion was adopted and the Bill was introduced. Now, the Hon’ble Minister may explain the salient features of the Bill.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే – మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లైసెన్సుదారులకు ఫీజులను నిర్ణయించడం జరుగుతుంది. మన ఆంధ్రరాష్ట్రంలో ఏదైతే లైసెన్సు ఫీజులు ఉన్నాయో, ఇతర రాష్ట్రాలకంటే కూడా చాలా ఎక్కువగా ఉన్నది. దానివల్ల ఎక్కువ వయొలేషన్లు జరుగుతున్నాయి. దానిని 25 శాతానికి తగ్గించేవిధంగా, ప్రస్తుతం ఉన్నటువంటి లైసెన్సు ఫీజులు కేవలం 25 శాతానికి మాత్రమే అందులో ఫిక్స్ చేసేవిధంగా బిల్లును తీసుకురావడం జరిగింది. ఈరోజున దానిని ఏర్పాటు చేసే సందర్భంలో ఏదైతే గ్యాప్ ఉందో, దానిని ఫిల్ చేసుకోవడం కోసం అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ క్రింద ఎక్కడైతే ల్యాండింగ్ ప్రైస్ పైన ఈ అడిషనల్ ఎక్సైజ్ డ్యూటీ వేసుకునే దానికోసం ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. దయచేసి ఈ బిల్లును గౌరవ సభ్యులందరూ ఆమోదించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, the question is:

“That the Andhra Pradesh Andhra Pradesh Excise (Amendment) Bill, 2017 (L.A. Bill No.4 of 2017) (As passed by A.P. Legislative Assembly) be taken into consideration.”

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 7, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

“That Clauses 2 to 7, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 to 7, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for BC Welfare and Empowerment to move the Motion for passing the Bill.

SRI KOLLU RAVINDRA: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Andhra Pradesh Excise (Amendment) Bill, 2017 (L.A. Bill No.4 of 2017) be passed"

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Andhra Pradesh Excise (Amendment) Bill, 2017 (L.A. Bill No.4 of 2017) be passed"

(PAUSE)

The motion was carried and the bill was passed.

**L.A. BILL NO.15 OF 2017**

MR. CHAIRMAN: I request the Minister for Information and Public Relations to move the motion for taking into consideration the Andhra Pradesh Core Digital Data Authority (Effective Delivery of E-Services) Bill, 2017 (L.A. Bill No. 15 of 2017)."

SRI PALLE RAGHUNATHA REDDY: Chairman Sir, I beg to move:

"That the leave be granted to introduce the Andhra Pradesh Core Digital Data Authority (Effective Delivery of E-Services) Bill, 2017 (L.A. Bill No. 15 of 2017)."

MR. CHAIRMAN: Motion moved. The question is :

"That the leave be granted to introduce the Andhra Pradesh Core Digital Data Authority (Effective Delivery of E-Services) Bill, 2017 (L.A. Bill No. 15 of 2017)."

Motion was adopted and the Bill was introduced. Now, the Hon'ble Minister may explain the salient features of the Bill.

డాక్టర్ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలోని ప్రజలకు మరియు పారిశ్రామిక వేత్తలకు కూడా డిజిటల్ సర్వీసెస్‌ను పారదర్శకంగా, సమర్థవంతంగా అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చి, ఈ–గవర్నెన్స్ ద్వారా సుపరిపాలన అందించేందుకు గాను, ఈ ప్రభుత్వం కోర్ డిజిటల్ డేటా అథారిటీ అనే ఒక బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతోంది. దీనికి ఒక ఛైర్మన్, ముగ్గురు సభ్యులు, ఒక సిఇఓ ఉంటారు. మేనేజ్‌మెంట్, ఫైనాన్స్, అడ్మినిస్ట్రేషన్‌లలో దాదాపు 10 సంవత్సరములు అనుభవం ఉండి, అత్యంత సమర్థవంతులు, సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవాళ్లని తీసుకుంటారు. వీరికి దాదాపు 3 సంవత్సరముల కాలపరిమితి ఉంటుంది. అంతేగాకుండా, ఇందులో మెంబర్ సెక్రటరీ కన్వీనర్‌గా ఉంటారు. ఇది ఒక చట్టబద్ధమైన సంస్థ. ఈ సంస్థ యొక్క ఉపయోగం ఏమిటంటే – మన ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీని ఉపయోగించుకుని, పరిపాలన చేయాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం ఉంది. మన భారతదేశంలో ఏదైనా రాష్ట్రం టెక్నాలజీని ఉపయోగించుకుంటోందంటే, అది ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వమే. మనం డిజిటలైజేషన్‌లో మొదటి స్థానంలో ఉన్నాము. మన భారతదేశంలోని 29 రాష్ట్రాలలో కూడా డిజిటలైజేషన్‌లో మన రాష్ట్రమే ప్రథమ స్థానంలో ఉంది. ఈ–ట్రాన్సాక్షన్స్‌లోను, మీ–సేవ, మొబైల్ సర్వీసెస్‌లలోను, ఈ–జాబ్‌లో కూడా మన రాష్ట్రమే ముందంజలో ఉంది. కాబట్టి, వీటన్నింటిని ఒక బోర్డు క్రిందకు తీసుకురావాలనే ఆలోచనతోనే ఈ బిల్లును ప్రవేశపెట్టడమైనది.

అధ్యక్షా, అన్నింటికంటే మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే – ఈ ల్యాండ్ హబ్‌ను మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నాము. ఏవిధంగా మనం ఆధార్ అథారిటీ కార్డును వాడుతున్నామో, ఇక్కడ మనం భూధార్ అథారిటీని వాడుతున్నాము. ఈ రెండింటిలో కూడా కామన్ ఐ.డి.ని

వాడుతున్నాము. అంటే, ఇందులో భూములకు సంబంధించిన సర్వే నెంబర్లు కానీ, ఎక్స్టెస్ ఆఫ్ లాండ్స్ గానీ, ఓనర్షిప్పు గానీ, క్లాసిఫికేషన్స్, ల్యాండ్ మ్యాప్ మొదలైనవన్నీ మొత్తం భూములకు సంబంధించిన ఒక డేటాను తీసుకువస్తున్నాము. అదేవిధంగా, హౌస్ హోల్డ్స్‌కి సంబంధించిన రేషన్ కార్డ్స్, పెన్షన్లు, లోన్లు, మొదలైన ప్రతి ఒక్క విషయాన్ని కూడా అంటే ఆంధ్రప్రదేశ్‌లో ఉండే దాదాపు 1కోటి,31 లక్షల కుటుంబాలకు సంబంధించిన వివరాలన్నింటిని ఒక డేటా క్రిందకు తీసుకువస్తున్నాము.

అధ్యక్షా, అదేవిధంగా, కంపెనీలు, షాపులకు సంబంధించి దాదాపు 28 పారిశ్రామిక అనుమతులు కావలసి ఉంటుంది. ఆ అనుమతులు తీసుకోవాలంటే చాలా కాలయాపన జరుగుతుంది కాబట్టి, దానిని ఒక డేటా రూపంగా తీసుకువస్తాము. అదేవిధంగా, సోషల్ మొబిలిటీ, సైబర్ సెక్యూరిటీ, రోబోటెక్స్, ఫ్యాషన్ టెక్నాలజీ, ఫిన్‌టెక్ టెక్నాలజీ మొదలైన వాటన్నింటినీ కూడా ఈ కోర్ డేటా క్రిందకు తీసుకువస్తున్నాము. దీనికి ఒకే సోర్సు, లీగాలిటీ, సీక్రెసీ ఉంటుంది కాబట్టి, దీనిని అంతా ఒకే కోర్ డేటా క్రిందకు తీసుకురావడం జరుగుతుంది. It is the first of its kind in the Country. భారతదేశంలోనే కాదు, నాకు తెలిసి విదేశాలలో కూడా ఇటువంటి వ్యవస్థను అంతా ఒకే కోర్ డేటా క్రిందకు తీసుకువచ్చే వ్యవస్థలు చాలా తక్కువ. అందులో మన రాష్ట్రంలో ఉన్న వ్యవస్థ ఒకటి. కాబట్టి, వీటివలన మనకు బిగ్‌డేటాకు ఒకే సోర్సు ఉంటుంది కాబట్టి, దీనిని మిస్‌యూజ్ చేయడానికి అవకాశం లేదు. దీనికి ప్రైవసీ, సెక్యూరిటీ కూడా వస్తుంది. It is a foundation for E-Service. మన రాష్ట్రంలో ఇటువంటి మంచి సంస్థను ఏర్పాటు చేస్తున్నాము కాబట్టి, దీనికి ఇంత మంది సపోర్టును ఇనీషియేటివ్‌గా పెడతాము. దీనివల్ల మొత్తం సాంకేతిక పరిజ్ఞానం మన రాష్ట్రానికి వస్తుంది. తద్వారా సుపరిపాలన కూడా వస్తుంది. అంతేగాకుండా, ఈ–కేబినెట్‌ను, ఈ–ఫైల్సును కూడా ఉపయోగిస్తాము. ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ఈ వ్యవస్థ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఈ బిల్లు అందరికీ మార్గదర్శకంగా ఉంటుంది కావున ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని తమ ద్వారా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, the question is:

"That the Andhra Pradesh Andhra Pradesh Core Digital Data Authority (Effective Delivery of E-Services) Bill, 2017 (L.A. Bill No. 15 of 2017). (As passed by A.P. Legislative Assembly) be taken into consideration. "

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clauses 2 to 41, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

"That Clauses 2 to 41, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 to 41, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for Information and Public Relations to move the Motion for passing the Bill.

SRI PALLE RAGHUNATHA REDDY: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Andhra Pradesh Core Digital Data Authority (Effective Delivery of E-Services) Bill, 2017 (L.A. Bill No. 15 of 2017)." be passed"

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Core Digital Data Authority (Effective Delivery of E-Services) Bill, 2017 (L.A. Bill No. 15 of 2017) be passed."

(PAUSE)

The motion was carried and the bill was passed.

MR. CHAIRMAN: One minute Sir... (శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారిని ఉద్దేశించి) : మీరు కూడా టీ-విరామంలో నా ఛాంబర్‌లోకి వచ్చి ప్రమాణం చేశారు. మొత్తం 14 మంది నూతన సభ్యులు ప్రమాణం చేశారు. అందరూ ఇక్కడ సభలో ఉన్నందుకు చాలా సంతోషం.

Now, I will take-up Item No.III. All the papers are deemed to have been laid on the Table of the House.

## 4.PAPERS TO BE LAID ON THE TABLE:

Copies of (1) the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Committees and Councils (Functions and Powers) Rules, 2016 issued in G.O.Ms.No.25, Youth Advancement, Tourism & Culture (T) Department, dated 6th December, 2016; (2) the Andhra Pradesh Tourism Authority (Constitution, Functions and Powers) Rules, 2016 issued in G.O.Ms.No.26, Youth Advancement, Tourism & Culture (T) Department, dated 6th December, 2016; (3) the Andhra Pradesh State Creativity and Culture Commission (Constitution, Functions and Powers) Rules, 2016 issued in G.O.Ms.No.27, Youth Advancement, Tourism & Culture (T) Department, dated 6th December, 2016 and (4) the Andhra Pradesh Tourism, Culture and Heritage Board (Work Plan and Budget) Rules, 2016 issued in G.O. Ms.No. 28, Youth Advancement, Tourism & Culture (T) Department, dated 6th December, 2016, as required under Section 42 (4) of the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Ordinance, 2016 (A.P. Ordinance No.6 of 2016).

మ.2.00

## 5.కమిటీ నివేదిక సమర్పణ

MR. CHAIRMAN: Item-IV - Presentation of the Committee Report. I request Sri Gali Muddukrishnama Naidu, Chairman, Committee on Government Assurances to lay on the Table a copy of the Report of the Committee on Government Assurances.

SRI GALI MUDDUKRISHNAMA NAIDU: Chairman Sir, I beg to lay on the Table a copy of the Report of the Committee on Government Assurances, as required under Rule 257(1) of the Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council.

మిస్టర్ ఛైర్మన్ : అజెండా పూర్తి చేసుకున్నాము. పెద్ద అజెండా అనుకొని భయపడ్డాము. మీరు కాలు పెట్టిన శుభదినం మంచిగా జరిగింది. శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారికి, శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు గారికి, డా. పల్లె రఘునాథరెడ్డి గారికి, మిగిలిన సభ్యులందరికీ ధన్యవాదాలు.

Now, the House is adjourned to meet again tomorrow i.e. on Friday, the 31st March, 2017 at 10.00 a.m.

(Then, the House was adjourned at 2-01 p.m. to meet again on Friday, the 31st March, 2017 at 10.00 a.m.)

* * *